

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 31, మార్చి 2026 16 పేజీలు






మద్యం మత్తులో విధులకు హాజరు

# విద్యార్థులపై అమానుషం

**మద్యం మత్తులో విద్యార్థులపై కామాటి ప్రతాపం**

**జగిత్యాల ఎస్టీ హాస్టల్‌లో ఘటన**

**అనేకమార్లు విద్యార్థులు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: వసతి గృహంలో చిన్నారులను తన సొంత కుటుంబ సభ్యుల వలే చూచుకోవాల్సిన కామాటి మద్యం మత్తులో దండించడంతో విద్యార్థులు తీవ్ర నరకయాతన పడుతున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్టీ గిరిజన సంక్షేమ బాలుర హాస్టల్‌లో అత్యంత అమానుష ఘటన వెలుగుచూసింది.విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన చోట చిన్నారులకు రక్షణ కరువైంది.హాస్టల్‌లో కూరగాయలు కోసే వ్యక్తి (కామాటి)గా పనిచేస్తు న్నశ్రీనివాస్ అనే వ్యక్తి,విద్యార్థులను చీపురుతో దారుణంగా చితకబాదాడు. నిందితుడు శ్రీనివాస్ ప్రతిరోజు మద్యం మత్తులో విధులకు హాజరవుతూ,గత నాలుగు నెలలుగా విద్యార్థులను మానసిక,శారీరక వేధింపులకు గురిచేస్తున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2లో



# ఇసుక వేబిల్లు దందా..

**రెవెన్యూ అడ్డగా వసూళ్ల పర్వం! మూడు పువ్వులు.. ఆరు కాయలు...**

**కాసులకు కక్కుర్తి పడి వే బిల్లుల కేటాయింపు!**

**సోషల్ మీడియాలో రెవెన్యూ అధికారుల భాగోతం..**

**ఇసుక మాఫియాతో చేతులు కలిపిన యంత్రాంగం?**

2లో

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.. ఇసుక వే బిల్లుల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, కొందరు రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి యథేచ్ఛగా అక్రమ ఇసుక వే బిల్లుల దందాను కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం జారీ చేయాల్సిన బిల్లులను అక్రమార్కులకు కట్టబెడుతూ, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.వాట్సాప్ గ్రూపులో ట్రాక్టర్ యజమాని సంచలన ఆరోపణలు చేశారు. ఇసుక రవాణాలో జరుగుతున్న ఈ అక్రమాలను ఒక ట్రాక్టర్ యజమాని ఏకంగా సోషల్ మీడియా వేదికగా ఎండగట్టడం జిల్లాలో కలకలం రేపింది.



# అవగాహనతోనే రోడ్డు ప్రమాదాలకు చెక్

**కరీంనగర్ సీపీ గౌష్ ఆలం**

2లో




2లో

# హుజురాబాద్ మున్సిపల్ బడ్జెట్ రూ. 30 కోట్లు

**డంపింగ్ యార్డ్ రద్దుకు కౌన్సిల్ జైకొట్టింది..!**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: 2026-27 ఆర్థిక సంవత్సరానికి హుజురాబాద్ మున్సిపల్ 30 కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెడుతూ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు, డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని కోరుతూ మొదటి ఏకగ్రీవ తీర్మానం ప్రవేశ పెట్టినట్లు హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక బడ్జెట్ సమావేశం జరిగింది.

# ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను గాలికి వదిలేసింది



**కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు ఎందుకు మాజీ మంత్రి కొప్పుల**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల ఎస్టీ బాలుర హాస్టల్‌లో విద్యార్థుల చితకబాదడం, చెన్నూరు సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో విద్యార్థిని మరణం వంటి సంఘటనలపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి చెందినవని, గురుకుల వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని విమర్శించారు.

2లో

# విద్యార్థులపై అమానుషం

### మద్యం మత్తులో విద్యార్థులపై కామాటి ప్రతాపం

### జగిత్యాల ఎస్టీ హాస్టల్‌లో ఘటన

### అనేకమార్లు విద్యార్థులు ఫిర్యాదు చేసిన ఫలితం శూన్యం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** వసతి గృహంలో చిన్నారులను తన సొంత కుటుంబ సభ్యుల వలే చూచుకోవాల్సిన కామాటి మద్యం మత్తులో దండించడంతో విద్యార్థులు తీవ్ర నరకయాతన పడుతున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్టీ గిరిజన సంక్షేమ బాలుర హాస్టల్‌లో అత్యంత అమానుష ఘటన వెలుగుచూసింది. విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన చోట చిన్నారులకు రక్షణ కరువైంది. హాస్టల్‌లో కూరగాయలు కోసే వ్యక్తి (కామాటి)గా పనిచేస్తు న్నశ్రీనివాస్ అనే వ్యక్తి, విద్యార్థులను చీపురుతో దారుణంగా చితకబాదాడు. నిందితుడు శ్రీనివాస్ ప్రతిరోజూ మద్యం మత్తులో విధులకు హాజరవుతూ, గత నాలుగు నెలలుగా విద్యార్థులను మానసిక, శారీరక వేధింపులకు గురిచేస్తున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న విషయాలకే బూతులు తిడుతూ, చేతికి చిక్కిన వస్తువులతో బాలురపై దాడి చేస్తున్నాడని ఆరోపణలు ఉన్నాయి. అధికారుల నిర్లక్ష్యం, సిబ్బంది వేధింపులు భరించలేక విద్యార్థులు పలు మార్లు ఈ వేధింపులపై తాము హాస్టల్ అధికారులకు, వార్డెన్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ వారు ఏమాత్రం పట్టించుకోలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. హాస్టల్ సిబ్బంది అనాగరిత ప్రవర్తనపై విద్యార్థి సంఘాల నాయకులు మరియు తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేద విద్యార్థులు చదువుకోవడానికి వచ్చే హాస్టళ్లలో ఇటువంటి వేధింపులు జరగడం అధికారుల పర్యవేక్షణ లోపానికి నిదర్శనమని మండిపడుతున్నారు. నిందితుడు శ్రీనివాస్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన హాస్టల్ నిర్వాహకులపై విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.





## హాస్టల్ విద్యార్థులను చితకబాదిన కామాటి సస్పెన్షన్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహంలో విద్యార్థులపై అమానుషంగా ప్రవర్తించిన కామాటి జి. శ్రీనివాస్‌ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి 2026 మార్చి 16న వసతి గృహంలో విద్యార్థులను కారణం లేకుండానే శ్రీనివాస్ చితకబాదిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణకు ఆదేశించారు. విచారణలో శ్రీనివాస్ విద్యార్థుల పట్ల క్రూరంగా ప్రవర్తించినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. విధుల పట్ల నిర్లక్ష్యం వహించడమే కాకుండా, చిన్నారులను శారీరక హింసకు గురిచేసినందుకు గాను, విచారణ నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ శ్రీనివాస్‌ను తక్షణమే విధుల నుంచి తొలగిస్తూ సస్పెన్షన్ వేటు వేశారు. వసతి గృహాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని, విద్యార్థుల భద్రతే తమ ప్రాధాన్యతని అధికారులు స్పష్టం చేశారు.

### హుజురాబాద్ మున్సిపల్

# బడ్జెట్ రూ. 30 కోట్లు

### డంపింగ్ యార్డ్ రద్దుకు కౌన్సిల్ జైకొట్టింది...!

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** 2026-27 ఆర్థిక సంవత్సరానికి హుజురాబాద్ మున్సిపల్ 30 కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెడుతూ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు, డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని కోరుతూ మొదటి ఏకగ్రీవ తీర్మానం ప్రవేశపెట్టినట్లు హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేక బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ బడ్జెట్ లో ఆస్తి పన్నులు 3,29,65,000 రూపాయలు, స్టాంపు డ్యూటి 65,00,000 రూపాయలు, ఇతర ఫీజులు, కిరాయిలు 78,70,000 రూపాయలు, భవన నిర్మాణాలు/ఎల్ఆర్ఎస్ ఆదాయం 4,95,00,000 రూపాయలు, తైబజారు, ట్రేడ్ లైసెన్స్, ఇతర పారిశుద్ధ్య ఆదాయం 56,50,000 రూపాయలు, నల్లా పన్నులు, రోడ్డు కటింగ్ 79,50,000 రూపాయలు, డిపాజిట్ల ఆదాయం 20,00,000 రూపాయలు, కేంద్ర/రాష్ట్ర నిధులు 19,45,00,000 రూపాయలు, మొత్తం ఆదాయం 30,69,35,000 రూపాయలుగా నిర్ణయించనైనదని ఆమె తెలిపారు. ఇందులో ఖర్చులు ఔట్ సోర్స్/కాంట్రాక్టు సిబ్బంది జీతాలు 3,72,00,000 రూపాయలు, పారిశుద్ధ్య నిర్వహణ ఖర్చులు 2,12,00,000 రూపాయలు, వీధి దీపముల నిర్వహణ 1,08,50,000 రూపాయలు, సాధారణ నిధుల నుండి గ్రీన్ బడ్జెట్ 1,10,44,000 రూపాయలు, వీకర్ సెక్షన్స్ 48,26,000 రూపాయలు, నీటి సరఫరా నిర్వహణ 28,50,000 రూపాయలు, పండుగలు, వాహనాల కిరాయి, ఇతర వ్యయములు 1,25,15,000 రూపాయలు, వార్డుల మ్యాపింగ్/ఇతర వీధి బోర్డుల నిర్వహణ 3,00,000 రూపాయలు, 9 వార్డులలో అభివృద్ధి పనుల కొరకు 96,50,000 రూపాయలు, డిపాజిట్ల వ్యయం 20,00,000 రూపాయలు, కేంద్ర/రాష్ట్ర నిధులు 19,45,00,000 రూపాయలు, మొత్తం వ్యయం 30,69,35,000 రూపాయలుగా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో 26 అంశాలు ప్రవేశపెట్టగా వాటిని ఏకగ్రీవంగా ఆమోదించినట్లు తెలిపారు. కోతుల బెడద నివారణ కోసం 4 లక్షలు, రోడ్ల నిర్మాణముల కొరకు 7.50 కోట్లు, మురికి కాలువల నిర్మాణముల కొరకు 6 కోట్లు, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయుటకు కోటి రూపాయలు ప్రతిపాదించగా ఆమోదించినట్లు ఆమె అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి, కౌన్సిలర్లు, కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, జూనియర్ అకౌంట్స్ అధికారి ఎస్. ఆరతి, మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, టిపిఎస్ఎన్ అశ్వినీ గాంధీ, ఐ. రమేష్, సి.హెచ్. గోపాల్ రెడ్డి, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ వినయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అవగాహన తోనే రోడ్డు ప్రమాదాలకు చెక్

### రహవీర్‌తో సత్ఫలితాలు తప్పనిసరి

### అరైవ్ అలైవ్ మూడవ దశ లో భాగంగా అవగాహనా సదస్సు

### కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణ పోలీసుల చర్యలతోనే సాధ్యం కాదని, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన కలిగి పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని సీపీ గౌష్ ఆలం అన్నారు. సోమవారం కరీంనగర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో, ఆటో డ్రైవర్లు, రాపిడో కెప్టెన్ల కోసం స్థానిక అస్త్ర కన్వెన్షన్ హాలునందు ఏర్పాటు చేసిన 'అరైవ్ అలైవ్' మూడవ దశ అవగాహనా కార్యక్రమానికి సీపీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గత ఏడాది కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల వల్ల 200 మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని సీపీ ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి అజాగ్రత్తల వల్లే ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. ప్రమాదాల్లో మరణించిన వారిలో 85 శాతం మంది పురుషులే ఉండటం గమనార్హమని, ఒక వ్యక్తి మరణం ఆ కుటుంబం మొత్తాన్ని వీధిన పడేస్తుందని గుర్తు చేశారు. కరీంనగర్ నుండి హైదరాబాద్, వరంగల్, జగిత్యాల, సిరిసిల్ల, చొప్పదండి వెళ్లే రహదారుల్లో ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న 'బ్లాక్ స్పాట్లను' గుర్తించామని.. అక్కడ ప్రత్యేక నిఘాతో పాటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా హుజురాబాద్ లింగాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఇప్పటికే సైన్ బోర్డులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ప్రతి డ్రైవర్ పరిసరాలను గమనిస్తూ వాహనం నడిపే 'డిఫెన్సివ్ డ్రైవింగ్' పద్ధతిని అలవరచుకోవాలని సూచించారు. మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ లోకేష్ బృందం ప్రమాద సమయంలో ప్రాణాలు కాపాడే సిపీఆర్ విధానంపై డ్రైవర్లకు ప్రత్యక్ష ప్రదర్శన ఇచ్చారు. రహవీర్ పథకం: ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ.. హిట్ అండ్ రన్ చట్టాలపై అవగాహన కల్పించారు. ప్రమాద బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి 'రహవీర్' పథకం కింద ప్రభుత్వం రూ. 25,000 నగదు ప్రోత్సాహకం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణతో పాటు, ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి, ఇన్స్పెక్టర్లు సంజీవ్, కుమారస్వామి, కిరణ్ కుమార్, మెడికవర్ ఆసుపత్రి డాక్టర్ లోకేష్, రాపిడో అసోసియేట్ మేనేజర్ దుర్గా రావు, సిబ్బంది పాల్గొన్నారు.







# ఇసుక వే బిల్లు దందా..

### రెవెన్యూ అడ్డగా వసూళ్ల పర్వం!

### మూడు పువ్వులు.. ఆరు కాయలు...

### కాసులకు కక్కుర్తి పడి వే బిల్లుల కేటాయింపు!

### సోషల్ మీడియాలో రెవెన్యూ అధికారుల భాగోతం..

### ఇసుక మాఫియాతో చేతులు కలిపిన యంత్రాంగం?

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త..** ఇసుక వే బిల్లుల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, కొందరు రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి యథేచ్ఛగా అక్రమ ఇసుక వే బిల్లుల దందాను కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం జారీ చేయాల్సిన బిల్లులను అక్రమార్కులకు కట్టబెడుతూ, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వాట్సాప్ గ్రూపులో ట్రాక్టర్ యజమాని సంచలన ఆరోపణలు చేశారు. ఇసుక రవాణాలో జరుగుతున్న ఈ అక్రమాలను ఒక ట్రాక్టర్ యజమాని ఏకంగా సోషల్ మీడియా వేదికగా ఎండగట్టడం జిల్లాలో కలకలం రేపింది. సదరు యజమాని ఒక వాట్సాప్ గ్రూపులో రెవెన్యూ అధికారుల తీరును తూర్పారబడుతూ చేసిన ఆరోపణలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అధికారులు డబ్బులు తీసుకుని అర్హత లేని వారికి, అక్రమ రవాణాకు సహకరిస్తూ వే బిల్లులు కేటాయిస్తున్నారని ఆరోపించారు. సాధారణంగా గృహ నిర్మాణాలకు లేదా ప్రభుత్వ పనులకు పరిమితంగా ఇవ్వాల్సిన వే బిల్లులు, ఇప్పుడు బహిరంగ మార్కెట్లో విచ్చలవిడిగా అమ్ముడవుతున్నట్లు తెలుస్తోంది. ఈ వే బిల్లుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుండటంతో అక్రమ రవాణా దారులు పండగ చేసుకుంటున్నారు. ఇసుక వే బిల్లుల జారీలో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని, అవినీతికి పాల్పడుతున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను గాలికి వదిలేసింది

### కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు ఎందుకు మాజీ మంత్రి కొప్పుల



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల ఎస్టీ బాలుర హాస్టల్‌లో విద్యార్థుల చితకబాదడం, చెన్నూరు సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో విద్యార్థిని మరణం వంటి సంఘటనలపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి చెందినవని, గురుకుల వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తోందని విమర్శించారు. జగిత్యాల ఎస్టీ హాస్టల్ ఘటన వారం రోజుల క్రితం జగిత్యాల ఎస్టీ బాలుర హాస్టల్‌లో కామాటి శ్రీనివాస్ అనే వ్యక్తి మద్యం మత్తులో రాత్రి పడుకున్న విద్యార్థులను చీపురుతో చితకబాదడాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ ఘటన వారం రోజుల క్రితం జరిగిందని దాన్ని దాచే ప్రయత్నం చేశారని, అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని కొప్పుల ఈశ్వర్ మండిపడ్డారు. మంచిర్యాల జిల్లా చెన్నూరు సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో 7వ తరగతి విద్యార్థిని శ్రీ హిందూ గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మరణించిందని, ఈ సంఘటనపై ఎస్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చర్యలు తీసుకోలేకపోవడం దురదృష్టకరమని ఈశ్వర్ అన్నారు. తెలంగాణలో గత రెండేళ్లలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు సహా 126 మంది విద్యార్థులు మృతి చెందారు, వీరిలో 54 మంది బాలికలు, 72 మంది బాలురు. నాణ్యమైన ఆహారం లేకపోవడం, కలుషిత ఆహారం, మానసిక ఒత్తిడి, పర్యవేక్షణ లోపాలే కారణమని ఆయన విమర్శిస్తు న్నారు. ప్రస్తుత కాంగ్రెస్ సర్కారు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను గాలికి వదిలేసిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. దళిత ఆదివాసుల పదవులు ఇచ్చాం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల్లో చదువుకున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులపై చిన్న చూపు ఎందుకని ప్రశ్నించారు. పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి డిమాండ్ చేశారు.

# ప్రజల వద్ద అక్రమంగా వసూళ్లు..

## జగ్గయ్యపల్లి జిపి లో రూ. 30 లక్షలకు పైగా అవినీతి..

## విచారణ చేపట్టిన డి ఎల్ పి ఓ హరికృష్ణ ..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజాప్రతినిధి, కారోబార్ ముగ్గురు ఒక్కటై గ్రామ ప్రజల వద్ద ఇంటి నిర్మాణ అనుమతుల పేరుతో, ఇంటి పన్ను పేరుతో సుమారు రూ.30 లక్షలు పైగా రూపాయలను అక్రమంగా వసూలు చేపట్టిన ఘటన కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం జగ్గయ్యపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో అక్రమంగా వసూలు చేపట్టిన అవినీతిపై సోమవారం జిల్లా డిఎల్పిఓ హరికృష్ణ బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. జగ్గయ్యపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో గత నాలుగు సంవత్సరాల క్రితం పనిచేసిన పంచాయతీ కార్యదర్శి, కారోబార్, అప్పటి గ్రామ ప్రజాప్రతినిధి ముగ్గురు ఒక్కటై గ్రామస్తుల వద్ద ఇంటి నిర్మాణ కోసం అనుమతుల పేరుతో, ఇంటి పన్ను పేరుతో, ఇతర అనుమతుల అడిగినంత డబ్బులు చెల్లించామని అయినప్పటికీ మా పేర్లపై ఆన్లైన్లో నమోదు చేయకపోవడంతో అనుమానం వచ్చి జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చినమని తెలిపారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ పనిచేసే బీపీ సిబ్బంది ఎల్లయ్య ఆయనకు 18 నెలల జీతం అందించకపోగా కార్యదర్శి బెదిరింపులకు గురి చేశాడని జిల్లా అధికారి ఎదుట గోడు వెళ్ళబోసుకున్నాడు. గ్రామంలో హరితహారం లో భాగంగా జెసిపి యజమాని హరికృష్ణ సాయి కృష్ణ లకు 1 ఒక్క లక్షల 50 వేలకు పైగా రూపాయలు చెల్లించాలని, అంతేకాకుండా ట్రాక్టర్ ఓనర్స్ కు ఒక్కొక్కరికి నలభై నుంచి 50 వేలకు రూపాయలపైగా డబ్బులు చెల్లించాల్సి ఉండగా కార్యదర్శిని అడగగా నన్ను అడగవద్దని కారోబార్ సర్పంచ్ని అడుక్కోవాలని వారిని అడుగుతే మాకేం సంబంధం అంటూ ఒకరిపై మరొకరు చెప్పుకుంటూ నాలుగేళ్లు గడిపారని మాకు చెల్లించవలసిన డబ్బులు కార్యదర్శి, కారోబార్ తమకు చెల్లించకుండా వారి కుటుంబ సభ్యుల పేర్లపై బిల్లులు మంజూరు చేసుకొని సంవత్సరాలు గడుస్తున్న తమకు ఇప్పటివరకు డబ్బులు చెల్లించలేదని అగ్రహానికి గురై అధికారికి చెప్పుకున్నారు. గ్రామంలో సుమారుగా 100 మంది కి పైగా బాధితులు ఆ ముగ్గురి చేతిలో మోసపోయామంటూ తమకు న్యాయం చేయాలంటూ జిపి పేరుతో దొంగ రిసిప్టను సృష్టించి తమను మోసం చేశారంటూ ఆరోపించారు. అక్రమంగా వసూలు చేపట్టిన కార్యదర్శి ప్రేమ్ కుమార్ పై, కారోబార్ ప్రభాకర్ పై ప్రజా ప్రతినిధిపై పూర్తిగా విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని, తాము చెల్లించిన డబ్బులు మాకు తిరిగి ఇప్పించగలరని బాధిత గ్రామ ప్రజలు అధికారిని వేడుకున్నారు. పూర్తి విచారణకు కొద్ది రోజుల సమయం ఇస్తే విచారణ అనంతరం జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్రమంగా వసూలు చేపట్టిన వారిపై చర్యలు తప్పవని డి ఎల్ పి ఓ హరికృష్ణ అన్నారు. బాధిత ప్రజలకు న్యాయం చేపడతామని జిల్లా అధికారి హామీ ఇచ్చారు. విచారణలో గ్రామ సర్పంచ్ వందనా రెడ్డి, ఎంపీ ఓ సతీష్ రావు, పంచాయతీ కార్యదర్శి శిరీష, గ్రామ నేతలు దవ్వ శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు, బాధితులు పాల్గొన్నారు



# డంపింగ్ యార్డ్ ను రద్దు చేయాలని ఆర్డీవో కు బిజెపి వినతి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ ప్రాంత ప్రజల ఆరోగ్యానికి హానికరంగా మారిన పర్యావరణంకి నష్టం కలిగిస్తున్న డంపింగ్ యార్డ్ ఏర్పాటును ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరుతూ సోమవారం హుజురాబాద్ పట్టణంలోని



అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు నిరసన తెలిపారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే డంపింగ్ యార్డును తరలించాలని కోరారు. లేదంటే భవిష్యత్తులో మరింత ఉధృతమైన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తూర్పాటి లక్ష్మి దుర్గ, బిజెపి మండల అధ్యక్షులు రాముల కొమురయ్య, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, పైళ్ల వెంకట్ రెడ్డి, పారిపెల్లి కొండాల్ రెడ్డి, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు, మర్రి రవిందర్, నరెడ్ల చైతన్య రెడ్డి, కొంకటి రమేష్, మంచికట్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు నిధులు తక్షణమే విడుదల చేయాలి

## -- జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి డిమాండ్

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్రంలోని దళితుల ఆర్థికాభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం నిధులను వెంటనే విడుదల చేయాలని జనతాదళ్ (సెక్యులర్)



పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం వాటిపై ఫ్రీజింగ్ (నిలిపివేత) విధించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దళిత బంధు రెండో విడతకు ఎంపికైన లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలపై ఉన్న ఆంక్షలను తక్షణమే తొలగించాలని, ఎటువంటి కొర్రీలు లేదా అదనపు షరతులు లేకుండా నిధులను లబ్ధిదారులకు అందజేయాలని, నిధులు అందక అనేక కుటుంబాలు ఉపాధి మార్గాలను ప్రారంభించలేక ఇబ్బందులు పడుతున్నాయని, వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సంబంధిత శాఖా మంత్రి ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని వాసు వడ్లూరి కోరారు. "దళితుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉద్దేశించిన ఈ పథకాన్ని రాజకీయ కారణాలతో ఆపడం సరికాదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో నిధులు అందజేసి, వారిని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయాలి" అని ఆయన పేర్కొన్నారు.

# చెల్పూర్ హెచ్‌పివి వ్యాక్సిన్ పంపిణీ ప్రారంభం

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమం చెల్పూర్ గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, పెరుగుతున్న గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ కేసులను అరికట్టేందుకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి రఘు ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ వ్యాక్సినేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా 14 ఏళ్లలోపు ఆడపిల్లలకు ఈ వ్యాక్సిన్ అందించడం వల్ల భవిష్యత్తులో వచ్చే ప్రాణాంతక క్యాన్సర్ల నుండి రక్షణ లభిస్తుందని, ఈ వ్యాక్సిన్ పూర్తిగా సురక్షితమని, శాస్త్రీయంగా పరీక్షించబడిందని, కాబట్టి తల్లిదండ్రులు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని కోరారు. నేడు మనం తీసుకునే చిన్న నిర్ణయం, రేపటి మన పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు పునాది అని విశ్లేషించారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ వ్యాక్సిన్ అందేలా చూడాలని వైద్య సిబ్బందిని, ఆశా వర్కర్లను కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసీదాస్, జడ్‌పిహెచ్ఎస్ హెచ్.ఎం. అనురాధ, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# నేరాలు-దారుణాలు

# చికిత్స పొందుతూ ప్రమాదంలో గాయపడ్డ వృద్ధురాలు మృతి.....

## వ్యక్తి పై కేసు నమోదు .

*వీణ వంక ,ప్రభాత వార్త :*

వీణ వంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కర్ణకంటి



మనమ్మ శ్రీరామ నవమి రోజున ట్రాక్టర్ ప్రమాదములో గాయపడి హన్మకొండలోని ఎన్ ఎస్ ఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్ల వారు జామున మృతిచెందింది.మృతికి కారకుడైన కొమురంబీం జిల్లాకు చెందిన సురేందర్ పై మృతురాలికి వరుసకు కుమారుడైన కోమల్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి సోమవారం తెలిపారు.

# ఇసుక క్వారీ వద్ద లారీ డ్రైవర్ మృతి..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూరు మండలంలోని ఊటూర్ గ్రామంలోని ఇసుక క్వారీ వద్ద



రత్లవత్ పిర్యనాయక్ (55) లారీ డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందినట్లు సోమవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్నగర్ జిల్లా, బాల్ నగర్ మండలం, అమ్మాజీ పురం బిల్డింగ్ తండా కు చెందిన పిర్యా నాయక్ లారీ డ్రైవర్ తన ఓనర్ ఆదేశాల మేరకు మండలంలోని ఊటూరు గ్రామంలోని ఇసుక క్వారీ వద్దకు వచ్చి లారీని లోడింగ్ కోసం క్యూలో పెట్టారు. డ్రైవర్ స్పందించకపోవడంతో స్థానికులు గమనించి లారీ ఎక్కి చూడగా రాత్రి వేళలో అన్నం తింటూ గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి సోదరుడు ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు మానకొండూరు సిఐ శ్రీలత తెలిపారు.

# సివిల్ సప్లైఅధికారుల దాడులు..

## 12 హోటల్స్, చికెన్ సెంటర్ల తనిఖీ..

## 20 గ్యాస్ సిలిండర్ల సీజ్.

## 6 ఏ కేసు నమోదు..

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూర్ మండల కేంద్రంలో సివిల్ సప్లై అధికారులు సోమవారం 12 హోటల్స్, చికెన్ సెంటర్లలో తనిఖీ చేపట్టారు. తనిఖీలో భాగంగా హోటల్స్ లో ఉపయోగిస్తున్న 20 డొమెస్టిక్ సిలిండర్లను సీజ్ చేశారు. యజమానులపై 6ఏ కేసు నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా సివిల్ సప్లై అధికారులు మాట్లాడుతూ.. హోటల్స్ చికెన్ సెంటర్లలో అక్రమంగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను వాడవద్దని సూచించారు. ఈ దాడుల్లో కరీంనగర్, గంగాధర సివిల్ సప్లై డిప్యూటీ తాహ సిల్దార్ సురేందర్, ఉష, ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



కోరుట్ల వార్త

### కోరుట్ల గడి బురుజుల మైసమ్మ సాక్షిగా

# వీటి స్థలాల రక్షణకు ఉద్యమాలే శరణ్యం..!

**ఇచ్చిన విఎల్టీ పర్మిషన్లు వెంటనే రద్దు చేయాలని తీర్మానం, మున్సిపల్ ముందు ధర్నా**

**కోరుట్ల అఖిలపక్ష ప్రజా సంఘాలు ఐక్యవేదిక డిమాండ్**



కోరుట్ల, ప్రభాతవార్త :

ఎంతో ప్రాధాన్యత కలిగిన కోరుట్ల గడి బురుజులు చారిత్రాత్మక కట్టడాలని వాటి స్థలాలను అమ్ముకోవాలని చూస్తున్న రియాల్టర్లు వారికి సహకరిస్తున్న రాజకీయ పార్టీలలోని కొందరి నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయని కోరుట్ల అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. సోమవారం కోరుట్ల ముదిరాజ్ సంఘ భవనంలో జరిగిన అఖిలపక్ష ప్రజాసంఘాల ఐక్యవేదిక సమావేశానికి ముందుగా గడి బురుజుల కాలం నుండి అక్కడే పూజలు అందుకుంటున్న మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు నాయకులు, పట్టణ ప్రముఖులు మాట్లాడుతూ చాళక్యుల కాలం నాటి సంపదనే ఈ గడి బురుజులు అని, కోనేరు బురుజులు శిథిలావస్థకు చేరిన వాటిని, స్థలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కోరుట్ల ప్రజలపై వుందని ఆనాటి కాలంలో పర్యవేక్షకులుగా వున్న భూస్వాములు నేడు బురుజులకు సంబంధించిన గ్రామ కంఠ, ఆబాది స్థలాలకు పట్టాదారులమని అమ్మకాలు చేస్తున్న వారి మాటలు ప్రజలు, పాలకులు నమ్మవద్దని అన్నారు. ఇంతకాలంగా గడి బురుజుల స్థలాలపై పర్మిషన్లు లేకుండా నిషేధం విధించిన ప్రభుత్వం పురావస్తు శాఖ ఇప్పుడు కొందరు బడా నాయకుల అండతో రియాల్టర్లు ఈ తతంగం చేస్తున్నారని ఆరోపించారు. దసరా ఉత్సవాలకు కోరుట్ల ప్రజలు ఎంతో పవిత్రంగా గడి స్థలాలలో జరుపుకునే విజయదశమి పండుగ సందర్భంగా ప్రత్యేకంగా మహిశసూర వధ ఇవే స్థలాలో జరుగుతాయని ఇకనైనా సంబంధిత అధికారులు, నాయకులు కండ్లు తెరవాలని ఈస్థలాలలో కూరగాయల మార్కెట్, ఆహ్లాదకరమైన పార్క్ ను ఏర్పాటు చేయాలని, ఈ స్థలాలలో ఇచ్చిన విఎల్టీలను రద్దు చేయాలని సమావేశం తీర్మానించింది. అనంతరం కోరుట్ల మున్సిపల్ కార్యాలయం వద్ద నాయకులు ధర్నాకు దిగారు. లక్షలాది రూపాయల లంచాలతో గడి స్థలాలలో విఎల్టీ వేసిన అధికారులను సస్పెండ్ చేయాలని, విఎల్టీలను వేంటనే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు చెన్న విశ్వనాథం, డా. పేట భాస్కర్, ఎండి. ముజాహిద్, తుమ్మలపల్లి శ్రీనివాస్, చింత భూమేశ్వర్ ప్రముఖ న్యాయవాది బోయిని సత్యం, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర శేఖర్, బిజేపి పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ కస్తూరి లక్ష్మీనారాయణ, సిపిఐ నేత సుతారి రాములు, సిపిఎం పట్టణ అధ్యక్షుడు కుంచెం శంకర్, బిఆర్ఎస్ నాయకులు భూపెల్లి నాగేశ్వరరావు, కృష్ణంరాజు, ఎన్ఎచ్ఎఫ్ అధ్యక్షుడు షాహెద్ మహ్మద్ షేక్, టిడిపి నాయకులు పోతని సత్యం వివిధ సంఘాల నాయకులు ముజబీర్ రెహమాన్, ఉప్పుగండ్ల అశోక్, పిట్టల రాజం, బెక్కెం అశోక్, రాజు, మ్యాకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్లు ఉషాశ్రీ, ప్రశాంత్ రెడ్డి, వంశి చక్ర, వికాస్, లక్ష్మి, సోమేశ్. ఎంపీడీవో ఓదెల రామకృష్ణ, డాక్టర్ సమీనా సర్పంచ్ రామకృష్ణ, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం డ్రైవర్ల ప్రధాన బాధ్యత

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి**




కోరుట్ల, ప్రభాతవార్త :

రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అర్రైవ్ అలైవ్ ఏ కాంపెయిన్ ఫర్ సేఫర్ రోడ్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కోరుట్ల, మెట్పల్లి ప్రాంతాలకు చెందిన లారీ, ఐచర్, ఇతర భారీ వాహనాల డ్రైవర్లు, యజమానుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ట్రాఫిక్ నియమాలు, డిఫెన్సివ్ డ్రైవింగ్ ప్రాముఖ్యత, రహదారి భద్రతపై మార్గదర్శకాలు అందించారు. ప్రస్తుత కాలంలో ఇతర ప్రమాదాల కంటే రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతున్నారని, ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రజల్లో డిఫెన్సివ్ డ్రైవింగ్ సంస్కృతిని పెంపొందించడం అర్రైవ్ అలైవ్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు, ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని, కాబట్టి నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు. చిన్న నిరక్ష్యాల్లే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని అన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రాత్రి సమయంలో వాహనాలను రోడ్డు పక్కన నిలిపే సందర్భాల్లో రేడియం స్టిక్కర్లు తప్పనిసరిగా అమర్చుకోవాలని, తద్వారా ఇతర వాహనదారులకు వాహనాలు స్పష్టంగా కనిపించి ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. అధిక ప్రకాశం ఉన్న ఎల్ఈడి లైట్లు ఎదురుగా వచ్చే వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తాయని, వాటిని నియంత్రణలో వినియోగించాలని సూచించారు. అలాగే అధిక లోడ్తో లారీలు, ఐచర్ వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. అనంతరం ఎస్పీ స్వయంగా లారీలు, వ్యాన్ వాహనాలకు రేడియం స్టిక్కర్లను అతికించి డ్రైవర్లకు భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, మెట్పల్లి డీఎస్పీ అడ్డూరి రాములు, కోరుట్ల సీఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి, మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్, ఎంవిఐ శ్రీనివాస్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, సీఐ సురేష్ బాబు, మెట్పల్లి సీఐ అనిల్ కుమార్, కోరుట్ల ఎస్సైలు చిరంజీవి, రామచంద్రం, మెట్పల్లి ఎస్సై కిరణ్, మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి, కథలాపూర్ ఎస్సై రవికిరణ్, లారీ, వ్యాన్ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు, యజమానులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశాలకు నేడు జిల్లా స్థాయి ఎంపికలు

**జగిత్యాల జిల్లా క్రీడా శాఖాధికారి డా. కె. రవికుమార్ ప్రకటన**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో 202627 విద్యా సంవత్సరానికి గానూ హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్ స్పోర్ట్స్ స్కూళ్లలో 4వ తరగతి ప్రవేశాల కోసం జిల్లా స్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలు 2026 మార్చి 31 మంగళవారం ఉదయం 9 గంటల నుండి జగిత్యాల పట్టణంలోని!!స్వామి వివేకానంద మినీ స్టేడియంలో ప్రారంభం కానున్నాయి. కేవలం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు మాత్రమే ఈ ఎంపికలకు హాజరు కావాల్సి ఉంటుందని. ఎంపికలకు వచ్చే విద్యార్థులుఆధార్ కార్డు, 3వ తరగతి స్టడీ సర్టిఫికేట్జనన ధృవీకరణ పత్రం, 3వ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్, 5 పాస్పోర్ట్ సైజు ఫోటోలు, కుల ధృవీకరణ పత్రం, ఆన్లైన్ దరఖాస్తు ప్రతి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటుగా జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలని తెలిపారు. జగిత్యాల జిల్లాలోని అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు సంబంధిత మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లేదా వ్యాయామ ఉపాధ్యాయులను సంప్రదించాలని ఆయన కోరారు.

# ఘనంగా కొండాపూర్ ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

మేడిపల్లి, ప్రభాతవార్త:



మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లత, డీఈవో రాము మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు నాణ్యమైన విద్యతో పాటు విలువలతో కూడిన బోధన అందిస్తున్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలపై ఆధారపడకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించి విద్యాభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అలాగే ఫీజుల భారాన్ని తగ్గించుకునే అవకాశముందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఎంపీడీవో గంగాధర్, మండల విద్యాధికారి ఆకుల లక్ష్మీనరసయ్య, మేడిపల్లి ఎస్ఐ ఐ మాడ శ్రీధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సంజన శ్రీనివాస్, ఉప సర్పంచ్ అనుమల్ల లక్ష్మి పాల్గొన్నారు.



## చరిత్రకారులు రమణయ్య విద్యావ్యవస్థలో చేసిన సేవలు ఎంతో గొప్పవి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



చరిత్రకారుడు, గురువు, ప్రముఖ రచయిత జైశెట్టి రమణయ్య మరణించగా, సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, రమణయ్య చరిత్ర, విద్యా రంగాల్లో చేసిన సేవలు ఎంతో గొప్పవని పేర్కొన్నారు. ఆయన రచనలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆయన మరణం సమాజానికి తీరని లోటని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సాను భూతిని తెలియజేశారువీరి వెంట కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, మాజీ చైర్మెన్ గోలి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు

# గ్రామ సభలకు సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి

ఆసిఫాబాద్, మార్చి 30, ప్రభాతవార్త

గ్రామ సభలకు సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ హరిత పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏం. డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహ్నిచే గ్రామ



సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీలలో ఏప్రిల్ 2న గ్రామ సభలు నిర్వహించాలన్నారు. సర్పంచుల అధ్యక్షతన నిర్వహించే గ్రామసభలలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని వచ్చే వివిధ సమస్యలపై వెంటనే స్పందించాలన్నారు. గ్రామ సభలో అవసరమైన షామియని, త్రాగు నీరు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామ సభలను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మండుతున్న ఎండలు జగిత్యాల జిల్లాలో అత్యధిక ఉష్ణోగ్రతలు

## అత్యధిక ఉష్ణోగ్రతల్లో రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లా టాప్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

వేసే కాలంలో ఉష్ణోగ్రతలు తీవ్రంగా పెరగడంతో వృద్ధులు చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.వేసవి కాలంలో ఎండలు మొదలు కాగా మార్చి మాసంలోనే ఎండలు తీవ్రంగా కొట్టడంతో రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లాలో సోమవారంఉష్ణోగ్రత ఎక్కువగా నమోదయినాయి. దీంతో జగిత్యాల జిల్లాలో ఉదయం 9 గంటల నుండి ఎండలు తీవ్రం కావడంతో వృద్ధులు చిన్నారులు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అత్యధిక ఉష్ణోగ్రతల్లో రాష్టంలోనిజగిత్యాల జిల్లా టాప్ లో నీలిచిందని చెప్పవచ్చుజిల్లాల వారీగా ఉష్ణోగ్రతలు ఇలా ఉన్నాయి జగిత్యాల41.9, నల్గొండ41.6,భద్రాద్రి41.6, మంచిర్యాల41.6, నిజామాబాద్ 41.6,కుమురం భీమ్41.5, పెద్దపల్లి41.5, ఆదిలాబాద్41.5, నారాయణపేట41.4, నాగర్ కర్నూల్41.4,ఖమ్మం41.3, ములుగు 41.3, నిర్మల్ 41.3,హన్మకొండ41.2, జయశంకర్41.1, సూర్యాపేట 41.1,మహబూబాబాద్41.1., జగిత్యాల జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడంతో మధ్యాహ్నం సమయంలో రోడ్ల వెంట రాకపోకలు లేకపోవడంతో రోడ్లన్నీ నిర్మాణస్యంగా ఉన్నాయి.

# ఘనంగా నవోదయ వార్షికోత్సవ వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చొప్పదండి మండల ఎస్సై ఎన్ నరేష్ రెడ్డి డీఈఓ నామినేటెడ్ సభ్యులుబి అశోక్ రెడ్డి మెంబర్ అఫ్ పార్లమెంట్ కరీంనగర్ బండి సంజయ్ కుమార్ నామిని సిఎన్ నరోత్తమ రెడ్డి పిటిసి మెంబర్స్ విమల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమం నందు ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అవార్డ్స్. ప్రశంసా పత్రాలను అతిథుల చేతులమీదుగా అందజేశారు అంతర్గత ఆటల పోటీలలో ఓవరాల్ విజేత అయిన అరవలి సీనియర్ హౌస్ కు ముఖ్య అతిథి చేతుల మీదుగా ఛాంపియన్షిప్ వారికి అందించడం జరిగింది కార్యక్రమం లో విద్యార్థుల యొక్క సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె బ్రహ్మానంద రెడ్డి పాఠశాల విద్యా సంవత్సరంలో పాఠశాల విద్యార్థులు సాధించిన ప్రగతిని వివరించారు.ముఖ్య అతిథి ఎస్సైనరేష్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థుల వేసవి సెలవుల్లో ఇంటిదగ్గర తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు విజయాలు సాధించిన విద్యార్థులను అభినందించారు తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

ఆసిఫాబాద్, మార్చి 30, ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలలో నిర్వహిస్తున్న అశ్విత జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలలో గెలిచిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి అష్పాక్ అహ్మద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి ఎదిగి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలన్నారు. జిల్లాలో క్రీడాకారులకు కొదవ లేదని, సరైన శిక్షణ అందిస్తే జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు మేమొంటోలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన క్రీడల అధికారి మడావి శేఖు, పిజికల్ డైరెక్టర్లు, క్రీడా కారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖిలగడ్డ పి హెచ్ సిలో ఉచిత హెల్త్ క్యాంప్

## - ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఖిలగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ, ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాల ద్వారా సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్యం, ఉచిత పరీక్షలు,మందులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.ముఖ్యంగా మహిళలు, వృద్ధులు,చిన్న పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఆమె సూచించారు.రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని,ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే పి హెచ్ సి సేవలను వినియోగించుకోవాలని కోరారు.కేవలం క్యాంప్ ఈరోజు మాత్రమే కాకుండా కాకుండా,ప్రతిరోజూ పి హెచ్ సిలో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న వైద్య సిబ్బందిని,అధికారులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆమె ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమములో వైస్ చైర్మెన్ జీనత్ పర్వీన్ మునిరొద్దీన్,కౌన్సిలర్లు దుమాల రాజ్ కుమార్,సిరిపురం శ్రీలత శ్రీనివాస్, ఆయూబ్ ఖాన్, అన్సారీ, డి వై.డి ఎం అండ్ హెచ్ ఓ డా.జైపాల్ రెడ్డి,డా.శ్రీనివాస్,మెడికల్ ఆఫీసర్ సంతోష్,క్యాంప్ స్పెషలిస్ట్ డాక్టర్స్ దీపక్, పవన్,స్నిగ్ధ, సబా ఫాతిమా,మోనిక, లావణ్య స్థానిక నాయకులు,వైద్యులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులను చితకబాదిన కామాటి సస్పెన్షన్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహంలో విద్యార్థులపై అమానుషంగా ప్రవర్తించిన కామాటి జి. శ్రీనివాస్‌ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి 2026 మార్చి 16న వసతి గృహంలో విద్యార్థులను కారణం లేకుండానే శ్రీనివాస్ చితకబాదిన ఘటన స్థానికంగా కలకలం రేపింది.ఈ విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణకు ఆదేశించారు.విచారణలో శ్రీనివాస్ విద్యార్థుల పట్ల క్రూరంగా ప్రవర్తించినట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి.విధుల పట్ల నిరక్ష ్యంl వహించడమే కాకుండా,చిన్నారులను శారీరక హింసకు గురిచేసినందుకు గాను, విచారణ నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ శ్రీనివాస్‌ను తక్షణమే విధుల నుంచి తొలగిస్తూ సస్పెన్షన్ వేటు వేశారు.వసతి గృహాల్లో ఇలాంటి ఘటనలు పునరావృతమైతే సహించేది లేదని,విద్యార్థుల భద్రతే తమ ప్రాధాన్యతని అధికారులు స్పష్టం చేశారు.

# సి డబుల్ బెడ్రూంలలో మౌలిక వసతులు కల్పించాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణానికి ఆ సంబందించిన ఇల్లు లేని నిరుపేదవర్గాల కొరకు నూకపెల్లి వద్ద వద్ద డబుల్ బెడ్రూం ఇండ్లు 4520 కట్టడం జరిగింది. . ఇందులో "520 ఇండ్లు" ఒక వైపు మరియు 4,000 ఇండ్లు ఒకవైపు నిర్మాణం చేసారు. మొదటగా 520 ఇండ్ల నిర్మాణం వద్ద ఉన్నడి సమస్యల గురించి.ఈ కాలనీలో డ్రైనేజీ నిర్మాణం చేసి డ్రైన్ వాటర్ కొరకు ఒక సంపు ఏర్పాటు చేసి దాని నుండి బయటకు మోటార్ల ద్వారా బయటకు పంపింగ్ చేసే విదానం అది ఇప్పటికి కట్టి కొన్ని నెలలు గడుస్తున్న దాన్ని ఇప్పటి వరకు ప్రారంబించక పోగా తీర చూస్తే మోటార్లు పనిచేయటం లేదని రిపేరు చూపిస్తున్నాము అని మరియు అది పంచాయతీరాజ్ కార్యాలయ అదికారులు నిర్మాణం చేసారు వారి ఆదీనంలో ఉందని దానికీ " మాకివ్వలేదని మున్సిపల్ వారు చెప్పటం డ్రైన్ వాటర్ నిండి విపరీతమైన దోమలు, అక్కడ నివసించే పరిస్థితి లేదు కావున వెనువెంటనే ఆ నీటిని బయటకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని. ఈ "520 ఇండ్ల మద్య నిర్మాణం చేసినప్పటి నుండి మన మున్సిపల్ వారు ఊడ్వడం గాని, చెత్త సేకరణ చేయక పోవడం తో ప్రజలు చాల ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కాలనీలో విపరీతమైన చెట్లు పెరిగి అక్కడ సాయంత్రం అయింది అంటే నడిచే పరిస్థితి లేదు ఎందుకంటే అక్కడ " పాములు " తిరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు కావున ఆ చెట్లను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలి.) ఈ "520" ఇండ్ల మద్యలో కరెంటు పోల్స్ ఉన్న లైటింగ్ లేక చాల ఇబ్బందులవుతున్న దృష్ట్యా మున్సిపల్ వారు పూర్తిస్థాయి లైటింగ్ ఏర్పాటు చేయాలని. కె) ఈ "520" ఇండ్ల కాలనీలో బోర్ వెల్ వేసారు కాని, వాటికి పంపులు ఏర్పాటు చేయకపోవడంతో మిషన్ భగీరథ నీరు రాని సందర్భంలో వాటర్ కు చాల ఇబ్బంది అవుతున్న దృష్ట్యా వాటికి మోటార్లు కాని పంపులు కానీ ఏర్పాటు చేసి అందుబాటులోకి తీసుకోని రావాలనీ, ఈ "520 ఇండ్ల" కు సంబందించి గతంలో స్థల సేకరణలో బాగంగా ఒక రోడ్డు ఉండగా దాన్ని ఇప్పుడు గోడపెట్టి మూసివేయడం జరిగింది. దాన్ని వినియోగంలోకి తీసుకువచ్చినట్లయితే మెయిన్!!! రోడ్డుకు అనగా కరీంనగర్ రోడ్డుకు దగ్గరగా ఉంటుంది రవాణ సౌలభ్యంగా ఉంటుంది కావును రోడ్డు వినియోగంలోకి వచ్చె విధంగా చూడగలరనీ. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు ఈ "99" రోజుల కార్యక్రమము లో భాగంగా డుబుల్ బెడ్రూమ్ ఇండ్లు "4520 " వద్ద స్పెషల్ డ్రైవ్ గా తీసుకొని అక్కడున్న చెట్లను తొలగించడం, డ్రైన్ క్లీన్ చేయటం, మొత్తం కాలనీలో ఊడ్వటం, అక్కడ నెలకొన్న సమస్యల అన్నింటిని పరిష్కారం చేయాలని కాలనీ ప్రజలందరీ పక్షాన మా మనవి.ఇందులో పాల్గొన్న కాలనీ వాసులు:చెట్పల్లి కిషన్, ఎం గణేష్, స్వామి, ఎమ్ సుమన్, పవన్, విమల, రమేష్, పరశురామ్ గౌడ్, సోహెల్, లావణ్య, జ్యోతిజ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు నియోజకవర్గం ఏర్పాటు చేయాలని డిమాండ్

మల్యాల /ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలంలోని కొండగట్టు ను శాసన సభ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలన్న డిమాండ్ తో సోమవారం మల్యాల మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన అఖిలపక్ష నాయకులతో జరిగిన సమావేశంలో చర్చించారు, ఇటీవల కేంద్రం శాసనసభ నియోజకవర్గాలతో పాటు పార్లమెంటు స్థానాలను పెంపునకై అడుగులు వేస్తున్న క్రమంలో ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు కేంద్రంగా నియోజకవర్గం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు, ఈ విషయమై సుదీర్ఘంగా చర్చించేందుకుగాను తిరిగి ఏప్రిల్ 5న సమావేశం అవుతున్నట్లు అనంతరం నియోజకవర్గం ఏర్పాటు కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ముందుకు వెళ్తామని వారు తెలిపారు,

# కొండగట్టు అంజన్న ఆలయంలో ౹ నుండి ఆర్జిత సేవలు నిలిపివేత

## ఆలయ ఈవో అంజనా రెడ్డి

మల్యాల/ ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఏప్రిల్ 1 నుండి 3 వరకు ఆర్జిత శివాలయం నిలిపివేస్తున్నట్లు ఆలయ ఈవో అంజనా రెడ్డి తెలిపారు, అయితే కొండగట్టు అంజన్న ఆలయంలో హనుమాన్ చిన్న జయంతి ఉత్సవాలు ఏప్రిల్ 1 నుండి జరగనున్నందున ఇవి ఉత్సవాలకు రాష్ట్ర నలుమూలల నుండి లక్షలాదిగా హనుమాన్ భక్తులు తరలివస్తారని, ఈ నేపథ్యంలో ఆర్జిత సేవలను మూడు రోజుల పాటు నిలిపివేసి తిరిగి ఏప్రిల్ 4 నుండి యధావిధిగా ఆలయంలో అన్ని రకాల సేవలను కొనసాగిస్తామని పేర్కొన్నారు, కాగా జయంతి జరిగే రోజులలో మాల విరమణ, కేశఖండనం, ప్రత్యేక దర్శనాలు మాత్రమే కొనసాగుతాయని , భక్తులు గమనించాలని ఈ ఓ అంజనా రెడ్డి కోరారు

# నేరాల నియంత్రణలో, నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకం

### వ్యక్తిగత భద్రత కోసం ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి మెట్ పల్లి డీఎస్పీ ఏ రాములు





**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:** ప్రస్తుత కాలంలో నేరాలను నియంత్రించడం లోనే కాకుండా, నేరస్థులను వేగంగా గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని మెట్ పల్లి డిఎస్పి రాములు తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని 26వ వార్డులో కౌన్సిలర్ బొడ్ల రమేష్ అధ్వర్యం లో ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాలను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి తో కలిసి మెట్‌పల్లి డీఎస్పీ రాములు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి రాములు మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో సీసీ కెమెరాలు పోలీసులకు ఒక శక్తివంతమైన ఆయుధంలా మారాయని పేర్కొన్నారు. ఏదైనా నేరం జరిగినప్పుడు దానిలో పాల్గొన్న నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల ఫుటేజ్ కీలకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. గ్రామంలో జరిగే చిన్న చిన్న సంఘటనల నుండి పెద్ద ఘటనల వరకు ప్రతి అంశాన్ని సీసీ కెమెరాల ద్వారా తక్షణమే గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. సీసీ కెమెరాలు 24 గంటలు పనిచేస్తూ ప్రజలకు నిరంతర భద్రతను అందిస్తాయని, నేరాలను తగ్గించడంలో మరియు అను మానాస్పద కార్య కలాపాలను ముందుగానే గుర్తించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని వివ రించారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. పోలీసులకి ప్రజల సహకారం తోడైతేనే శాంతి భద్రతలు మరింత బల పడతాయని, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా నేరాలను సమర్థవంతంగా అరికట్ట వచ్చని డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి సీ.ఐ అనిల్, ఎస్.ఐ కిరణ్ కుమార్, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, 26వ వార్డు కౌన్సిలర్ బొడ్ల రమేష్ అలాగే వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వైభవంగా వీర హనుమాన్ విజయయాత్ర

### భారీగా తరలివచ్చిన హనుమాన్ భక్తులు. యాత్రను ప్రారంభించిన జువ్వాడి.







**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో పట్టణంలో సోమవారం వీర హనుమాన్ విజయయాత్ర హనుమాన్ దీక్ష స్వాములు, భక్తుల భజనల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. హనుమాన్ శోభయత్ర కార్య క్రమాన్ని కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి తో కలిసి ప్రారంభించారు. విజయ యాత్ర కార్యక్రమాన్ని పట్టణంలోని మహలక్ష్మి ఆలయం వద్ద ప్రారంభించి.. పాత బస్టాండ్ నుండి పట్టణ శివారులో గల అయ్యప్ప ఆలయం వరకు హనుమాన్ భక్తుల బైక్ ర్యాలీ మధ్య యాత్ర నిర్వహించారు. హిందూ ప్రజలను జాగృతం చేయడంలో భాగంగా విజయయాత్ర చేపట్టడం జరిగిందని భజరంగ్ దళ్ సభ్యులు పేర్కొన్నారు. ఇట్టి ర్యాలీలో మెటుపల్లి పరిసర ప్రాంతాల హనుమాన్ దీక్షా స్వాములు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శోభయాత్ర విజయవంతం చేశారు. శోభయాత్ర కార్య క్రమానికి మెటుపల్లి ఎస్ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు, నాయకులు ఆకుల లింగారెడ్డి, తిపిరెడ్డి అంజిరెడ్డి, మద్దెల లావణ్య, నునుగొండ నరేష్, మర్రి భాస్కర్, అరిగెల సత్యనారాయణ, హనుమాన్ దీక్షా స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రామ్ రెడ్డి



**మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త:**

మెటుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏలేటి రామ్ రెడ్డి విజయం సాధించినట్టు ఎన్నికల అధికారులు జిల్లా వెంకటేశ్వర్లు, ఏలేటి శ్రీనివాస్ రెడ్డి, పుప్పాల భానుమూర్తి లు సోమవారం తెలిపారు. పట్టణంలో జరిగిన న్యాయవాదుల ఎన్నికల్లో భాగంగా.. బార్ అసోసియేషన్ లో మొత్తం 159 ఓట్లు ఉండగా, ఎన్నికల్లో 153 ఓట్లు పోలయ్యాయి. అధ్యక్ష బరిలో మొత్తం ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉండగా, ఏలేటి రామ్ రెడ్డి 55 ఓట్లు సాధించి, లింబాద్రి పై ఒక్క ఓటు తేడాతో విజయం సాధించాడు. అలాల సత్యనారాయణ 44 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. అలాగే జాయింట్ సెక్రటరీ విభాగంలో కూడా మగ్గిడి నర్సయ్య కూడా ఉడుత ప్రశాంత్ మహర్షి పై ఒక్క ఓటు తేడాతోనే గెలిపొందారు. జూనియర్ ఈసి విభాగంలో తలారి రాజశేఖర్, నత్తి రాజశేఖర్, ద్యావని సత్యనారాయణలు టాప్ 3 లో విజేతలుగా నిలిచారు. ఉపాధ్యక్షురాలిగా మెడిచెల్మెల సుమలత, జనరల్ సెక్రటరీ గా నల్లా రాజేందర్, కోశాధికారిగా బిగుల్లా శంకర్, లైబ్రరీ సెక్రటరీ గా ఆకుల మానస, కల్చరల్ సెక్రటరీ గా కాజీపేట స్రవంతి, స్పోర్ట్స్ సెక్రటరీ గా నీరటి రమణ, సీనియర్ ఈసి మెంబెర్స్ గా పోలకొండ దయాకర్ వర్మ, బోడ లక్ష్మణ్, అబ్దుల్ హఫీజ్ లు ఏకగ్రీవంగా గెలిచారు. అనంతరం విజయం సాధించిన కార్యవర్గాన్ని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు, జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ లు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం ఈనెల 31న నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు మధ్యాహ్నం 1 గంటల వరకు సమావేశం నిర్వహించడం జరుగుతుంది తెలిపారు.

# మెట్‌పల్లి వార్త



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ లింబాద్రి

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



మెట్ పల్లి పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ లు సంయుక్తంగా నిర్వహించే వీర హనుమాన్ విజయాత్ర లో భాగంగా వాసవి క్లబ్ గ్రేటర్ మెట్పల్లి ఆధ్వర్యంలో హనుమాన్ స్వాములకు హిందూ బంధువులకు మజ్జిగను ఏర్పాటు చేశారు. కాగా విజయ యాత్రలో పాల్గొని స్వాములకు, భక్తులకు, హిందూ బంధువులకు 100 లీటర్ల మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్ కుమార్, వాసవి క్లబ్ గ్రేటర్ మెట్పల్లి అధ్యక్షులు కొండూరి రాజేష్, కార్యదర్శి గుండా శివకుమార్, కోశాధికారి కోటగిరి సంతోష్, మాజీ అధ్యక్షులు కోట కిరణ్, కౌన్సిలర్లు పందిరి రమేష్, అజయ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం వాసికి జాతీయ ఉగాది పురస్కారం

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



కరీంనగర్ నగరంలో ఫిలిం భవనం వేదికగా సోమవారం తెలుగు వెలుగు జాతీయ ఉగాది సాంస్కృతిక ఉత్సవాలు 2026 అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. తెలుగు వెలుగు సాహితీ వేదిక తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, కాళోజి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యం లో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా వివిధ రంగంలో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖులకు పురస్కారాలు అంద జేశారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన శ్రీపాద లింబాద్రి కి సామాజిక సేవారంగంలో ఉగాది జాతీయ నంది అవార్డు వరించింది. ప్రపంచ పఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత విశ్వ కళా విరాట్ డాక్టర్ శాంతి వంగల కృష్ణ ఆచార్యులు, ప్రముఖ హాస్య నటుడు నంద, సహజనటి గుంటుక రాధిక, జాతీయ యువజన అవార్డు గ్రహీత కిరణ్ కుమార్, తెలుగు వెలుగు సాహితి వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్ చేతుల మీదుగా నంది అవార్డు శ్రీపాద లింబాద్రి అందుకున్నారు.

## దొంగలకు అలారమ్ తాళాలతో చెక్

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

తెర్లుమద్ది గ్రామములో ఎల్లవేళలా ఎలాంటి దొంగతనాలు జరగకుండా వుండేలా గ్రామసర్పంచ్ బైతి దుర్గమ్మ నవీన్ తన స్వంత నిధులతో స్మార్ట్ యాంటి థెఫ్ట్ అలరాలను తెప్పించారు.వీటిని తెర్లుమద్ది హనుమాన్ ఆలయంలో మండల ఎస్సై గణేష్ చేతుల మీదుగా అలారమ్ బటన్ నొక్కి ప్రారంభించారు.గ్రామాల్లో ఇంటి తలుపులకు,గుడి తలుపులకు అమర్చి దుర ప్రాంతాలకు వెళ్ళినప్పుడు ఈ యాంటి థెఫ్ట్ అలారంను దొంగలు తీయడానికి యత్నిస్తే మాగ్నెటిక్ సెన్సార్ సహాయముతో అలారం ద్వని అరకిలో మీటరు వరకు పోలీసు హారన్ మాదిరిగా వినబడుతుంది.దినితో చుట్టూపక్కల వారు అప్రమత్తం అవుతారు.దీనితో దొంగతనాలను అరికట్టవచ్చని గ్రామ సర్పంచ్



ఒక్కొక్క అలారమ్ కు 800 రూపాయలు ఖర్చు చేసి 8అలరాములను గ్రామానికి చెందిన వివిధ సంఘాల ఆలయాలకు తెప్పించారు.ఈ అధునాతన అలారం తాళాలను మండలములోని గ్రామ గ్రామన ఏర్పర్చుకుంటే చాలావరకు దొంగతనాలను నియంత్రించవచ్చని ఎస్సై గణేష్ తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకు ఉచిత అవగాహన సదస్సు

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



ప్రభుత్వ ఉద్యోగాల పోటీ పరీక్షలకు ఉచిత అవగాహన సదస్సు ను ఆర్ ఆర్ కె స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో వికాస్ డిగ్రీ కాలేజీలో నిర్వహించారు . ఇంటర్మీడియట్ , డిగ్రీ చదువుతున్న విద్యార్థులు అవగాహన సదస్సు నిర్వహించారు. డి.ఎస్.పి నాగేంద్ర చారి అభ్యర్థులకు విలువైన సూచనలు అందించారు. విద్యార్థులకు ఉచిత పుస్తకాలను అందజేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జగన్ గౌడ్, ఐకాన్ కోచింగ్ డైరెక్టర్ రమేష్, బాలు గౌడ్, రహ్మాన్ తదితరులు పాల్గొన్నా

## వివాహ కుటుంబానికి చేయూతనిచ్చిన కౌన్సిలర్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**



సిరిసిల్ల పట్టణంలోని ప్రగతినగర్ కు చెందిన సందవేణి రజిత విష్ణుప్రసాద్ కూతురు నీలిమ వివాహానికి వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు 50 కిలోల బియ్యం అందించి నూతన వధువును ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, భాగ్యనగర్ నరేంద్ర బాబు, పురుషోత్తం,లింగంపెల్లి దేవయ్య, కుల్ల శ్రీనివాస్,కోడూరి మల్లేశం,గడ్డం శంకర్, బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**ేసిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**



: ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష ్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 36 ఫిర్యాదులు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష ్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు.పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు

## అనంతారంలో పౌర హక్కుల దినోత్సవం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలంలోని అనంతారం గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేశం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అధికారులు పాల్గొని మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా అందరూ సోదర భావంతో కలిసి మెలిసి జీవించాలని సూచించారు.సమాజంలోఎక్కడా అంటరానితనం,అసమానతలు లేకుండా ప్రతి మనిషి సమానమే అనే భావనతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోరెవెన్యూ ఇన్స్పెక్టర్ సంతోష్,గ్రామ పరిపాలన అధికారి రాజు,అట్రాసిటీ జిల్లా సభ్యుడు పసుల బాలరాజు,ఉప సర్పంచ్ కదం జయంత్,గ్రామ పంచాయితీ కార్యదర్శి మారుతి,ఏఎస్ఐ సయ్యద్ ఫసిద్దిన్,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.అయితే మండల స్థాయి అధికారులు హాజరు కాకుండా క్రింది స్థాయి ఉద్యోగులతో పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నారని ప్రజల నుండి విమర్శలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా నెలలోఒక రోజు జరిగే కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు పాల్గొని అవగాహన కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## పెద్దలింగాపూర్ లో ప్రజల వద్దకు పాలన

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త**



మండలములోని పెద్దలింగాపూర్ లో సర్పంచ్ గన్నెరం వసంత నర్సయ్య వినూతన కార్యక్రమం చేపట్టారు.ప్రజలు సమస్యలు విన్నవించడానికి పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరగ కుండా సర్పంచ్, పాలకవర్గం గ్రామ స్థాయి అధికారులతో వార్డులను సందర్శించి సమస్యలు తెలుసుకొని వీలైనంత త్వరగా పరిష్కరించే మార్గాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి తిరుపతి,ఉప సర్పంచ్ ఎల్లవేణి రమేష్,వార్డు సభ్యులు ఎద్దు విజయ,దర్శనం మరియా,పసుల లక్షి ్మ,అనిల్ రెడ్డి, రజనీకాంత్,అనిల్ కరికె నవీన్, జనగాం శ్రీనివాస్,ఏ ఎన్ ఎం రాజేశ్వరి, గ్రామపంచాయతీ సిబ్బంది బాబు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ ముందస్తు అరెస్ట్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం కోళ్ళమద్ది మాజీ సర్పంచ్ ఏనుగు కేశవరావును సోమవారము పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సర్పంచ్ లకు రావాల్సిన పెండింగ్ బిల్లుల చెల్లింపు జాప్యంపై అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారన్న ముందస్తు సవ ాచారంతో పోలీసులు మాజీ సర్పంచ్ ను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ సర్పంచ్ లకు రావలసిన పెండింగ్ బిల్లులు ప్రభుత్వం చెల్లించకుండా అరెస్టులు చేయడము విచారకరమన్నారు. రావలసిన బిల్లులు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు.

# సిరిసిల్ల వార్త

## విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు

**ేసిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సోమవారం ఆయా విద్యాలయాల బాధ్యులకు సోమవారం జిల్లా కలెక్టర్ కరీమా అగ్రవాల్ ఫ్రీజర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తుందని వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని విద్యాలయాల విద్యార్థులకు వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు, సేవలు అందిస్తుం దని తెలిపారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లాలోని జిల్లాలోని 13 కేజీబీవీలు, ఏడు టీజీఎంఎస్ హాస్టళ్లకు కలిపి 20 ఫ్రీజర్లు కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక చొరవతో సమకూర్చారు. గత చలికాలంలో విద్యార్థులకు వేడి నీళ్ల అందించేందుకు ఇప్పటికే గీజర్లు అందించామని గుర్తు చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహార పదార్థాలను అందించేందుకు ఫ్రీజర్లు ఈరోజు ఆయా రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్ల బాధ్యులకు అందజేసినట్లు తెలిపారు.ఈ ఫ్రీజర్ల ద్వారా విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు , కూరగాయలు పాడైపోకుండా నిల్వ చేసుకోవచ్చునీ, పాలు, ఆకు కూరలు, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు స్వచ్ఛంగా అందించే అవకాశం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జీసీడీవో పద్మజ, స్పెషల్ ఆఫీసర్స్, కేర్ టేకర్స్ తదితరులు పాల్గొన్నారు

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**ముస్తాబాద్ ప్రభాత వార్త**

పోతుగల్ గ్రామములో గ్రామ సర్పంచ్ పెద్దిగారియాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యములో లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు.లబ్ధిదారులైన చెపూరి సందీప్ 51000,తౌటి ఎల్లయ్య 24000,దేశెట్టి వెంకట రాములు22000,నాంపల్లి కల్పన 24000,జంగా లక్షి ్మ నారాయణ32500 రూపాయలు మొత్తం153500 రూపయాల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అనమేనిరాజు,ముస్తాబాద్ మాజీసర్పంచ్ ఓరుగంటి తిరుపతి,ఎన్నారై జిల్లా అధ్యక్షులు తోటథర్మేంధర్, మెరుగుకిరణ్,మామిండ్ల ఆంజనేయులు,యూత్ కాంగ్రెస్ నాయకులు కేసు గాని చంద్రమోళి,అదిశేఖర్,రాయ మల్లు,హరిబాబు,లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 205 దరఖాస్తుల స్వీకరణ

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



ప్రజావాణిలో ప్రజల నుండి 205 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ స్వీకరించారు . ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు . ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాబాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.
.

# గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా పశువైద్యాధికారి డా.బొల్లం ప్రకాష్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**

పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు,జగిత్యాల మండలం రూరల్ అనంతారం గ్రామంలో సోమవారం పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు.మార్చి 10 నుండి ఏప్రిల్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 26వ విడత టీకాల కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా గ్రామంలోని!!38 తెల్ల పశువులకు,148 గేదెలకు!!వెటర్నరీ సిబ్బంది టీకాలు వేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన



జగిత్యాల జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖ అధికారి!!డాక్టర్ బొల్లం ప్రకాష్!!మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గాలికుంటు వ్యాధి ఒక ప్రమాదకరమైన వైరస్ వ్యాధి.ఇది సూక్ష్మజీవుల వల్ల పశువులకు సోకుతుంది.అధిక జ్వరం, నోటిలో పొక్కులు రావడం,నోటి నుండి సొంగ కారటం వంటి లక్షణాలతో పశువులకు మేత మేయలేక తీవ్ర అస్వస్థతకు గురై, ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నందున ప్రతి పాడి రైతు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించి పశుసంపదను కాపాడుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్లెడ ఇన్చార్జి వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ తిరుపతి గౌడ్,పొలాస వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్,లైవ్ స్టాక్ అసిస్టెంట్లు విశాల్,నరేష్, జ్యోతి,ఆఫీస్ సిబ్బంది రాములు,రాజు, గంగయ్య, వెంకటమ్మ, అనితతో పాటు గ్రామ సర్పంచ్ బత్తిని రవీన మహేష్,ఉప సర్పంచ్ సునంద తిరుపతి, గ్రామ పాడి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# భీమేశ్వర ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన

## ప్రత్యేక పూజలు నిర్వహించిన జడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ పొరండ్ల గ్రామంలో వెలసిన శ్రీ భీమేశ్వర ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.ఈ ఆధ్యాత్మిక వేడుకలో జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నాగునూరు లచక్కపేట గ్రామంలోని శివాలయాన్ని సందర్శించి అక్కడ కూడా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.భక్తులకు,గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షుడు అయిల్నేని ఆనంద్ రావు, మాజీ పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,నాయకులు గంగారెడ్డి, మహేష్, సిద్ధం మహేష్, మాజీ సర్పంచ్ సంధ్య శ్రీనివాస్ రెడ్డి,అరె రవి,లింగన్న తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు,మహిళలు పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు భక్తుల రాకతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

# గంజాయి సాగు,విక్రయాల కేసులో ఐదుగురికి ఏడేళ్ల జైలు

## 10,000 రూపాయల జరిమానా

## కీలక తీర్పు వెలువరించిన 1వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి నారాయణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

గంజాయి సాగు చేస్తూ, విక్రయాలకు పాల్పడుతున్న ఐదుగురు నిందితులకు జగిత్యాల కోర్టు కఠిన శిక్ష విధించింది. సాక్ష్యాధారాలను పరిశీలించిన జగిత్యాల 1వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఎస్. నారాయణ, నిందితులందరినీ దోషులుగా నిర్ధారిస్తూ ఒక్కొక్కరికి 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 10,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం షాయిపూర్ గ్రామానికి చెందిన సోయాం రాజు తన పత్తి చేనులో రహస్యంగా గంజాయి సాగు చేసేవాడు .అధిక డబ్బు సంపాదించాలనే ఆశతో సాగు చేసిన గంజాయిని అవసరమైన వారికి ఫోన్ ద్వారా సంప్రదించి స్వయంగా సరఫరా చేసేవాడు. ఈ క్రమంలో ధరూర్‌కు చెందిన పాల రాజ్ కుమార్, బాల నరేష్,కొలుగురి సాయి సృజన్, జగిత్యాలకు చెందిన బొమ్మిడి సాయి చంద్ అనే యువకులు గంజాయికి బానిసై,తరచుగా సోయాం రాజు వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసేవారు.23 డిసెంబర్ 2022న గంజాయి కొనుగోలు నిమిత్తం నిందితులు సోయాం రాజును సంప్రదించగా,ఆయన వారిని నూకపల్లి డబుల్ బెడ్‌రూమ్ ప్రాంతానికి రమ్మని సూచించారు.అదే సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు,అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఈ ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.వారిని తనిఖీ చేయగా సుమారు 1.25 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది.దీంతో పోలీసులు ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి,పకడ్బందీగా దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్‌ను న్యాయస్థానంలో దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఈ కీలక తీర్పును వెలువరించారు. మత్తు పదార్థాల సాగు, విక్రయాలకు పాల్పడితే చట్టం దృష్టిలో కఠిన శిక్షలు తప్పవని ఈ తీర్పు ద్వారా మరోసారి స్పష్టమైంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, గంజాయి వంటి మత్తు పదార్థాల సాగు,సరఫరా, రవాణా,విక్రయం చట్టవిరుద్ధమే కాక సమాజానికి తీవ్రమైన హానిని కలిగిస్తాయని పేర్కొన్నారు .ఇటువంటి నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన మల్యాల ఎస్.ఐ చిరంజీవి,పబ్లిక్ ప్రాసిక్యూటర్ నర్సయ్య, సి.ఎం.ఎస్ ఎస్సై ఎస్. శ్రీకాంత్,కోర్ట్ కానిస్టేబుల్ హరీష్,సి.ఎం.ఎస్ కానిస్టేబుళ్లు రాజు నాయక్, కిరణ్ కుమార్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# గజ్జల కాంతం మీడియాపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలి

## ఎమ్మార్పీఎస్ పక్షాన ఖండిస్తున్నాం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుదుమాల గంగారాం మాదిగ హాజరై మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు గజ్జల కాంతన్న మీడియా సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా ఎలక్ట్రాన్ మీడియా ముందు మాట్లాడుతూ మీడియా మిత్రులను అవహేళన చేసే విధంగా అవమానించే విధంగా మీడియాపై అనుచిత వ్యాఖ్యలు చేయడానికి ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తూ ఉన్నాం ఈ సమాజ హితం కోసం ప్రభుత్వం ప్రజల మధ్య పలు సమస్యలను ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలు అనేకమైనటువంటి ప్రజా పోరాటాలను ప్రభుత్వానికి ప్రజలకు తెలిసే విధంగా ప్రధాన బాధ్యతతో ఎలాంటి పక్షపాతం లేకుండా కుల మత బేధం లేకుండా పేదవర్గాల గొంతుకగా నిస్వార్థంగా పనిచేసే మీడియా వ్యవస్థ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అంటే దిగజారుడు రాజకీయానికి నిదర్శనం మీడియాపై మీరు చేసిన వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా పక్షాన మేము డిమాండ్ చేస్తా ఉన్నాం ప్రింట్ మీడియా ఎలక్ట్రికల్ మీడియా జగిత్యాల జిల్లా కమిటీ మీరు ఏ కార్యక్రమాలు తీసుకున్న ఎమ్మార్పీఎస్ మీకు మద్దతుగా ఉంటుందని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ తిరుపతి జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు మాదిగ తిరుపతి సీనియర్ నాయకులు మదిగం రాజేందర్ మాదిగ.జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి పొడెటి సునీల్ మాదిగ తిరుపతి మాదిగ గజ్జల రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు

# నాకు చదువుకోవాలని ఉంది వేరే పాఠశాలలో అవకాశం ఇవ్వండి

## టీసీ ఇవ్వడం లేదని కలెక్టర్‌కు ఏడో తరగతి విద్యార్థిని ఫిర్యాదు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



తన తల్లి అనారోగ్యం కారణంగా పాఠశాల మారాలనుకున్న ఒక విద్యార్థిని, టీసీ ఇచ్చేందుకు పాఠశాల అధికారులు నిరాకరించడంతో సోమవారం నేరుగా ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించింది.జగిత్యాల జిల్లా కేంద్రంలోని పురాని పేట ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న గిష్మ అనే విద్యార్థిని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించి! ప్రజావాణి! !కార్యక్రమంలో జిల్లా కలెక్టర్!! బి. సత్యప్రసాద్ కు తన గోడు వెళ్లబోసుకుంది.గిష్మ తల్లి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా ఈ నేపథ్యంలో కుటుంబ పరిస్థితుల దృష్ట్యా గిష్మ వేరే పాఠశాలలో చేరాలని భావించింది.అయితే, ప్రస్తుత పాఠశాల అధికారులు తనకు టీసీ ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారని, దీనివల్ల వేరే చోట అడ్మిషన్ దొరకడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తన విద్యాభ్యాసం ఆగిపోకుండా చూడాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. విద్యార్థిని ఫిర్యాదుపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సత్యప్రసాద్,ఈ విషయంపై తక్షణమే విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.ఏ కారణంతో టీసీ ఆపుతున్నారో తెలుసుకుని, విద్యార్థిని చదువుకు ఆటంకం కలగకుండా చూడాలని స్పష్టం చేశారు



# సర్జికల్ బ్లేడ్‌తో వ్యక్తి హత్యాయత్నం

## నిందితుడి అరెస్ట్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని అమృత విలాస్ హోటల్‌లో సహోద్యోగిపైగ్ సర్జికల్ బ్లేడ్‌తో హత్యా యత్నానికి పాల్పడిన నిందితుడిని జగిత్యాల టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ మేరకు జగిత్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ పి. కరుణాకర్ వివరాలను వెల్లడించారు. వివరాలు ఇలా ఉన్నాయిజగిత్యాల టౌన్ బాలాజీ నగర్‌కు చెందిన తుమ్మల లోకేష్ 28, స్థానిక ఆర్డీవో చౌరస్తా సమీపంలోని అమృత విలాస్ హోటల్‌లో చెఫ్‌గా పనిచేస్తున్నాడు. ఇదే హోటల్‌లో గొల్లపల్లి మండలం లోత్తనూర్ గ్రామానికి చెందిన ఒరగంటి వివేక్ 20 మేనేజర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. 2026 మార్చి 28వ తేదీ రాత్రి సమయంలో హోటల్‌లో పని చెప్పే విషయంలో వీరిద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది .ఈ క్రమంలో ఒకరినొకరు దూషించుకోగా,తీవ్ర కోపానికి గురైన వివేక్, లోకేష్‌ను చంపాలనే ఉద్దేశంతో తన వద్ద ఉన్న సర్జికల్ బ్లేడ్‌తో లోకేష్ వీపుపై బలంగా పొడిచాడు.ఈ దాడిలో లోకేష్‌కు తీవ్ర రక్త గాయాలు కాగా బాధితుడు లోకేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఎం.సుప్రియ హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ప్రస్తుతం విజయపురి కాలనీలో నివసిస్తున్న నిందితుడు ఒరగంటి వివేక్‌ను సోమవారం పోలీసులు పట్టుకుని,అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ కరుణాకర్ తెలిపారు.

# రాజకీయంగా ఎదుగుదలకు అడ్డుపడిన వ్యక్తి జీవన్ రెడ్డి

**కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:**

ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జగిత్యాల మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలనుటిపిసిసి ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం ఖండించారు. సోమవారం కరీంనగర్ లోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో కాంగ్రెస్ నాయకులతో పత్రికా విలేకరుల సమావేశం ఆయన నిర్వహించారు.గజ్జల కాంతం మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి ని 40 సంవత్సరంల నుండి కడుపులో పెట్టుకొని చూసుకుంటే కాంగ్రెస్ పార్టీ కి ఆయచేసింది శూన్యమనీ ఆరోపించారు..జగిత్యాలలో పార్టీ శ్రేణులకు కోసం ఏమి చేశావో చెప్పలని,కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఎంత మందిని గెలిపించావో చెప్పాలన్నారుజీవన్ రెడ్డి సొంత పనులు, కుటుంబ సభ్యులకు పార్టీని వాడుకున్నా డని ఆరోపించారు. జగిత్యాల ప్రజలకు జీవన్ రెడ్డి చేసింది సున్నా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎదిగిన బిసి,ఎస్.సి, మైనారిటీలకు అగ్ర కులాల పేద బిడ్డలకు ఏమి న్యాయం చేశావో చెప్పాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పై ఆరోపణలు చేస్తున్నావు ఇది న్యాయమా అని అడిగారు.కాంగ్రెస్ పార్టీతో ఎదిగిపార్టీ పై విమర్శలు చేయడం తగదన్నారు.పార్టీ కోసం త్యాగం చేశావో చెప్పాలన్నారు.ఎమ్మెల్సీగా నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ తో చేతులు కలిపి కాంగ్రెస్ పార్టీని మోసం చేసి 500 కోట్ల రూపాయలు సంపాదించుకున్నాడనీ ఆరోపించారు.ఇంకోసారి సీఎం రేవంత్ రెడ్డి ని విమర్శిస్తే ఊరుకునేలేదని గజ్జెల కాంతం హెచ్చరించారు.



# అల్ఫోర్స్ మహిళా కళాశాలలో వీడ్కోలు వేడుకలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థినుల వీడ్కోలు వేడుకలు "యుగాంత" పేరుతో రాజశ్రీ కన్వెన్షన్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. 202326 బ్యాచ్ విద్యార్థినుల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం,ముఖ్య అతిథులు,అధ్యాపక బృందం పాల్గొని విద్యార్థినులకు దిశానిర్దేశం చేశారు.కరస్పాండెంట్ వి. రవీందర్ రెడ్డి.మాట్లాడుతూ విద్యార్థినులకు కెరీర్, నైపుణ్యాభివృద్ధిపై ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు.కేవలం సర్టిఫికెట్లు పొందడమే లక్ష్యం కాకూడదని, నేటి పోటీ ప్రపంచంలో ప్రాక్టికల్ నైపుణ్యాలు ఉంటేనే రాణించగలమని స్పష్టం చేశారు.మొదటి సంవత్సరం నుండే విద్యార్థులు వర్క్‌షాప్స్‌లో పాల్గొని, ప్లేస్‌మెంట్స్‌కు అవసరమైన శిక్షణ పొందాలని సూచించారు. నైపుణ్యాలు లేని జీవితం కష్టతరమని ప్రతి విద్యార్థి ఒక స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. గోదావరిఖని యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఈ. మనోహర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల కలలను నెరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని గుర్తు చేశారు.ఇప్పుడు కష్టపడక పోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని పేర్కొంటూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపారు.ఉత్సాహభరితంగా సాగిన వేడుకలుఈ వీడ్కోలు సభలో కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.



# ఎల్ 14 ఉపకాల్వకుసాగునీరు నీరు అందించాలని కలెక్టర్ కు వినతి.

**తిమ్మాపూర్ ప్రభాత వార్త :**

మిడ్ మానేరు జలాశయం పరిధి లోని ఎల్ 4 కాల్వ ద్వారా సాగునీరు సరిగా విడుదల చేయకపోవడం వల్ల లి14 కాల్వ పోరండ్ల గ్రామానికి నీటిని విడుదల చేసి ఎండిపోతున్న పొలాలను కాపాడాలని కోరుతూ సీ పీ యం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సుంకరి సంపత్ మాట్లాడుతూ పోరండ్ల గ్రామంలో 14 కాల్వ కింద ఆయకట్టుగా సుమారు రెండు వందల ఎకరాల పంట పొలాలు మొక్కజొన్న పూర్తిగా ఎండిపోయిందని, పంటలకు నీరు అందించాలని గత వారం కలెక్టర్ ని కలిసిన కూడా స్థానిక ఇరిగేషన్ అధికారుల నిరక్ష్యం వల్ల పంటలు



మొత్తం ఎండిపోతున్నాయని అన్నారు. కాల్వ కెపాసిటీ 200 క్యూసెక్కులు ఉన్నప్పటికీ కేవలం 100 క్యూసెక్కులు మాత్రమే విడుదల చేయడం వల్ల చివరి వరకు సరిగా నీరు అందక రైతన్న నష్టపోతుందని అన్నారు. దీనిపైన వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ కలెక్టర్ వెంటనే ఇరిగేషన్ అధికారులు ఈ ఈ, మహమ్మద్ అబ్దుల్ రఫీ లతో మాట్లాడి సోమవారం సాయంత్రం వరకు నీరు విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ఆసోద రాజు, సిర్ర రాజేశం, గడ్డం రాజు ,సింగిరెడ్డి నరసింహారెడ్డి, సింగిరెడ్డి కిషన్ రెడ్డి ,కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి జనార్దన్ రెడ్డి, విజయేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయురాలికి వీడ్కోలు సమావేశం

**మానకొండూర్, ప్రభాతవార్త :**

మండలంలోని వెల్ది గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని ఉపాధ్యాయురాలు మోదుంపల్లి శంకరమ్మ ఉద్యోగ విరమణ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉద్యోగ పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు శంకరమ్మ దంపతులకు మండల విద్యాధికారి దాసి.శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్, బి టి ఎఫ్ రాష్ట్ర నాయకులు, కొమ్ము.రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడి శ్రీనివాస్, పాఠశాల చైర్మన్ కనక లక్ష్మి, ఉపాధ్యాయులచేతుల మీదుగా ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. శంకరమ్మ 39 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు జిల్లాలోని వివిధ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విద్యార్థులకు సేవలందించారన్నారు. ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో గొప్పది అన్నారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలు పలువురిని ఆకట్టుకున్నాయి.



# కమలాపూర్ లో, ఆటో, లారీ డ్రైవర్లకు కంటి పరీక్షలు...

**కమలాపూర్: ప్రభాతవార్త.**

సోమవారం కమలాపూర్ మండలంలోని ఆటో, లారీ డ్రైవర్ల అందరికీ కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్ నందు కమలాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో, డాక్టర్ లచే కంటి పరీక్షలు చేయించారు. అనంతరంరోడ్డు భద్రతకు సంబంధించిన నియమాలు పాటించాలని వివరించడం జరిగిందని సిఐ నవీన్ తెలిపారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి, ప్రమాదాలను నివారించాలన్నారు.డ్రైవర్లు కంటి చెక్ అప్ చేయించుకోవడం, సీట్ బెల్ట్ ధరించడం, హెల్మెట్ ధరించడం, మొబైల్ ఫోన్ ఉపయోగించకపోవడం వంటి నియమాలను పాటించాలి. రోడ్డుపై జాగ్రత్తగా ఉండడం, వాహనాలను సరిగ్గా నిర్వహించడం వంటి నియమాలను పాటించాలి. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత, కాబట్టి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి, ప్రమాదాలను నివారించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై దిలీప్, పోలీస్ సిబ్బంది, ఆటో, లారీ డ్రైవర్లు, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.రోడ్డు భద్రతకు మనం కలిసి పని చేద్దాం. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి, ప్రమాదాలను నివారించవచ్చు.



# కరీంనగర్ వార్త



# బ్లూ బెల్స్ లో యూకేజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ హనుమాన్ నగర్‌లోని బ్లూ బెల్స్ హై స్కూల్‌లో ఆదివారం యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు .పాఠశాల కారెస్పాండెంట్, ప్రిన్సిపాల్ జంగా సునీత మనోహర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.చిన్నారి గ్రాడ్యుయేట్లు పాటలు



పాడారు.జంగా సునీత మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..."పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది ఈ ప్రాథమిక దశలోనే పడుతుందన్నారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో కీలకమన్నారు.చిన్నారులందరికీ వేదికపై గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందజేస్తూ, వారిని ఉన్నత పాఠశాల విద్యా దశలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు,విద్యార్థులను పాల్గొన్నారు.

# రేణికుంట లో పశు వైద్య శిబిరం..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట గ్రామంలో ఆవులు గేదెలకు గాలికుంటూ నివారణ టీకాల కార్యక్రమం వెటర్నరీ డాక్టర్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమ వారము పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ఎలుక ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు వైద్య శిబిరాన్ని గ్రామ రైతులు అందరు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమం లో ఉప సర్పంచ్ ల్యగల వీరారెడ్డి,పశువైద్యసిబ్బంది విజయ్ భాస్కర్, కరుణాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:**

ప్రజావాణి అర్జీలపై విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులపై నిరక్ష్యం వహించవద్దని పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కి వస్తారని, ఫిర్యాదులపై ఆయా శాఖల అధికారులు సానుకూలంగా స్పందించి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.అర్జీలను పెండింగ్లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో 225 ఫిర్యాదులు వినతులు వచ్చాయన్నారు. సంబంధిత అధికారులు పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వృద్ధుల వద్దకే స్వయంగా జిల్లా కలెక్టర్ వెళ్లి వినతి పత్రాలను స్వీకరించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. సమస్యలను ఆలకించి తక్షణం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, ఆర్డీవో కే మహేశ్వర్,డిఆర్డిఓ శ్రీధర్, గృహ నిర్మాణశాఖ పిడి శ్రీనివాసు, అధికారులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పట్టణ అధ్యక్షుడిగా మద్దూరి శంకరయ్య...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:**

తెలంగాణ ఉద్యమకారుల జమ్మికుంట పట్టణ అధ్యక్షుడిగా మద్దూర్ శంకరయ్య ను ఎన్నుకున్నారు.సోమవారం జమ్మికుంట పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎక్కడి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జమ్మికుంట పట్టణ కమిటీని నియమించడం జరిగింది. జమ్మికుంట పట్టణ అధ్యక్షుడుగా మద్దూరి శంకరయ్య, ఉపాధ్యక్షుడిగా రాం రాజబాబు, ప్రధాన కార్యదర్శిగా పాతకాల ఓదెలు, పట్టణ కార్యదర్శిగా ఇల్లందుల శ్రీనివాస్ లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యువజన విభాగం రాష్ట్ర కో ఆర్డినేటర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ ఆదేశాల మేరకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఫౌండర్, రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వంలో గత 9 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అనేక పోరాటాలు చేస్తుందని తెలిపారు.వారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లాల్లో క్షేత్ర స్థాయిలో కమిటీలు కలిగిన ఏకైన సంఘం ఉద్యమకారుల ఫోరం అని తెలిపారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమకారులు ఎనలేని కృషి చేసి తెలంగాణ సమాజాన్ని చైతన్యవంతం చేసి తెలంగాణ సాధన కోసం కీలక భూమిక పోషించారని, వారి జీవితాలను త్యాగం చేశారని తెలిపారు.కానీ గత కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను అవమానించిందని, అత్యంత నిరక్ష్యం చేసిందని తెలిపారు.కేసీఆర్ కి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించేందుకు 10 సంవత్సరాల కాలం సరిపోలేదా అని ప్రశ్నించారు.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించిందని, ఆరు గ్యారంటీల్లో ఉద్యమకారుల అంశాన్ని చేర్చి తెలంగాణ ఉద్యమకారులను గౌరవించిందని అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ ప్రభుత్వం ముందు న్యాయమైన డిమాండ్లను పెట్టిందని అన్నారు. అవి ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు, ఇళ్ల స్థలాలు, 25 వేల పెన్షన్, గుర్తింపు కార్డులు, ఉద్యమా కారులను గుర్తించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఇచ్చిన ఉద్యమకారులకు సంబంధిన మ్యానిఫెస్టో అంశాలను వెంటనే నెరవేర్చాలని, ఉద్యమకారులను ఆదుకోవాలని, తెలంగాణ ఉద్యమకారులు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఆరే రమేష్ రెడ్డి, జమ్మికుంట వర్కింగ్ ప్రెసిడెంట్ పాకాల మల్లారెడ్డి, తిరుపతి, నూతనంగా నియామకమైన టౌన్ అధ్యక్షులు మద్దూరి శంకరయ్య, ఉపాధ్యక్షుడు ర్నా రాజబాబు, ప్రధాన కార్యదర్శి పాతకాల ఓదెలు, కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్, నాయకులు బండారు సమ్మయ్య, రమేష్, దాసరి రామస్వామి, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



# కాలువ నీరు ఇవ్వండి, పంటలు కాపాడండి..

## కమలాపూర్ మండల రైతులు ఆవేదన..

## .ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు వినతిపత్రం అందజేత...

**కమలాపూర్: ప్రభాతవార్త.**

పంట పొలాలు, మక్కా జొన్న పంటలను కాపాడండి, కాలువ నీటిని సరఫరా చేయాలని అంటూ కమలాపూర్ మండలంలోని రైతులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హుజూరాబాద్ కి వినతి పత్రం సమర్పించారు. కమలాపూర్ మండలంలోని కానిపర్తి, కమలాపూర్, గూడూర్, శంభునిపల్లి, దేశరాజుపల్లి, వంగపల్లి, నేరెళ్ల, లక్ష్మీపూర్, పెరిక పల్లె, గ్రామాలకు చెందిన రైతులు కాకతీయ కాలువ ద్వారా వారబందీ పద్ధతిలో ఏప్రిల్ 15 వరకు నీటిని విడుదల చేయాలని కోరుతూ,రైతులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హుజూరాబాద్ కి వినతి పత్రం సమర్పించారు. కాకతీయ కాలువ ద్వారా వారబందీ పద్ధతిలో 80 రోజులు మాత్రమే నీరు అందించడం జరిగింది, కానీ ఈ 80 రోజులలో ఏ పంట కూడా చేతికి రాదు. మొక్కజొన్న, వరి పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ,రైతులు పంటలు పండించడానికి 120 రోజులు కాలపరిమితి కావాలి, కానీ జనవరి 1 నుండి 80 రోజులు మాత్రమే నీరు అందించి ఆపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు.మధ్య మధ్యలో వచ్చిన ఆటంకాల వలన కాలువ నీటిని ఆపివేయడం జరిగినది, ఆ కాల పరిమితికి సంబంధించిన నీటిని కూడా విడుదల చెయ్యలేదని విన్నవించారు. ఇది రైతులకు జరుగుతున్న అన్యాయం అని రైతులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వారిని రైతులు ఏప్రిల్ 15 వరకు కాలువ నీటిని వారబందీ పద్ధతిలో సరఫరా చేయాలని కోరారు. మధ్య మధ్యలో ఆటంకాలు జరిగిన కూడా కాలువ నీటిని ఆపివేయరాదని, రైతుల పంటలను కాపాడి రైతులను ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం రైతుల పక్షాన నిలిచి, వారి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు. రైతుల డిమాండ్లను పరిష్కరించకపోతే, రైతులు ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల రైతులు పాల్గొన్నారు.



# ఉపన్యాస వేదిక కూల్చివేదికపై ....

# కలెక్టర్ కు ఫిర్యాదు.

**వీణ వంక,ప్రభాత వార్త:**

వీణ వంక మండలం కొండపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నీ ఉపన్యాస వేదికను ఇటీవల గ్రామ సర్పంచ్ దాట్ల వీరస్వామి అక్రమ కూల్చివేశాడని ,సోమవారం అగ్రామ మాజీ సర్పంచ్ అరుంధతి గిరిబాబు,మాజీ ఉప సర్పంచ్ ఆర్.రాజకుమార్ గ్రామస్థులు భూమయ్య ,శ్రీనివాస్,రాజులు సోమవారం కలెక్టరేట్ లో నీ ప్రజావాణి లో అతనిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.





# జమ్మికుంట తాసిల్దార్ కార్యాలయంలో ప్రజావాణి...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:**

జమ్మికుంట మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. పలు సమస్యలపై మొత్తం 6 దరఖాస్తులు రాగా 5 దరఖాస్తులు భూమి సమస్యలకు సంబంధించినవి ఉండగా, ఒకటి రేషన్ కార్డు సమస్యకు సంబంధించిన దరఖాస్తులు అధికారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకట్ రెడ్డి , మున్సిపల్ కమీషనర్ ఎండి ఆయాజ్, ఎంపీడీవో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజీని పరిశీలించిన మున్సిపల్ చైర్మెన్..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

వర్షకాలంలో వరదనీటి విషయంలో జమ్మికుంట పట్టణంలో ప్రధాన సమస్యగా ఉండే హౌసింగ్ బోర్డ్ కాలనీ అండర్ డ్రైనేజ్ లో దిగి డ్రైనేజీ వ్యవస్థను మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సోమవారం మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాకాలం వచ్చిదంటే ప్రమాదం ఏర్పడే ప్రాంతాలలో హౌసింగ్ బోర్డు ఉంటుందని, రానున్న వర్షాకాలంలో వరద నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన డ్రైన్ నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ వెంట మున్సిపల్ అధికారులు టిపివో శ్రీదర్,టిపిఎస్ రాజ్ కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# శోభాయాత్రలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

జమ్మికుంట పట్టణ పరిధిలోని మోత్కులగూడెంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో కొలువైన ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తులు



శోభాయాత్ర నిర్వహించగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ శోభాయాత్ర ఎంతో భక్తిశ్రద్ధలతో చేస్తున్నటువంటి హనుమాన్ భక్తులపై వారి యొక్క కుటుంబ సభ్యులపై ఆ హనుమంతుని కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నాని, ఈ శోభాయాత్రలో పాల్గొన్న భక్తులకు, జమ్మికుంట పట్టణ ప్రజలందరిపై శ్రీ భక్తాంజనేయ స్వామి వారి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాన్సిలర్స్ పోనగంటి రాము, కొలుగూరి సురేష్, పొనగంటి విష్ణు, తుర్పాటి శంకర్, నాయకులు పొనగంటి సంపత్, సతీష్, శ్రీ ఆంజనేయ స్వామి భక్తులు పలువురు పాల్గొన్నారు

# డీటీఎఫ్ సదస్సును విజయవంతం చేయండి..

## డిటీఎఫ్ జోన్ అధ్యక్షులు

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జమ్మికుంట జోన్ ఆధ్వర్యంలో ఆకునూరి మురళి కమిషన్ ఇచ్చిన నివేదికపై జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాలలో



నేడు మంగళవారం అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు డిటిఎఫ్ జోన్ అధ్యక్షులు యేబుషి శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సదస్సుకు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి రాజిరెడ్డి, రాష్ట్ర పూర్వాధ్యక్షులు ఎం రఘు శంకర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. జమ్మికుంట, ఇల్లంతకుంట, వీణవంక మండలాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయగలరని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి, జోన్ అధ్యక్షులు ఏబూషి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

# సహకార సంఘాలతో రైతులకు బలమైన భరోసా....

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

రైతుల అభివృద్ధి కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు నిరంతరం కృషి చేస్తూ వారికి బలమైన భరోసాగా నిలుస్తున్నాయని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ అన్నారు. సోమవారం స్థానిక పి.ఏ.సి.ఎస్‌లో 132వ సర్వసభ్య సమావేశం యన్. వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా 01102025 నుంచి 28032026 వరకు జరిగిన ఆదాయం, వ్యయాల వివరాలను సంఘ కార్యదర్శి బూరుగు సంతోష్ సమావేశంలో చదివి వినిపించారు. అనంతరం 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అంచనా బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. పలు ముఖ్య అంశాలపై తీర్మానాలను కూడా ఆమోదించారు. సభలో



పలువురు సభ్యులు మాట్లాడుతూ సుల్తానాబాద్ సొసైటీ వివిధ రంగాల్లో సేవలను విస్తరించి రైతులకు ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచుతూ ఎల్లప్పుడూ సేవలందిస్తోందన్నారు. అదేవిధంగా సూపర్ మార్కెట్, మినరల్ వాటర్ ప్లాంట్ వంటి సేవలను ప్రారంభించి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. త్వరలో పెట్రోల్ పంప్ ప్రారంభించి రైతులకు మరింత చేరువ కానున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉస్తేము గణేష్, కౌన్సిలర్లు గాజుల రాజమల్లయ్య, కందునూరి సమత, గరిగే శోభారాణి, వర ప్రదీప్, చింతల రాజు, తొర్రికొండ ప్రభాకర్, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ, గాదాసు మంజుల, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లక్ష్మీనారాయణ, బావు రాజేందర్, మాజీ పాలకవర్గ సభ్యులు, మాజీ సర్పంచులు, సంఘ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. నూతన మున్సిపల్ పాలకవర్గానికి సన్మానంసర్వసభ్య సమావేశానికి విచ్చేసిన నూతన మున్సిపల్ పాలకవర్గాన్ని పి.ఏ.సి.ఎస్ కార్యదర్శి బూరుగు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# లారీ యజమానులపై క్యూఆర్ టేపుల అదనపు భారం మోపొద్దు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

లారీ యజమానులపై క్యూఆర్ టేపుల అదనపు భారం మోపొద్దని లారీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బారీ సోమవారం పెద్దపల్లిలో డిమాండ్ చేశారు. రవాణా వాహనాలకు తప్పనిసరి చేసిన క్యూఆర్ రిఫ్లెక్టివ్ టేపుల నిబంధనను ఉపసంహరించుకోవాలని, పెరిగిన ఫిట్నెస్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బారీ, రామగుండం ఏరియా లైన్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రవాణా రంగాన్ని నమ్ముకుని వేల కుటుంబాలు జీవిస్తున్నాయని, ఫిబ్రవరి 20 నుండి క్యూఆర్ కోడ్ కలిగిన రిఫ్లెక్టివ్ టేపులను,



రేర్ మార్కింగ్ ప్లేట్లను తప్పనిసరి చేయడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇప్పటికే డీజిల్ ధరల పెరుగుదల, విడిభాగాల ఖర్చులు, త్రైమాసిక పన్నులు, టోల్ ఛార్జీలు, పెరిగిన వాహన ఫిట్నెస్ ఛార్జీల భారంతో యజమానులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ కొత్త నిబంధన అదనపు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధానం అమలులో అనేక సాంకేతిక, ఆర్థిక ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ నిబంధనను తక్షణమే నిలిపివేయాలని కోరారు. రాస్తారోకో చేస్తున్న లారీ యజమానులతో ట్రాఫిక్ సీఐ అనిల్, పెద్దపల్లి ఎసఐ మల్లేష్ మాట్లాడి నిరసనను విరమింపజేశారు. అనంతరం లారీ యజమానులు పెద్దపల్లి ఎంవిఐ స్వప్న, ఏఎమ్‌విఐ వంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిఎం అసోసియేషన్ అధ్యక్షులు ఆరిఫ్ అలీ, సెక్రటరీ బాలాజీ, ఖాజోద్దీన్, బసంత్ నగర్ అధ్యక్షులు సదానందం, ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నరసయ్య, మల్లేష్, గోదావరిఖని అసోసియేషన్ అధ్యక్షులు సత్తయ్య, సుల్తానాబాద్ అధ్యక్షులు ఐలయ్య, ప్రధాన కార్యదర్శి సతీష్, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ధర్మారం అధ్యక్షులు మురళి పాల్గొన్నారు.

## రోడ్ సేఫ్టీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రోడ్ సేఫ్టీ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని రామగుండం ట్రాఫిక్ ఏసీపీ చెల్పూరి శ్రీనివాస్, పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్ కుమార్ అన్నారు. పెద్దపల్లిలోని ఆర్టీవో కార్యాలయం వద్ద అరైవ్ అలైవ్‌లో భాగంగా లారీ డ్రైవర్లకు, వ్యాన్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ ఏసీపీ చెల్పూరి శ్రీనివాస్, సీఐ అనిల్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు రహదారి నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. డ్రైవర్లు అతివేగం, అజాగ్రత్తను వీడి సురక్షిత ప్రయాణానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రాజు వర్ధన్, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు.

స్షుల్తానాబాద్, ప్రభాతవార్త:

సమాజంలో ఎన్నో వృత్తులు ఉన్నప్పటికీ ఒక తరాన్ని తీర్చిదిద్దే శక్తి ఉపాధ్యాయులకే ఉందని, వారు నిజమైన సమాజ నిర్మాతలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. సోమవారం పూసాల ఎం.పి.పి.ఎస్ పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయురాలు మిరియాల సుజాత ప్రకాష్ రావు పదవీ విరమణ మహోత్సవానికి హాజరయ్యారు. సుజాత తన సుదీర్ఘ సేవా కాలంలో చివరి రోజు వరకు అదే నిబద్ధతతో విధులు నిర్వర్తించడం అభినందనీయమన్నారు. ఆమె పాటించిన సమయపాలన, క్రమశిక్షణతో కూడిన బోధన విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేసిందని కొనియాడారు. పాఠశాల అభివృద్ధి కోసం ఆమె చూపిన కృషి ప్రతి ఉపాధ్యాయునికి ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. ఈ వీడ్కోలు సభలో ప్రజాప్రతినిధులు సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ, అబ్బయ్య గౌడ్, ఎం.ఈ.ఓ రాజయ్య, టిఆర్ టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, కాంప్లెక్స్ హెచ్ఎం కవిత, రత్నాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, టి ఆర్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు గుర్రం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే సురక్షితం



ఎన్టీపీసీ, ప్రభాతవార్త:

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని రామగుండం ట్రాఫిక్ సి.ఐ రాజేశ్వర్ రావు కోరారు. సోమవారం ఎన్టీపీసీ ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్డు వద్ద అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రయాణాల్లో అజాగ్రత్త నిండు ప్రాణాలను బలితీసుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్టు పెట్టుకోవడం కేవలం చట్టం కోసం కాదని, అది మన రక్షణ కోసమని గుర్తుచేశారు. ఎస్.ఐ హరి శేఖర్ మాట్లాడుతూ, మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, అతివేగం ప్రమాదకరమని సూచించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐ హరి శేఖర్, కానిస్టేబుల్స్, వాహనదారులు తది తరులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## బాలికల ఆరోగ్య రక్షణ కోసం గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకా వేయించాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



బాలికల ఆరోగ్య రక్షణ కోసం గర్భాశయ క్యాన్సర్ నివారణ టీకా వేయించాలని సర్పంచ్ సోమకుమార్ పిలుపునిచ్చారు. సోమవారం రాగినేడు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహిళల ప్రాణాపాయ వ్యాధి అయిన గర్భాశయ క్యాన్సర్ నివారణకు ఇచ్చే గార్డాసిల్ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సోమకుమార్ రిబ్బన్ కట్ చేసి వ్యాక్సిన్ బాక్స్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సోమకుమార్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా అందుతున్న ఈ వైద్య సేవలను గ్రామస్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా 9 నుండి 14 ఏళ్ల లోపు బాలికలకు ఈ టీకా వేయించడం వల్ల భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ముప్పును సమర్థవంతంగా అడ్డుకోవచ్చని తెలిపారు. ఆడబిడ్డల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు బాధ్యతగా ఈ టీకాలు వేయించాలని సూచించారు. డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్పీవీ) నుండి రక్షణ కల్పించే ఈ గార్డాసిల్ వ్యాక్సిన్ అత్యంత సురక్షితమైనదని వివరించారు. అనంతరం వైద్య సిబ్బంది సమక్షంలో అర్హులైన బాలికలకు తొలి డోసులను అందజేశారు.

## కాసులపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

కాసులపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, గ్రామ ప్రజల అవసరాల కోసం గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని సర్పంచ్ గద్దల రాజశేఖర్ అన్నారు. సోమవారం పెద్దపల్లి మండలంలోని కాసులపల్లి గ్రామంలో ఈజీఎస్ నుంచి 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ గ్రామస్తుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామంలోని ప్రతి వీధిలో రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నాణ్యత తో కూడిన రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామగుండం కార్పొరేషన్ బీఎస్పీ అధ్యక్షుడిగా ఎల్లా స్వామి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రామగుండం కార్పొరేషన్ బీఎస్పీ అధ్యక్షుడిగా జనగామ ఎల్లా స్వామిని నియమిస్తున్నట్లు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజ నరసయ్య ప్రకటించారు. సోమవారం పెద్దపల్లిలో నిర్వహించిన పెద్దపల్లి పార్లమెంటరీ స్థాయి సమీక్ష సమావేశంలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నారు. 6వ డివిజన్ జనగామకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లా స్వామిని అధ్యక్షుడిగా, గంగా నగర్ 5వ డివిజన్‌కు చెందిన లేతకారి శ్యామ్ బుచ్చయ్యను ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎల్లా స్వామి, లేతకారి శ్యామ్ మాట్లాడుతూ పార్టీ పెద్దలు అప్పగించిన బాధ్యతలను గౌరవిస్తూ అన్ని వేళలా పార్టీకి తోడుగా నడుస్తామని తెలిపారు. పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. తమ నియామకానికి సహకరించిన తెలంగాణ బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ చంద్రశేఖర్ ముదిరాజ్, పెద్దపల్లి పార్లమెంటరీ కన్వీనర్ వరికిల్ల మల్లేష్, జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ కన్వీనర్ జనగామ లింగయ్యకు ధన్యవాదాలు తెలిపారు.

# కౌశిక్ రెడ్డి తీరు అసభ్యకరం

## మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్

చొప్పదండి ప్రభాతవార్త:



శాసనసభ వేదికగా సీనియర్ దళిత నాయకుడు, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు అసభ్యకరమని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితుల పట్ల కౌశిక్ రెడ్డి ప్రదర్శిస్తున్న వివక్ష రాజకీయాలు మంచి పద్ధతి కాదని మహేష్ పేర్కొన్నారు.కడియం శ్రీహరి సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎన్నో కీలక పదవులు చేపట్టిన వ్యక్తి అని, అలాంటి వ్యక్తి పట్ల అసెంబ్లీ సాక్షి గా కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు అసభ్యకరంగా ఉందన్నారు. దళితులపై దుర్భాషలాడడం ఆయనకు ఇదేమీ కొత్త కాదు , గతం లోనూ అనేకసార్లు ఇలాగే అహంకారపూరితంగా వ్యవహరించారని విమర్శించారు. కడియం శ్రీహరి పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని , కౌశిక్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని మహేష్ డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పని పక్షంలో కౌశిక్ రెడ్డి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# మున్సిపల్ కమిషనర్‌పై ప్రజావాణిలో ఫిర్యాదు

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బందిని స్వంత పనులకు వినియోగిస్తున్నారని ఆరోపిస్తూ బిజెపి నేత తాడూరి శివకృష్ణ ప్రజావాణిలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం సమర్పించిన వినతిపత్రంలో మున్సిపల్ పరిధిలో ప్రజా పనులకు వినియోగించాల్సిన సిబ్బందిని వ్యక్తిగత అవసరాలకు ఉపయోగించడం వల్ల పట్టణంలో పారిశుద్ధ్య పనులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు మరియు ఇతర సిబ్బందిని కమిషనర్ వ్యక్తిగత పనుల కోసం తరచూగా పంపుతున్నారని, దాంతో చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రపరిచే పనులు సక్రమంగా జరగడం లేదని తెలిపారు. సిబ్బంది కొరత కారణంగా పట్టణంలోని పలు కాలనీల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ వాహనాలు, ట్రాక్టర్, ఆటోలను కూడా ప్రజా పనుల కంటే ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల పారిశుద్ధ్య నిర్వహణలో తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని, ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోందని తెలిపారు.ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి మున్సిపల్ కమిషనర్‌పై తగు చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ సిబ్బందిని ప్రజా సేవలకు మాత్రమే వినియోగించేలా ఆదేశాలు ఇవ్వాలని బిజెపి నేత తాడూరి శివకృష్ణ జిల్లా జాయింట్ కలెక్టర్ అశ్విని తనాజీ ని కోరారు ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ను వివరణ కోరగా తాను ఎవరిని సొంత పనులకు వినియోగించుకోలేదని ప్రభుత్వ ఆదేశాల ప్రకారమే అందరూ విధులను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు

# పురపాలక సంఘం బడ్జెట్ ప్రత్యేక సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని పౌరపాలక సంఘంలో 2026!!!2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు పురపాలక సంఘం కమిషనర్ తోడేటి మనోహర్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించగా పాలకవర్గ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ను ప్రవేశపెట్టారు ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ కౌన్సిలర్లు కొట్టె సునీత అశోక్ చిల్ల అర్చన శ్రావణ్ కుమార్ కణమల్ల రాజశేఖర్ వడ్లూరి అనూష శ్యామ్ కుమార్ ఒలుగొత్తుల సురేష్ కొత్త సుమలత గంగారెడ్డి రాజన్నల రాజు గుర్రం రాజేందర్‌రెడ్డి గుర్రం సుజిత్ రెడ్డి పిట్టల వెంకటేష్ ముద్దం రాజేశ్వరి తిరుపతి గౌడ్ జిట్ట కుమార్ మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ శానిటరీ ఇన్స్పెక్టర్ అంజయ్య పలువురు పురపాలక సంఘం సిబ్బంది పాల్గొన్నారు



# హనుమాన్ జయంతి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

మల్యాల/ ప్రభాతవార్త



ఉత్తర తెలంగాణలోనే ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో ఏప్రిల్ 1 నుండి 3 వరకు జరిగే చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లను సోమవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లు పరిశీలించారు, జయంతికి పెద్ద సంఖ్యలో దీక్షపరులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మాల విరమణ చేసుకుంటారని ఈ సందర్భంగా ఆలయానికి లక్షల్లో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు, భక్తులకు ఎండ ఇబ్బంది లేకుండా చలువ పందిళ్ళు, తాగునీరు, ఏర్పాట్లు చేయాలన్నారు, ముఖ్యంగా పారిశుధ్యం లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నిరంతర విద్యుత్ సరఫరా కు చర్యలు తీసుకోవాలని, వైద్య శిబిరాలు , ప్రసాద కౌంటర్లు, సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు అధికారులు సమన్వయంతో జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు, అంతేకాకుండా రద్దీ ఎక్కువగా ఉంటుందన సులభంగా స్వామివారి దర్శనం, మాల విరమణ, కేశఖండ కేంద్రాలకు సాఫీగా వెళ్లేందుకు వీలుగా భార్య చేసి పోలీసులు భక్తులకు ఇక్కట్లు లేకుండా ప్రత్యేక బందోబస్తు చేపట్టాలని అన్నారు, వివిధ శాఖల అధికారులు కొండగట్టు జయంతి ఉత్సవాలకు విధులు కేటాయించినందున నిరక్ష్యం చేయకుండా అన్ని శాఖలు సిబ్బంది సమన్వయంతో చిన్న జయంతి ఉత్సవాలను వైభవంగా జరుపుకోవాలని అన్నారు,

# క్యాన్సర్ సోకకుండా అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజగోపాల్

చొప్పదండి ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ క్యాన్సర్ వ్యాధి లోకకుండా అప్రమత్తంగా ఉండి ఆహార అలవాట్ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ రాజగోపాల్ అన్నారు ఈ మేరకు సోమవారం గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం హెచ్ పి వి వ్యాక్సిన్ను ప్రారంభించి మాట్లాడారు జిల్లాలో 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వయసు గల అమ్మాయిలకు ఉచితంగా హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరినారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణ కోసం ప్రైవేట్ మార్కెట్ నందు ఎంతో దర గల ఈ వ్యాక్సిన్ను ప్రభుత్వం ఉచితంగా ప్రస్తుతము 14 సంవత్సరంల నుండి 15 సంవత్సరంల వయసు గల అమ్మాయిలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు, తల్లిదండ్రులందరూ అనుమతి పత్రం ఇస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలలో ఈ టీకా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, తల్లిదండ్రులు వినియోగించుకోవాలి అని కోరినారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన , డాక్టర్ రమణారావు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటస్వామి సూపర్వైజర్, జి శ్రీదేవి ,జాకీర్ హుస్సేన్ పర్యవేక్షకులు ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాంసం విక్రయాలు బందు

చొప్పదండి ప్రభాతవార్త:

మహవీర్ జయంతి సందర్భంగా చొప్పదండి పట్టణంలో మాంసం విక్రయదారులు బందు పాటించాలని మున్సిపల్ కమిషనర్ తోడేటి డేవిడ్ తెలిపారు ఈ మేరకు మాంసం విక్రదారులకు నోటీసులను జారీ చేశారు కోళ్ల మేకలు గొర్రెలు గొడ్డు మాంసాలను విక్రయించరాదని తెలిపారు

# చొప్పదండి వార్త



# ఓబులాపూర్ లో పౌర హక్కుల దినోత్సవం

మల్యాల/ ప్రభాతవార్త




మల్యాల మండలంలోని ఓబులాపూర్ గ్రామపంచాయతీలో సోమవారం రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల వారిపై అంటరానితనం నిర్మూలన మరియు నివారణ నిరోధక చట్టంపై అవగాహన కల్పించారు, కార్యక్రమంలో సర్పంచ్ గ్యాదం కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాణి, పంచాయతీ కార్యదర్శి తేజస్విని, గ్రామ పంచాయతీ అధికారి నర్మద, తో పాటు గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం అధ్యక్షులు, పలువు రు సభ్యులు పాల్గొన్నారు,

# మాదకద్రవ్యాల కేసులో 5 గురికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష

మల్యాల/ప్రభాతవార్త

మల్యాల పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 డిసెంబర్ 23న నూక పల్లి అర్బన్ కాలనీలో గంజాయిని అక్రమంగా సరఫరా చేస్తున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసిన కేసులో సోమవారం జగిత్యాల అదనపు జిల్లా సెషన్స్ కోర్టు జడ్జి నిందితులకు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తో పాటు ఒక్కొక్కరికి పదివేల జరిమానా విధించినట్లు మల్యాల పోలీసులు తెలిపారు, ఈ కేసులో ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం షాంపూర్ కు చెందిన సోయం రాజు (60) ధరూరు గ్రామానికి చెందిన పాల రాజ్ కుమార్(22) బొమ్మిడి సాయి చందు (22) జగిత్యాల కి చెంది న బాలే నరేష్ (20) కొలనూరి సాయి సృజన్ (21)ల పై అప్పటి ఎస్సై చిరంజీవి నమోదు చేసిన కేసు లో సాక్షాలు రుజువు కావడంతో కోర్టు పరిశీలించిన అనంతరం తీర్పు ఇచ్చినట్లు మల్యాల ఎస్ఐ పేర్కొన్నారు

# కొండగట్టు అంజన్న హుండీ ఆదాయం రూ.74,74 174

మల్యాల /ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలోని 13 హుండీలలో గత 38 రోజులుగా వచ్చిన ఆదాయాన్ని సోమవారం లెక్కించారు, ఈ సందర్భంగా నగదు రూ, 74,74,174 ఆదాయం సమ కూ రినట్లు ఆలయ అధికారులు తెలిపారు, కాగా వివిధ హుండీలలో భక్తులు కానుకగా వేసిన మిశ్రమ వెండి, బంగారం ను బ్యాగ్ లో సీల్ చేసి తిరిగి అదే హుండీలలో భద్రపరిచినట్లు తెలిపారు, ఆలయ ఏఓ హరిహరనాథ్, ప్రధాన అర్చకులు రఘు, స్థానాచార్యులు కపిందర్, అలయ పరిశీలకులు ధర్మేందర్, అశోక్ , అవుట్ పోస్ట్ ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్ తోపాటు శ్రీ లలిత సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు,



# రాజన్న గోశాల లో కోడెల మృతి

**వేములవాడ టౌన్ ప్రభాతవార్త:**

దక్షి ణ కాశీగా పిలువబడే వేములవాడ రాజన్న ఆలయ గోశాలలో మరోసారి కోడెలు మృతి చెందాయి. రాజన్న ఆలయంలో భక్తులు మొక్కుగా సమర్పించే కోడెలు దేవస్థానానికి ముఖ్య ఆదాయ వనరుగా ఉండగా వాటి వరుస మృతులు ఆందోళనకు గురి చేస్తున్నాయి.గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంతో గోశాలలో అదనపు సిబ్బంది నియామకం, మెరుగైన సౌకర్యాలు కల్పించామని అధికారులు ప్రకటించారు. అయితే ఆ హామీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయని తాజాగా జరిగిన ఘటనతో స్పష్టమవుతోందని భక్తులు మండిపడుతున్నారు.ఈ అంశంపై బీజేపీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవస్థానంలో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కోడెల సంరక్షణలో అధికారుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాజన్న స్వామివారికి అంకితంగా భక్తులు సమర్పించే కోడెలు ఇలా మృత్యువాత పడటం అత్యంత బాధాకరం. ఇది కేవలం నిర్లక్ష ్యం కాదు, భక్తుల విశ్వాసంపై దెబ్బ" అని అన్నారు.ఈ ఘటనపై వెంటనే సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్ చేసింది. గోశాల నిర్వహణలో పారదర్శకత తీసుకురావాలని, కోడెల సంరక్షణకు శాశ్వత పరిష్కారం చూపాలని కూడా కోరింది.ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు హెచ్చరించారు



# రాజన్న ఆలయ పరిసరాలలో పాముల కలకలం

**ఆలయ అభివృద్ధి పనులలో భాగంగా భారీగా బయటపడుతున్న నాగుపాములు**

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త**

;ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న ఆలయ పరిసరాలలో తరచు నాగు పాములు కలకలం రేపుతున్నాయి. రాజన్న ఆలయంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఆలయం వద్ద 7 అడుగుల నాగు పాము ప్రత్యక్షమైంది. స్నేక్ స్నాచర్ జగదీష్ కు సమాచారం ఇవ్వడంతో అక్కడినికి చేరు కొని 7 అడుగుల నాగు పామును పట్టుకొని మైదాన ప్రాంతంలో వదిలి పెట్టాడు.ఆలయ అభివృద్ధి పనులు జరుగుతున్న క్రమంలో ప్రతి రెండు మూడు రోజులకు ఒకసారి నాగుపాములు ఆలయ పరిసర ప్రాంతాల్లో కనపడడంతో అభివృద్ధి పనులు చేస్తున్న కార్మికులు,ఆలయ అర్చకులు ఆందోళన చెందుతున్నారు. 7 అడుగులు గల నాగుపాము ప్రత్యక్షం కావడంతో అక్కడ పనులు నిర్వహిస్తున్న కార్మికులతో పాటు విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆందోళనకు గురయ్యారు. వెంటనే పాములు పట్టే జగదీష్ కు ఆలయ అధికారులు సమాచారం



ఇవ్వడంతో ఆయన నాగుపామును పట్టుకొని సుదూర ప్రాంతంలోని విడిచిపెట్టాడు అయితే ఎండాకాలం కావడంతో నాగుపాము కు నీ క్యాచర్ జగదీష్ దప్పిక తీర్చాడు. గతంలోను గోదాంలో నాగుపాములు కనిపించడంతో ఆలయ ఉద్యోగులు, ఎస్పీఎఫ్ సిబ్బంది తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ధర్మశాల ప్రాంతాల్లో కూడా తరచూ నాగుపాములు కనిపిస్తున్నాయని సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పలుమార్లు పాములు బయటపడటంతో ఆలయంలో పని చేయాలంటేనే ఉద్యోగులు భయపడుతున్నారు. ఏ క్షణంలో ఎక్కడ పాము కనిపిస్తుందో తెలియడం లేదు అంటూ సిబ్బంది వణికిపోతున్నారు

# గుంతల రోడ్డుకు మరమ్మత్తులు

**రూ. 5 లక్షలతో మొరం పనులు**

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:**



మండలంలోని సుద్దాల, రామన్నపేట గ్రామాల మధ్యలోని రోడ్డు గుంతలమయంగా మారడ తో సర్పంచ్ కుంటెల్లి నాగరాజు మరమ్మత్తు పనులను చేపట్టారు. ఎంఎన్ఆర్జీఎస్క్రింద రూ.5లక్షలు మంజూరు కాగా గ్రామస్తులతో కలిసి పనులను ప్రారం భించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల మధ్యలో రోడ్డంతా గుంతలు ఏర్పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందన్నారు. దీంతో ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకోని వెంటనే ట్రాక్టర్లతో మొరం పోయించి చదును నిర్వహించినట్లు తెలిపారు. నిధుల మంజూరు కి కృషి చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ ఉపసర్పంచ్ సాయికిరణ్, మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు నీరటి సంజీవ్,వార్డు సభ్యులు బుర్ర రమేష్, కనక సిద్ధిరాములు, విజయ్ నాయకులు కచ్చకాయల మహేష్, సుంకరి రెడ్డి,భూమేష్ గౌడ్, సురేష్, ప్రదీప్, రాజయ్య, తదితరులు ఉన్నారు

# సెస్ డైరెక్టర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మార్కెఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రానికి చెందిన సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం తండ్రి చిన్న గంగారాం అనారోగ్యంతో మరణించగా బీఆర్ఎస్నాయకులతో కలిసి మాజీ మార్కెఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి సోమవారం సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాంను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గవివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు ఉప్పులూటి గణేష్, పూదరి శ్రీనివాస్, మల్లయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచులను ముందస్తు అరెస్టు

**రుద్రంగి ప్రభాత వార్త :**

రుద్రంగి మండలంలోని మాజీ సర్పంచులను పోలీసులు సోమవారం మందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. మాజీ సర్పంచులుతమ పదివీ కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులు విడుదల చేయాలనే డిమాండ్ అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో మాజీసర్పంచులను మందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని మాజీ సర్పంచ్లు తెలిపారు. బడితండాకు చెందిన అభివృద్ధి పనుల్లో 9 సంవత్సరాల నుండిదాదాపు 9 లక్షల రూపాయల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ గంగారాజు, మాజీసర్పంచ్ గుగులోత్ గజన్లతో పాటు తదితరులు ఉన్నారు.



# కాలువ నీటిని అడ్డుకుంటున్న గుర్తు తెలియని వ్యక్తులు

**చందుర్తి మార్చి 30 ప్రభాతవార్త**

చందుర్తి మండల కేంద్రంలోని 450 ట్యాంక్ నుండి ధర్మసాగర్ చెరువులోకి కాలువ ద్వారా వెళ్లే నీటిని కొందరు వ్యక్తులు కాలువలో తుంగ గడ్డి, బండరాళ్లు నీటికి అడ్డంగా వేసి అడ్డుకోవడంతో చందుర్తి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రిజర్వాయర్ నుండి కాలువ ద్వారా ఓ వైపుకు చందుర్తి ధర్మసాగర్ చెరువులోకి, మరో వైపున మల్యాల గ్రామానికి సాగు నీరు విడుదల చేశారు. ఇటీవల మల్యాల వైపు కాలువలోకి నీరు వెళ్లేలా కొందరు గుర్తు తెలియని వ్యక్తులు చందుర్తి కాలువ వైపు నీరు వెళ్లకుండా కాలువలో అడ్డంగా తుంగ గడ్డి, బండరాళ్లను వేయడంతో ధర్మసాగర్ చెరువు వైపు వెళ్లే నీరు నిలిచిపోయింది. దీంతో రైతులు పంటలకు నీరందక ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో కూడా మల్యాల చెందిన కొందరు వ్యక్తులు నీటిని అడ్డుకున్నారని చందుర్తి రైతులు వాపోయారు. ప్రతి సంవత్సరం కాలువకు అడ్డుగా చెత్త, బండరాళ్లు వేస్తూ నీటి సరఫరాకు కలిగిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం రాత్రి కాలువకు అడ్డంగా బండరాళ్లు, చెత్త వేయగా చందుర్తి గ్రామానికి చెందిన రైతు తొలగించారు. గతంలో నీటి విషయంలో గొడవలు తలెత్తడంతో చందుర్తి గ్రామ రైతులు వంతులా వారీగా కాలువ వద్ద కాపలా ఉండి, నీటిని పొలాలకు నీరు అందించారు. గతంలో ఇరు గ్రామాల రైతులు పరస్పర దాడులు చేసుకునే స్థాయికి వివాదం తలెత్తింది. అధికారులు కాలువను పరిశీలించి నీటికి సరఫరాకు అంతరాయం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



వేములవాడ వార్త

# ఎన్గల్ గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

**చందుర్తి ప్రభాతవార్త**

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో సోమవారం పౌర హక్కుల దినోత్స వం( సివిల్ రైట్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేందర్ కుల వివక్షతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు, గ్రామాల్లో కుల వివక్షత చూపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, గ్రామాల్లో అంటరానితనం, కుల బహిష్కరణ జరుగుతే అధికారులకు సమాచారం అందించాలన్నారు, ఈ సందర్భంగా అంటరానితనంకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జలంధర్ , పంచాయతీ కార్యదర్శి మారుతి,జిపిఒ మాధవి, హెడ్ కానిస్టేబుల్ గంగారం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజయేందర్ నాయకులు లాండే తిరుపతి, మనోహర్ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# స్వచ్ఛమైన నీటితోనే వ్యాధులు దూరం

**చందుర్తి ప్రభాతవార్త**



స్వచ్ఛమైన శుద్ధ జలం సేవిస్తే వ్యాధులు సోకకుండా ఉంటుందని గ్రామ సర్పంచి బొడిగే లావణ్య అనిల్ మండల విద్యాధికారి వినయ్ కుమార్ లు అన్నారు,చందుర్తి సనుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇదే గ్రామానికి చెందిన వ్యాపారవేత్త రామిని సాయి, ఉపాధ్యాయులు కలిసి 25వేల రూపాయలతో ఏర్పాటుచేసిన శుద్ధ జల కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని శుద్ధ జల కేంద్రాన్ని నెలకొల్పడం అభినందనీయమన్నారు, శుద్ధ జల కేంద్రం ఏర్పాటుకు ముందుకు వచ్చిన రామిని సాయిని అభినందించారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, కట్కూరి ముఖేష్ నాయకులు జవ్వాజి నాగరాజు,బూర్ల రెడ్డి, మల్లారెడ్డి, బొల్లిపెల్లి మధు, సతీష్, మొకేనపల్లి స్వామి ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుపేద యువతి వివాహానికి దాతల సహకారం

**రుద్రంగి ప్రభాత వార్త**

:రుద్రంగి మండలం గైదిగుట్ట తండా కు చెందిన నిరుపేద యువతి వివాహానికి గ్రామస్తులు ఆర్థిక సహకారం చేసివివాహం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కిషన్ మాట్లాడుతూ..రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబమైన జటోత్ ఉమ్లా,ఆర్నా దంపతులు తమ కూతురు రాజ్జి వివాహం చేయడానికి స్థోమత లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ చెందిన తండా, రూపుల నాయక్ గ్రామాల సర్పంచులు పది వేల రూపాయలు,ఆర్థిక సహాయం చేయగా రమేష్ యువసేనా వారు అన్నదానం ఏర్పాటు చేశారు.రాజు యువజన సభ్యులు ఇతర ఖర్చులు భరించుకొని వివాహ కార్యక్రమాన్ని పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. నిరుపేద యువతి వివాహానికి సకహరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# సర్పంచ్ ల ముందస్తు అరెస్ట్ శోచనీయం

**చందుర్తి మార్చి30: ప్రభాతవార్త**

సర్పంచుల ముందస్తు అరెస్టు శోచనీయమని రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ సర్పంచుల ఫోరం జిల్లా నాయకులు, రామన్నపేట మాజీ సర్పంచ్ దుమ్మ అంజయ్య అన్నారు. చందుర్తి మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అసెంబ్లీకి తరలి వెళ్తున్నాడని ముందస్తుగా సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చెల్లించాలని గత కొన్ని నెలలుగా సర్పంచుల జేఏసీ రాష్ట్ర కమిటీ చేస్తున్న నిరసనలకు సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తన మొండి వైఖరి ప్రదర్శిస్తూ అసెంబ్లీ సమావేశాలను అడ్డుకుంటారని, అరెస్ట్ చేయడం శోచనియమన్నారు.

# పేదల బియ్యాన్ని తన్నుకు పోతున్న అక్రమార్కులు

## మంథని లో యదేచ్ఛగా రేషన్ బియ్యం అక్రమ రవాణా పట్టించుకోని అధికారులు

మంథని ప్రభాతవార్త:

పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యం అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ జేవులు నింపుకుంటున్నారు రేషన్ డీలర్లను అడ్డుకట్ట వేసే అధికారం లేకుండా పోయారు. మంథని పట్టణంలోని రేషన్ డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ యదేచ్ఛగా పేదలకు అందించాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. పట్టణంలోని కొంతమంది డీలర్లు తమకున్న రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుని తమకు ఎవరు అడ్డు వస్తారు తమను ఎవరు ఏం చేస్తారు అనే ధీమాతో రేషన్ బియ్యాన్ని పేదలకు అందించకుండా పక్కదారి పట్టిస్తున్నారు. ఇటీవల పట్టణం లోని పద్మశాలి వీధిలో పేదలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం దాదాపు 5క్వింటాల వరకు అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నా రు. ఈ దందా ప్రతిరోజు కొనసాగుతున్నాను పోలీసులు తనిఖీ చేసిన ప్రతిసారి బియ్యం తరలించేవి దొరకటం విశేషం. పట్టణంలోని రేషన్ దుకాణాల పైన సరైన నిఘా లేకపోవడంతో వారు ఇష్టానుసారం పేదలకు ఇవ్వాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. రేషన్ బియ్యం విక్రయించే సమయంలో అధికారులు నుండి పర్యవేక్షణ చేయాలనీ పలువురు కోరుతున్నారు. ఇదిలా ఉండగా రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న విషయం



సంబంధిత అధికారులకు తెలిసిన వారు పట్టించు కోకపోవడం విచారకరం. పట్టణంలోని కొంతమంది రేషన్ డీలర్లు ఇతర డీలర్లను బెదిరించి వారి వద్దకు వచ్చే లబ్ధిదారులను తమ షాపులకు వచ్చే విధంగా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మంథని పట్టణంలో రాజకీయ అండతో రేషన్ షాపులు నడిపిస్తున్న వారి రేషన్ దుకాణాల పైన విచారణ జరిపి రికార్డులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా లబ్ధిదారులకే అందే విధంగా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# అధికారికంగా మంథని ప్రముఖుల జయంతి వర్ధంతి వేడుకలు చేస్తాం

## మున్సిపల్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

మంథని ప్రభాతవార్త ;

వివిధ రంగాల్లో ప్రతిభ చూపి మంథనికి గర్వకారణమైన ప్రముఖుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను మున్సిపల్ పక్షాన అధికారికంగా నిర్వహించే విషయంలో కౌన్సిల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంథని మున్సిపల్ ఛైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. ప్రజాకవి, మంత్రకూట వేమన రావికంటి రామయ్య గుప్తా 17వ వర్ధంతి సందర్భంగా సోమవారం వారి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంథని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులను చక్కగా చూసుకోవాల్సిన బాధ్యత సంతానంపై ఉంటుందన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారి వేతనంలో 15 కోత విధించేలా రేవంత్



రెడ్డి ప్రభుత్వం చట్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దివంగత ప్రజానేత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని వారి తనయుడు, మంత్రి శ్రీధర్ బాబు ఏటా ఘనంగా చేస్తూ వారి స్ఫూర్తిని చాటుతున్నారని కొనియాడారు. అదే బాటలో రావికంటి రామయ్య గుప్త తనయులు వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఏటా నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. రావికంటి రామయ్య గుప్త ఉపాధ్యాయునిగా కవిగా, సమాజానికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మంథని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్ మాట్లాడుతూ మంథనిలో కొలువుదీరిన వైశ్య ప్రముఖులు రావికంటి రామయ్య గుప్తా, గుండా నాగరాజుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఏటా తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు శశి భూషణ్ కాచె, బీజేపీ నాయకుడు బోగోజు శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయుడు పవిత్రం భూమయ్య, మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండెల మారుతి, రావికంటి రామయ్య గుప్త తనయుడు, జర్నలిస్ట్ శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. కొమురవెల్లి సమ్మయ్య, ఇల్లెందుల కిషోర్, రావికంటి సదానందం, సతీష్, రేపాల రమేష్, కొంతం రమేష్, రాచర్ల నాగరాజు, దొంతుల రాజేందర్, గుండా హరీష్, శైలజ, చంద్రకాంత్, ఇల్లెందుల సత్యనారాయణ, రాజమోళి గౌడ్ తదితరులు పాల్గొని రావికంటి రామయ్య గుప్తకు ఘనంగా నివాళులు అర్పించారు.

# మంథని వార్త

## మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామ అభివృద్ధి



మంథని రూరల్ ప్రభాతవార్త ;

మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మల్లేపల్లి గ్రామ అభివృద్ధి చేస్తామని సర్పంచు లక్కాకుల సత్యనారాయణ తెలిపారు. సోమవారం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు సహకారంతో గ్రామానికి మంజూరైన ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో గ్రామ సీసీ రోడ్ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మిత్రుల సహకారంతో ఆర్థిక సహాయం



మంథని ప్రభాతవార్త:

ఇటీవల మంథని మున్సిపల్ బోయిన్ పేట్ కి చెందిన మూగ ఆకాష్ ప్రమాదానికి గురై కరీంనగర్ లోని ప్రయివేట్ ఆసుపత్రి లో చికిత్స పొంది ఆరోగ్యంతో ఇంటికి తిరిగి వచ్చిన ఆకాష్ ను బోయిన్ పేట్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి పరామర్శించి వారి కుటుంబానికి తన మిత్రుల సహాయ సహకారంతో జమ చేసిన రూ.21వేలను అందించి వారికి అండగా నిలిచారు. నిస్వార్థంగా సహాయం అందించిన అపెక్స్ హాస్పిటల్ డాక్టర్ భరత్ రెడ్డి కి బోయిన్ పేట్ యువతకు తన మిత్రులకు ధన్యవాదములు తెలిపారు. గతంలో కూడ బోయిన్ పేట్ లో ఎవరు ఆపదలో ఉన్న వారికీ అండగా నిలుస్తూ ప్రతి కుటుంబానికి తనకు తోచిన సహాయం అందిస్తున్న పోతరవేని శ్రీలతక్రాంతి ని బోయిన్ పేట్ వాసులు ఈ సందర్భంగా అభినందించారు.

## నేడు సహకార సంఘం సర్వసభ్య సమావేశం

మంథని ప్రభాతవార్త :

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని సర్వసభ్య సమావేశం ఈ నెల 31న మంగళవారం ఉదయం 11 గంటలకు నిర్వహించ తలపెట్టినట్లు సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్ తెలిపారు. సంఘ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి సంఘ అఫిషియల్ పర్సన్ ఇంచార్జి కె.అనిల్ కుమార్ అధ్యక్షత వహించనున్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో సంఘ జమఖర్చులు, సోలార్ పవర్ ప్లాంట్, ఇతర అంశాలపై చర్చించి తీర్మాణించనున్నట్లు తెలిపారు. కావున ఈ సమావేశానికి సంఘ సభ్యులు, రైతులు, మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఆగిపోయిన గుండెను మళ్ళీ కొట్టుకునేలా చేసే అద్భుత విద్య సీపీఆర్



ముత్తారం, ప్రభాతవార్త:

ఆగిపోయిన గుండెను మళ్ళీ కొట్టుకునేలా చేసే అద్భుత విద్య సీపీఆర్ అని దరియాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ సంతోష్ కుమార్ కేసరి అన్నారు. ప్రస్తుత కాలంలో పెరుగుతున్న గుండెపోటు మరణాలను అడ్డుకోవడానికి ప్రతి ఒక్కరూ సీపీఆర్ పద్ధతిపై అవగాహన పెంచుకోవాలనిపిలుపునిచ్చారు. సోమవారం ప్రభుత్వ వైద్యుల బృందం ఆధ్వర్యంలో ముత్తారం మండలం దరియాపూర్ మోడల్ స్కూల్లో విద్యార్థులకు సీపీఆర్ ప్రక్రియపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ కుమార్, డాక్టర్ స్వాతిలు ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి ప్రాథమిక చికిత్సగా సీపీఆర్ ఎలా చేయాలో వివరించారు. ఫార్మసిస్ట్ రఘు, సమ్మయ్యలు కూడా ఈ వైద్య బృందంలో భాగమయ్యారు. ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. ఆసుపత్రికి చేర్చే లోపు ఇచ్చే ఈ చికిత్స ప్రాణదాతగా మారుతుందని, విద్యార్థులు ఈ విద్యను నేర్చుకోవడం సామాజిక అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు మానికిన్ (నమూనా బొమ్మ)పై సీపీఆర్ చేస్తూ ప్రాక్టికల్ అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ శారద, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

రామగిరి ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణలో భాగంగా సోమవారం రత్నాపూర్ సెగ్రిగేషన్ షెడ్డు వద్ద కు విద్యార్థులకు తీసుకెళ్లి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ ఎన్. రాఘువ సేగ్రేషన్ షెడ్డులో వ్యర్థ పదార్థాలను ఎలా వేరు చేస్తారో చూపించారు. దీని వల్ల కలిగే అనర్థాలు లాభాలను విద్యార్థులకు తెలిపారు. ముఖ్యంగా ప్లాస్టిక్ కాల్చడం వల్ల క్యాన్సర్ వస్తుందని చెప్పాడు, తడి చెత్తతో ఎరువు తయారీ, పొడి చెత్త నుంచి ప్లాస్టిక్, చెప్పులు, బూట్లు, పాత దుస్తులు, ఎలక్ట్రానిక్ వస్తువులు గాజు బాటిల్స్ వేరు చేసి వీటిని మళ్లీ రీసైక్లింగ్ చేస్తున్నట్టు తెలిపారు.వీటిని ఎలా వేరు చేస్తారో ప్రదర్శన ద్వారా చూపించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏన్ జిసి. ఇంచార్జి కావ్య సభ్యులు పింగిలి కృష్ణారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగుల సంతోష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కు ఘన సన్మానం

రామగిరి ప్రభాతవా



రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావును సోమవారం పెద్దంపేట మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ బాకం.రాజేశం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఇటీవల ఎన్నికలలో సర్పంచ్ గా ఆమె గెలుపొందారు. స్థానిక ఎన్నికలలో భారీ మెజార్టీతో ఆమెను గెలిపించడం పట్ల ఆయన హర్ష వెలబుచ్చారు. ప్రజల మన్ననలు పొందడంతోనే ఒకసారి ఎంపీటీసీగా, రెండుసార్లు సర్పంచ్ గా గెలుపొందడం జరిగిందన్నారు. ఈయన వెంట మందమర్రి డివిజన్ నాయకులు కుమ్మరికుంట. సత్యనారాయణ పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళన సమితి బుగ్గారం మండలం అధ్యక్షుల ఎన్నిక

**బుగ్గారం ప్రభాతవార్త:**

బుగ్గారం మండల హిందూ సమ్మేళన సమితి ఎన్నిక సోమవారం రోజున ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగాజక్కుల లింగన్న,ఆకుల శేఖర్, ఉపాధ్యక్షులుగాపెరుమండ్ల తిరుపతి,అక్కల మనోజ్,సిరికొండ రాములు,జంగ రమేష్ ,ప్రధాన కార్యదర్శిలు సింహరాశి శ్రీనివాస్,మైదం సాంబయ్య ఎడ్ల తిరుపతి, కోశాధికారి మొగిలి కిషన్,తరాల నగేష్,ప్రచార కార్యదర్శిలు నగునూరి రాజశేఖర్,కొంపల అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు మాసర్తి రాజి రెడ్డి , చల్ల నరేష్, భారతపురాజశేఖర్, చిట్ల సునీల్, పెద్దన వేణి రాఘన్న,దావనపల్లి పోషరాజు, అక్కల శ్రీకాంత్, సాయిని నగేష్, చుక్క హరీష్,కుమ్మరి రాజేష్, పరుమాల చిలుకన్న,గుర్రం తిరుపతి,విలాసాగరపు



పోషరాజు,బిన్నీ సత్యం రావు ,విలాసాగరపు నందయ్య,పెరుమండ్లనరేందర్,గోవిందుల విజయ్,ఘనదేని తిరుపతి, సోమ మల్లేష్, గోవిందుల రాజు బండారి సత్తయ్య,నక్క భాస్కర్ సాయి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

## అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఎన్నిక

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



మండల అంబేద్కర్ సంఘ కమిటీని సోమవారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు.మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బాలే అంజయ్య ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రదీప్ అధ్వర్యంలో జయంతి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నా రు . ఉత్సవకమిటీ చైర్మెన్ గా కొత్తూరు బాబు పెగడపెల్లి ప్రధాన కార్యదర్శిగా చెనల్లా అరుణ్ లింగాపూర్ , ఉపాధ్యక్షులుగా నలువాల వినోద్ సుదపెల్లి , దొబల వినోద్, కార్యదర్శి గా అరికట్ల మాణిక్యం మదులపెల్లి , సంయుక్త కార్యదర్శి గా చెవులమద్ది ప్రశాంత్ బతికేపెల్లి, సహాయకార్యదర్శి గా తిడుమల అనిల్ నామాపూర్, ప్రచార కార్యదర్శి గా దాసరి అనంతం అరవెల్లి , రాచర్ల నరేశ్ వెంగలాయిపేట, ఉప్పులేటి ప్రశాంత్ లను ఎ కగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు పొనగంటిరాజయ్య ,అరికట్ల సంజీవ్, మొదుంపెల్లి అంజయ్య. రౌట్ల లక్ష్మణ్ . బోధనపు బుజ్జిబాబు, రాజమోళి, ఈరెల్లి రాజమల్లు. అరెల్లి నారాయణ తదితరులు ఉన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ విజేతగా

**ఆరవెల్లి జట్టుపెగడపల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని ఆరవెల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న మండల్ విలేజ్ ట్ విలేజ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ సోమవారం జరిగింది. ఫైనల్లో మంచి ప్రతిభ కనబరిచి ఆరవెల్లి జట్టు విజేతగా నిలిచింది. రన్నర్ గా మద్దులపల్లి జట్టు నిలిచాయి. నాయకులు ఉప్పులంచ లక్ష్మణ్, సత్యం, కొత్తూరు బాబు, పన్నాటి నవీన్, ఆంజనేయులు ఇరుజట్లకు బహుమతులు అందజేశారు

## గంభీరావుపేటలో ఆస్పత్రి ప్రారంభోత్సవం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆదిత్య హాస్పిటల్ ను మాజీ ఎమ్మెల్యే టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం సోమవారము ప్రారంభించారు.



ఎంబిబిఎస్ డాక్టర్ తో నూతనంగా ఏర్పాటు చేసిన హాస్పిటల్ లో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హాస్పిటల్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన యాజమాన్యం ఎల్ల గోపి, కోటగిరి రాజేష్ లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లు గారి పద్మ, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు హమీద్, వార్డు సభ్యులు దేవసాని కృష్ణ, రెడ్డి మల్ల రాజనర్సు, పిట్ట శ్రీమతి, అక్కపల్లి లత, చిలుక ప్రశాంత్, వరలక్ష్మి, సుశాంతిక, గ్యార దేవరాజు, ఏగదండి స్వామి, మాజీ సర్పంచ్ అక్కపల్లి బాలయ్య, నాయకులు నిశాంత్, బంగ్లా రాజు గౌడ్, గోపగారి లక్ష్మీనారాయణ గౌడ్, లక్కం నాంపల్లి, గౌరీ శంకర్, టేకుమల్ల ప్రవీణ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**పెగడపల్లి, ప్రభాతవార్త:**



మండలంలోని లింగాపూర్ గ్రామంలో వనజ శ్రీనివాస్ దంపతులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇల్లును పూర్తి చేసి సోమవారం గృహప్రవేశం చేశారు. ఇందిరమ్మ ఇల్లును సర్పంచ్ కాసెట్టి వీరేశం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గజ్జి రమ తిరుపతి, కార్యదర్శి లావణ్య ,వార్డు మెంబర్స్ రాధనవీన్ , చెనల్లా గణేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పూసాల తిరుపతి , హనుమాన్ శేఖర్, నాయకులు సంధి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి పాదయాత్రికుల బ్యాగులకు స్టిక్కర్లు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

హనుమాన్ జయంతి సందర్భంగా పాదయాత్రగా వెళ్తున్న భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని గొల్లపల్లి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు.



ఆంజనేయ స్వామి మాల ధరించిన భక్తులు చెన్నూర్, మంచిర్యాల, లక్షెట్టిపేట తదితర ప్రాంతాల నుంచి కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంకు దర్శనం మరియు మాలవిరమణ కోసం పాదయాత్రగా గొల్లపల్లి మీదుగా వెలుతున్నారు.ఈ నేపథ్యంలో రాత్రివేళల్లో పాదయాత్ర చేస్తున్న భక్తులు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వాముల బ్యాగులకు రెడ్, గ్రీన్ రంగుల రేడియం స్టిక్కర్లను అంటించారు.ఈ రేడియం స్టిక్కర్లు రాత్రివేళల్లో వాహనాల లైట్లకు మెరుస్తూ కనిపించడంతో భక్తులు సులభంగా గుర్తించబడతారని, తద్వారా ప్రమాదాలు నివారించవచ్చని ఎస్సై తెలిపారు. పోలీసుల ఈ ముందస్తు జాగ్రత్త చర్యలను భక్తులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.భక్తుల భద్రతకు కోసం కృషి చేస్తున్న గొల్లపల్లి పోలీసుల ఈ వినూత్న కార్యక్రమం ప్రశంసలు అందుకుంటోంది

## సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణానికి విరాళాల సేకరణ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో నిర్మించ తలపెట్టిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ప్రతిష్ట కోసం గౌడ సంఘం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ ఆరంభించారు.సోమవారం జవారిపేట గ్రామంలో విరాళాల సేకరణ చేపట్టారు.గ్రామ అధ్యక్షులు తిరుపతి గౌడ్,ముత్యం బాలాగౌడ్ గౌడ సంఘ సభ్యుల సహకారముతో 10 వేల ఒక వంద పదహారు రూపాయల నగదు అందించారు.ఈ కార్యక్రమంలో మండల గౌడ సంఘ అధ్యక్షుడు గజ్జల రాజశేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కొయ్యడ రాజయ్య, సభ్యులు ముంజ భాస్కర్, బండారి శ్రీనివాస్,మెరుగు భాస్కర్ గౌడ్,మెరుగు లక్ష్మీరాజం గౌడ్, మెరుగు రాజు గౌడ్, ముత్యం రాజు గౌడ్ , ముత్యం రాములు గౌడు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నసాగర్ నీటిని మళ్లించిన ఉత్తముకుమార్ రెడ్డి

**ముస్తాబాద్ ప్రభాత వార్త:**

ముస్తాబాద్ మండములో ఎండిపోతున్న పంట పొలాలకు సాగునీరు అందించాలని మండల రైతులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డికి విన్నవించగా ఇట్టి విషయాన్ని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలియజేయగా సోమవారం మల్లన్నసాగర్ నీటిని ముస్తాబాద్ లోని లింగం కుంతకు మళ్లించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజాన్ నరేష్ ఆధ్వర్యములో లింగం కుంటకు వస్తున్న నీటిని సందర్శించి మల్లన్న సాగర్ నీటిని తెప్పించిన ఏళ్ల బాల్ రెడ్డి, కేకే మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ధర్మపురి వార్త

## రాష్ట్ర స్థాయి తెలుగు వ్యాస రచన పోటీలో శ్రావ్య విజయం

**బుగ్గారం ప్రభాతవార్త:**



రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ నిర్వహించిన రాష్ట్ర స్థాయి తెలుగు ప్రాచీన ఆధునిక కవుల వ్యాస రచన పోటీలలో బుగ్గారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కేతి శ్రావ్య ప్రతిభ కనబరుస్తూ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఆదివారం హన్మ కొండలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ కవి, సి నీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్ మరియు రాష్ట్ర భాషోపా ధ్యాయ సంస్థ అధ్యక్షుడు చక్రవర్తుల శ్రీనివాస్ చేతుల మీదుగా శ్రావ్య కు నగదు బహుమతి, మెమెంటో, ప్రశంసాపత్రం అందజేశారు. రాష్ట్ర స్థాయిలో విజేతగా నిలిచిన శ్రావ్య ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నాడి మోహనరెడ్డి తో పాటు తెలుగు ఉపాధ్యాయులు రంగ శ్రీనివాస్, విజయలక్ష్మి హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## బుగ్గారం ను అసెంబ్లీ నియోజక వర్గంగా మార్చండి

జిల్లా కలెక్టర్ కు తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి

**బుగ్గారం ప్రభాతవార్త:**



పాత నియోజక వర్గ కేంద్రమైన బుగ్గారం ను తిరిగి మళ్లీ అసెంబ్లీ నియోజక వర్గ కేంద్రంగా మార్చాలని సోమవారం జిల్లా కలెక్టర్ ప్రజావాణిలో తెలంగాణ జన సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి చేశారు.గత నియోజక వర్గాల పునర్విభజనలో బుగ్గారం ను ధర్మపురి నియోజక వర్గంగా మార్పు చేసి మాకు, మా గ్రామానికి తీరని అన్యాయం చేశారని ఆ వినతి పత్రంలో చుక్క గంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుత నియోజక వర్గాల పెంపు డీ లిమిటేషన్ లో భాగంగా మా బుగ్గారం ను తిరిగి అసెంబ్లీ నియోజక వర్గం గా మార్చాలని ఆయన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ను కోరారు.ఇందుకు గాను తగు సర్వే నిర్వహించి బుగ్గారం అసెంబ్లీ నియోజక వర్గం అగుటకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగు ప్రతిపాదనలు పంపవలసిందిగా చుక్క గంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా చుక్క గంగారెడ్డి విలేఖరులతో మాట్లాడారు. బుగ్గారం నియోజక వర్గ సాధన కోసం త్వరలోనే అన్ని వర్గాల ప్రజలతో సాధన కమిటి ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.బుగ్గారం నియోజక వర్గ సాధన కమిటి ఆధ్వర్యంలో స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, తెలంగాణ ఉద్యమాల రథ సారధి, తెలంగాణ జన సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ యం.కోదండరాం ల సహకారంతో "బుగ్గారం నియోజక వర్గ సాధన" కోసం ప్రణాళిక సిద్ధం చేసుకొని పోరాటం కొనసాగిస్తామని తెలిపారు

## బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**పెగడపల్లి , ప్రభాతవార్త:**

పెండింగ్ బిల్లులను చెల్లించాలని రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన మాజీ సర్పంచ్లు బీఆర్ఎస్ నాయకులను మార్గమధ్యలో పోలీసులు అరెస్టు చేసి పెగడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. కీచులాటపల్లి సర్పంచ్ రాచకొండ ఆనంద్, నాయకులు ఉప్పులంచ లక్ష్మణ్, చిందం తిరుపతి, బాలసాని శ్రీనివాస్ గౌడ్, సాయిని రవి, మల్లేశం లను అరెస్టు చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య :74**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపుకలెక్టర్ ఆర్డీఓలతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా నిర్వహిఁచిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 74 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధు సూదన్, జీవాకర్రెడ్డి, నరసింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ఎక్సలెన్స్ అచీవ్ మెంట్ ఇన్ స్పోర్ట్స్ జాతీయ అవార్డు అందుకున్న శ్రీనివాస్

## పంజాబ్ లోని అమృత్ సర్లో అవార్డు ప్రధానం

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

పంజాబ్ రాష్ట్రం లోని అమృత్ సర్ లో యూత్ !! స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎక్స లెన్స్ అచీవ్ మెంట్ అవార్డు 2025 26 స్పోర్ట్స్ అచీవ్ మెంట్ విభాగంలో తెలంగాణ రాష్ట్రం లోని జగిత్యాల జిల్లా కు చెందిన కరాటే మాస్టర్ మర్రిపెల్లి శ్రీనివాస్ నిర్వాహకుల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ మేరకు శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో యూత్ !! స్పోర్ట్స్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్య ంలో నిర్వహించే ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్టం నుండి ఎంపికై ఈ అవార్డు అందుకోవటం చాలా గర్వకారణం అని అన్నారు. జాతీయ స్థాయి అవార్డు అందుకున్న సందర్భంగా శ్రీనివాస్ ను జగిత్యాల డి వై ఎస్ ఓ డాక్టర్ రవి కుమార్, ఉమ్మడి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మహిపాల్, జనార్దన్ రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ చక్రధర్ రావు, పెటా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పడాల విశ్వప్రసాద్, అశోక్, ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమి డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ వసంత్ కుమార్, పీడీ లు కృష్ణ ప్రసాద్, లక్షి ్మ రాం నాయక్, సీనియర్ కరాటే మాస్టర్ లు మరిపెల్లి లింగయ్య, ఆనంతుల. కాంతారావు అభినందించారు.




# రౌడీ షీటర్ల పై నిరంతర నిఘా పెట్టాలి....

## కరీంనగర్ సీపీ గౌస్ అలం ..

## మానకొండూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ

*మానకొండూర్, ప్రభాతవార్త :*

రౌడీ షీటర్ల పై నిరంతర నిఘ ఉంచాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ అలం అన్నారు. సోమవారం మానకొండూరు పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ సీపీ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. తనికి లో భాగంగా సిపి గౌస్ ఆలం పోలీస్ హెడ్ కోటర్స్, పోలీస్ స్టేషన్ ఆవరణ, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేపట్టాలని ఆదేశించారు. రికార్డుల నిర్వహణ శాస్త్రీయంగా, పారదర్శకంగా ఉండాలని సూచించారు. స్టేషన్లో సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న కేసులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. పెండింగ్కు గల కారణాలను అడిగి తెలుసుకుని, దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలన్నారు. మానకొండూరు స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలను సెక్టార్లు, సబ్ సెక్టార్లుగా విభజించి, ప్రతి గ్రామానికి గ్రామ పోలీస్ అధికారులను (జుశివీ) కేటాయించాలని స్పష్టం చేశారు. తద్వారా క్షేత్రస్థాయిలో నిఘా పెంచాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే కఠిన చర్యలు తప్పవు అన్నారు. విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరి అని హెచ్చరించారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో నిరక్ష ్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళా సిబ్బంది కోసం ప్రత్యేక విశ్రాంతి గదుల ఏర్పాటుకు కేటాయించిన భవనాన్ని కి అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టి, సిబ్బందికి మెరుగైన వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





## పాత మార్కెట్ ను తిరిగి మార్కెట్ను ఏర్పాటు చేయాలి

*హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ పట్టణ ప్రజలకు అనుకూలంగా ఉండే పాత మార్కెట్ ప్రాంతంలో తిరిగి మార్కెట్ ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం పలువురు కౌన్సిలర్లు, చైర్ పర్సన్ సుహాసినికి వినతి పత్రం అందజేశారు. సోమవారం జరిగిన బడ్జెట్ సమావేశంలో వార్డు కౌన్సిలర్ కోయల్కార్ భారతి, మిగతా కౌన్సిలర్ల సంతకాలతో చైర్ పర్సన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ భారతి మాట్లాడుతూ... పాత మార్కెట్ స్థానంలో మార్కెట్ నడవకపోవడం వల్ల ఈ ప్రాంత వ్యాపారస్తులు, ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, ప్రజలు సైతం కూరగాయలు కొనుక్కోవడానికి చాలా దూరం వెళ్లాల్సి వస్తుందని, రోడ్డుపై దుకాణాలు పెట్టడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజల సౌకర్యార్థం పాత మార్కెట్ తిరిగి పాత మార్కెట్ ప్రాంతంలోనే మార్కెట్ చేయాలని కోరారు.



# విశ్రాంతి ఉద్యోగులు.. సమాజసేవలో భాగస్వాములు కావాలి..

**ఎస్వి యూనివర్సిటి విశ్రాంతి రిటైర్డ్ డైరెక్టర్ ఎం సి రెడ్డప్ప రెడ్డి**

**శ్రీవారి సన్నిధిలో రెండు రాష్ట్రాల సదస్సు ప్రారంభం..**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

ప్రభుత్వశాఖలలో వివిధ హోదాలలో పనిచేసి, ఉద్యోగ పదవి విరమణ పొందిన అన్ని శాఖలలోని ప్రభుత్వ ఉద్యోగులు సామాజిక కార్యక్రమాలలో చేపట్టి సమాజసేవలో భాగస్వాములు కావాలని శ్రీ వెంకటేశ్వర (ఎస్వి) యూనివర్సిటీ రిటైర్డ్ డైరెక్టర్ ఎంసి రెడ్డప్ప రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆంద్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వయోజనవిద్యశాఖ విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆత్మీయ సదస్సును తిరుపతి పట్టణంలోని శ్రీవారి సన్నిధిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రెండు రాష్ట్రాల కార్యనిర్వాహకులు తాటి వీరేశం, ఈశ్వర్రెడ్డి, పెంటారెడ్డి, రాష్ట్ర రిటైర్డ్ సంచాలకులు ఎం ఆమ్మజీరావు, వైవిఎస్ సూర్యనారయణ, ఆనంద్దాసులు హాజరైయ్యారు. రెండు రాష్ట్రాల నుండి సుమారు 500 మంది విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు. మొదట జ్యోతిప్రజ్వలన చేసిన అనంతరం వయోజన విద్య శాఖ విశ్రాంత ఉద్యోగుల కరదీపికను అతిథుల చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్వి యూనివర్సిటీ రిటైర్డ్ డైరెక్టర్ రెడ్డప్ప రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఎన్నో ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పదవి విరమణ పొందుతున్నప్పటికి వయోజన విద్యశాఖలో పదవి విరమణ పొందినటువంటి ఉద్యోగులు సంపూర్ణ అక్షరాస్యత కోసం రెండు రాష్ట్రాల పరిధిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. పరిపాలన సౌలభ్యం దృష్ట్యా ఆయా ప్రాంతాల అభివృద్ధి కోసం నాటి ఉమ్మడి రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయినప్పటికి నాటి ఉమ్మడి రాష్ట్రంలో 50సంవత్సరాల పాటు కలిసిమెలిసి పనిచేసిన వయోజన విద్య విశ్రాంత ఉద్యోగులు నాటి నుండి నేటి వరకు ఆంద్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో పాలకప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేర్చడంలో విశ్రాంత ఉద్యోగులు భాగస్వాములు కావడం అన్ని ప్రభుత్వ శాఖలకు ఆదర్శమన్నారు. ఎల్కేజి నుండి పిజి వరకు విద్యార్థులకు చదువుచెప్పడం సులభతరమని, అలాంటిది 18-60 సంవత్సరాలలోపు వారికి విద్యనేర్పడం అంత సులభతరం కాదని రెడ్డప్ప రెడ్డి కొనియాడారు. వయోజన శాఖ విశ్రాంత ఉద్యోగులు 60సంవత్సరాలపైబడిన వారు అయినప్పటికి ఆరోగ్యరిత్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రతియేట రెండు రాష్ట్రాల పరిధిలో ఒక్కొక్క ప్రదేశంలో ఆత్మీయ సమ్మెళనాలు ఏర్పాటు చేయడం మానవసంబంధాలను మరింత జాగృతం చేస్తాయని, రెండు రాష్ట్రాల మధ్య ఉన్న సంబంద బాందవ్యాలు బలిష్టంగా మారుతాయని ఆయన అభినందించారు. కార్యక్రమ నిర్వాహకులు తాటి వీరేశం, ఈశ్వర్రెడ్డి, పెంటారెడ్డిలు మాట్లాడుతూ ప్రతి విశ్రాంతి ఉద్యోగి ఉద్యోగ విరమణ పొందిన తర్వాత తమ బాధ్యతలు ముగిసినట్లుగా భావించరాదని, ఒక పౌరునిగా సమాజ శ్రేయస్సు కోసం మనకు ఉన్న పరిజ్ఞానం మేరకు సమాజంలోని ఋగ్మతలను మార్చివేయడానికి ప్రజలను మరింత చైతన్యవంతులను చేయవల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రెండు రోజుల పాటు తిరుపతి పట్టణంలో జరుగుతున్న ఈ సదస్సుకు రెండు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చారు.

**వీరేశంకు.. వారధిమిత్ర బిరుదు ప్రధానం..**

ఆంద్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వయోజన విద్య విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమం కోసం అందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి ప్రతియేట సామాజిక కార్యక్రమాలు చేపడుతూ ఆత్మీయ సమ్మెళనాలు ముందుండి నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్కు చెందిన తాటి వీరేశంకు రాష్ట్ర సదస్సులో వారధిమిత్ర బిరుదు ప్రధానం చేసి పూమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెండు రాష్ట్రాల నుండి విచ్చేసిన ఉద్యోగులకు శాలువాలు కప్పి మెమెంటోలు, సర్టిఫికేట్లు ప్రధానం చేసారు. రెండు రోజుల పాటు జరుగుతున్న ఈ మొదటి రోజు కార్యక్రమంలో కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఏడు సంవత్సరాల చిన్నారి రువాన్షి చేసిన సంగీత భరతనాట్యం ఎంతగానో ఆకట్టుకుంది. అదేవిధంగా మిమిక్రి కళాకారుడు దివంగత నేరేళ్ల వేణుమాధవ్ శిష్యుడు విజయ్కుమార్ చేసిన మిమిక్రి కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమానికి రెండు రాష్ట్రాల నుండి రిటైర్ట్ ఉపసంచాలకులు కెవిఎస్ చౌదరి, ఉషామార్త స్వర్ణలత, ఎం జయశంకర్, కిష్టయ్య, సత్యనారయణ, నాగేశ్వర్రావు, జయరాంరెడ్డి, మాలాద్రి, రాందాస్ నాయక్, గోవిందారావు, బోస్, రమేష్ చందర్, ఎస్ వి రమణ, ఉమాదేవి, జయరామకృష్ణరెడ్డి, బి చంద్రశేఖర్, సత్యనారయణ, రామూర్తి, దేవిసింగ్, రాంచందర్రావు, సిద్ది రాంరెడ్డి, రమేష్బాబులతో పాటు పలు హోదాలలో పనిచేసిన వందలాది మంది హాజరైయ్యారు.



# కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి కార్మికులకు మెడికల్ బోర్డు, విజిలెన్స్ మరియు మారు పేర్లు ఇతరత్రా సమస్యలను పరిష్కరించడంలో తాత్సారం చేస్తూ కార్మికుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడు తుందని ఆర్ జి త్రీ టీబీజీకె ఎస్ ఉపాధ్యక్షుడు నాగేల్లి సాంబయ్య అన్నారు. తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్ , రాష్ట్ర అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి పిలుపుమేరకు సోమవారం ఆర్ జి 3 జిఎం ఆఫీస్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో పర్సనల్ విభాగం బి. సుదర్శనం కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేల్లి సాంబయ్య మాట్లాడుతూ దేశాభివృద్ధికి తమ ప్రాణాలను ఫణంగా పెట్టి పనిచేస్తున్న బొగ్గు గని కార్మికులు అనారోగ్యంతో బాధపడుతూ, డ్యూటీలు చేయలేకపోతున్నారని డ్యూటీలకు హాజరు కాకపోవడం వలన జీతం రాక, అప్పుల పాలవుతూ కుటుంబాన్ని పోషించుకోలే కపోతున్నారు. దేశంలోని ఇతర పరిశ్రమలకు భిన్నంగా బొగ్గు గని కార్మికులు పనిచేస్తారని అన్నారు. చంద్రబాబు నాయుడు మరియు కాంగ్రెస్ ప్రభుత్వాలు కుట్రపూరితంగా వారసత్వ ఉద్యోగాలను రద్దు చేసి సింగరేణి కార్మిక కుటుంబాలకు తీరని ద్రోహం చేశారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత కెసిఆర్ సాహసోపేతంగా తిరిగి కారుణ్య నియామకాల పేరిట కార్మికుడి వారసులకు ఉద్యోగాలను పునరుద్ధరించా రన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సింగరేణి కార్మికులకు ప్రతి నెలలో రెండు మెడికల్ బోర్డులు నిర్వహించి, అధిక



సంఖ్యలో కారుణ్య ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందనీ అదేవిధంగా ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి సంఘాలు కూడా సింగరేణి ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారనీ వీరి మాటలు నమ్మిన కార్మికులు మోసపోయారని, కారుణ్య నియామకాలలో అవినీతి, అక్రమాలు జరిగాయని వీటిపై ఏసీబీ మరియు విజిలెన్స్ విచారణ చేస్తున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రకటించారనీ. విచారణ పేరుతో మెడికల్ బోర్డును నిర్వహించకుండా నిలిపివేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తప్పు జరిగితే దోషులను శిక్షించండి. కానీ విచారణ పేరుతో మెడికల్ బోర్డు నిర్వహణను నిలిపివేయడం సరియైనది కాదన్నారు. తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించి, అర్హులైన వారందరిని "అన్ ఫిట్" చేసి వారి వారసులకు ఏలాంటి జాప్యం లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. ప్రతినెల రెండు మెడికల్ బోర్డులను నిరంతరాయంగా నిర్వహించాలని, మెడికల్ అన్ ఫిట్ చేయబడిన కార్మికుడి వారసులు సింగరేణి నియమ, నిబంధనల మేరకు అర్హత కలిగి, ఉద్యోగ నియామకాల కోసం ఎదురుచూస్తున్న వారికి తక్షణమే ఉద్యోగ నియామక ఉత్తర్వులు ఇవ్వాలని జూలై, నవంబర్ నెలలలో అర్హత కలిగి, అనారోగ్యంతో విధులు నిర్వహించలేని కార్మికులకు అన్ ఫిట్ చేయ లేదని, వారికి తిరిగి మెడికల్ బోర్డు నిర్వహించాలని మెడికల్ బోర్డు రద్దుకై సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను విరమించుకోవాలనీ, గత సంవత్సర కాలంగా మెడికల్ బోర్డు కోసం ఎదురు చూస్తున్న 2వేలకు పైగా కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ నాయకులు ఈసంపల్లి రమేష్, దేవ శ్రీనివాస్, ఊరడి రమేష్, గట్టు శ్రీనివాస్ ఫిట్ సెక్రటరీలు వేముల రవి శంకర్, భోగం పూర్ణకర్, పూసాల శేఖర్, కొప్పుల సురేష్, దేవరకొండ తిరుపతి, కొత్తపల్లి సదానందం, శ్రీకాంత రావు, పిట్టల సదయ్య, కోలిపాక రాజయ్య, సందీప్ రెడ్డి, సతీష్, రమేష్, బాపు రావు, చిప్ప సురేష్, గండి శ్రీనివాస్, కుమ్మరి కుంట వెంకటేష్, ప్రదీప్, బర్ల సుధాకర్, దద్దల చంద్రశేఖర్, సైండ్ల. సత్యం, పిడుగు సురేష్ పోన్నం సదయ్య, కమటం రామస్వామి, బండి రాజా గౌడ్, కాసర్ల తిరుపతి, మామిడిపల్లి శ్రీనివాస్, గొట్టె శ్రీనివాస్, బత్తుల దేవేందర్, ఎస్.కె ముజాఫర్ అలీ, మిట్టపల్లి శంకర్, గుమాస దేవాజి , పొన్నం రాయమల్లు, గాండ్ల సతీష్, బీరం సంజీవ్, గూడ సంతోషం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని అనడం హాస్యాస్పదం

రామగిరి ప్రభాతవార్త

సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని కొన్ని యూనియన్లు ఆరోపించడం హాస్యాస్పదమని, కార్మికుల శ్రేయస్సు సంస్థ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆర్జీ3 ఏపీ ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి విమర్శించారు. సోమవారం అడ్రియాల మైన్‌లో నిర్వహించిన గేటు మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ, సింగరేణిలో రాజకీయ జోక్యం పెరిగిందని టీబీజీకేఎస్, ఏఐటీయూసీ మరియు హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు ఆరోపించడం విచిత్రంగా ఉందన్నారు. ఈ యూనియన్లకు రాజకీయ పార్టీలతో సంబంధం లేదని చెప్పగలరా అని కార్మిక సోదరులను ప్రశ్నించారు. టీబీజీకేఎస్ హయాంలోనే విపరీతంగా రాజకీయ జోక్యం పెరిగిందని, అలాంటి వారు ఇప్పుడు రాజకీయ జోక్యం గురించి మాట్లాడే అర్హత కూడా లేదని ఆయన విమర్శించారు. హెచ్ఎంఎస్ యూనియన్‌తో కలిసి పనిచేస్తున్న కవిత రాజకీయ నాయకురాలు



కాదా? అలాగే ఏఐటీయూసీలో ఉన్న ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు రాజకీయ నాయకుడు కాదా? అని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ యూనియన్లు రాజకీయ జోక్యం పెరిగిందని ఆరోపణలు చేయడానికి నైతిక హక్కు లేదని అన్నారు. సింగరేణి సంస్థ ఏర్పడినప్పటి నుంచి రాజకీయ జోక్యం ఉందని, ఇది ప్రభుత్వ రంగ సంస్థ కావడంతో ప్రభుత్వం బాధ్యతగా జోక్యం ఉండటం సహజమని తెలిపారు. అయితే గత ప్రభుత్వాల మాదిరిగా అవినీతి జోక్యం కాకుండా, సంస్థ భవిష్యత్తు మరియు కార్మికుల శ్రేయస్సు కోసం మాత్రమే ప్రస్తుత ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సీనియర్ సెంట్రల్ నాయకులు మరియు అన్ని ఏరియాల వైస్ ప్రెసిడెంట్లతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు పలుమార్లు కలిసి సింగరేణి సమస్యలపై మెమోరాండంలు ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా సొంతింటి కల సమస్య, పెర్క్స్ పై ఇన్‌కమ్ టాక్స్‌ను కంపెనీ చెల్లించడం, మారుపేరు మార్పు, మెడికల్ బోర్డు కొనసాగింపు వంటి అంశాలపై అనేకసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినట్లు చెప్పారు. జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే, గుర్తింపు సంఘం హోదాలో ఉన్న ఏఐటీయూసీ మాత్రం ఎం ఓ యూ లో సంతకం పెట్టి తామే చేశామని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో అడ్రియాల ప్రాజెక్ట్ ఫిట్ సెక్రటరీ మందల కొమరయ్య, బ్రాంచ్ సెక్రటరీ సాయికృష్ణ, హరికిషన్, నరేందర్ రెడ్డి, రమేష్, ఇంద్రసేన రెడ్డి, సత్తి రెడ్డి, రమేష్, శంకర్ శర్మ, సతీష్, సంజీవ్, మధు, సుమన్, రవి, జూబెర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో రాగినేడు అభివృద్ధి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సహకారంతో రాగినేడు అభివృద్ధి జరుగుతుందని సర్పంచ్ సోమకుమార్ అన్నారు. సోమవారం పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామంలో గ్రామస్తుల చిరకాల వాంఛను నెరవేరుస్తూ ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరైన 30 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్ల పనులను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సోమకుమార్ మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే విజయ రమణారావు కట్టుబడి ఉన్నారని తెలిపారు. గ్రామస్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే వెంటనే స్పందించి 30 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని



పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి విజయ్, మాజీ సర్పంచ్ నాగపురి లీలావతి తిరుపతి, మాజీ ఎంపిటిసి పిప్పల నిర్మల శ్రీనివాస్, నౌనూరి సంపత్, కార్యదర్శి సంతోష్ రెడ్డి, వార్డు సభ్యులు తాళ్ల లక్ష్మణ్, గుర్రాల రాజయ్య, పడల వీరన్న గౌడ్, దండు చంద్రయ్య, పోలివేణి హరీష్, పడాల నరసయ్య మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రామాలలో కులవివక్ష వీడనాడాలి



రామగిరి ప్రభాతవార్త

గ్రామాల్లో కుల వివక్ష వీడనాడాలని తాసిల్దార్ పర్నాంది సుమన్ అన్నారు. సోమవారం రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని అంబేద్కర్ నగర్ లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాలలో అంటరానితనం నిర్మూలించడం అందరి బాధ్యత అని దళితుల పట్ల వివక్ష చూపితే వారిపై కఠిన చర్యలు తప్పని అన్నారు. ఈ సందర్భంగా రామగిరి ఎస్సై శ్రీనివాస్ హాజరై అరైవ్ ఆలైవ్ పై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల మరణాలను తగ్గించడం కోసమే ఆరైవ్ ఆ లైవ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తగు జాగ్రత్తలు పాటించాలని ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె ,మహేష్, జి పి ఓ తిరుపతమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, హెడ్ కానిస్టేబుల్ లఖాన్, హాస్టల్స్ ఇన్చార్జి తిరుపతి, వార్డు సభ్యులు రేండ్ల కుమారస్వామి, రోడ్డ విజయ్, కొయ్యడ పద్మ, మల్యాల పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చొరవతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన



ముత్తారం, ప్రభాతవార్త:

మంత్రి శ్రీధర్ బాబు చొరవతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, జిల్లా సెక్రటరీ అంబటి చంద్రమోళి, మండల అధ్యక్షులు దొడ్ల బాలాజీ, సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు తెలిపారు. ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలోని 2, 3వ వార్డుల్లో రోడ్ల నిర్మాణం పనులను సర్పంచ్ చొప్పరి సంపత్ వారితో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నాణ్యతతో కూడిన రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు బియ్యని శివకుమార్, సోషల్ మీడియా ఇంచార్జ్, గ్రామ శాఖ అధ్యక్షులు కోళ్ల విజయ్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్, గౌరవ సర్పంచ్ చొప్పరి సంపత్, ఉప సర్పంచ్ బోడ శ్యామల పాల్గొన్నారు. వీరితో పాటు పాలకవర్గ సభ్యులు బోడ లక్ష్మి నాగభూషణం, నీలం రాజేందర్, బత్తుల గట్టయ్య, ఇనుముల స్రవంతి, దాసరి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు బోడ బాపు, యూత్ అధ్యక్షులు కారుపకాల శ్రీకాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడావేన సంపత్, గ్రామ సెక్రటరీ రవీందర్, సీనియర్ నాయకులు పీక శంకర్, బొందాలు, ముంజల లక్ష్మయ్య, ఎర్ర శ్రీనివాస్, సోతుకు రాజేందర్, ఇనుముల ప్రదీప్, బోడ శ్రీనివాస్, కోట వీరేశం, భూషణవేన మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వర దేవస్థానం చైర్మన్ గా మోహన్ శర్మ

మంథని ప్రభాతవార్త:



కాలేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా మంథని కి చెందిన అవధాని మోహన్ శర్మ నియమితులైనారు. ఈ మేరకు ఎండోమెంట్ శాఖ నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ కమిటీ పదవీకాలం రెండు సంవత్సరాలు గా ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా కాలేశ్వర ముక్తేశ్వర దేవస్థానం చైర్మన్ గా మోహన్ శర్మ మూడో పర్యాయం ఎన్నిక కావడం విశేషం. కాలేశ్వర ముక్తేశ్వర దేవస్థానం చైర్మన్ గా ఎన్నికైన మోహన్ శర్మను మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. కాలేశ్వర ముక్తేశ్వర దేవస్థానం చైర్మన్ గా తనను నియమించి నందుకు రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు కు మోహన్ శర్మ కృతజ్ఞతలు తెలిపారు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలి
### ఆశ కార్యకర్తల రాస్తారోకో..



**సుల్తానాబాద్(కాల్వ శ్రీరాంపూర్) ప్రభాతవార్త:**

పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించి త మసమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశ కార్యకర్తలు సోమవారం కాల్వ శ్రీరాంపూర్లో ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడంతో కొంతసేపు రాకపోకలు అంతరాయం కలిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నెలకు రూ.18,000 వేతనం చెల్లించి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.1,500 పారితోషికాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆరు నెలల పీఆర్సీ ఏరియర్స్ ను కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు తాండ్ర శారద, భూలక్ష్మి, మోనిక, సునీత, సరోజన, వరలక్ష్మి, స్వప్న, రాధ, కృష్ణవేణి, స్వరూప, వాసవి తదితరులు పాల్గొన్నారు. వీరికి మద్దతుగా మాజీ జెడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి ఇబ్రహీం, బీఆర్ఎస్ నాయకుడు కూకట్ల నవీన్ పాల్గొన్నారు.

## కనుకుల పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం.



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

కనుకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం సంఘ ఇన్చార్జి అహ్మద్ అలీ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సంఘ ఆర్థిక కార్యకలాపాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అహ్మద్ అలీ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సంఘం ద్వారా రైతులకు విస్తృతంగా రుణాలు అందించినట్లు తెలిపారు. ఎస్ ఏ ఓ రుణాల కింద రూ. 679.42 లక్షలు, ఎల్ టి రుణాల కింద రూ. 181.50 లక్షలు, గోల్డ్ లోన్స్ రూపంలో రూ. 90.97 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అలాగే ఎరువుల విక్రయం రూ. 46.97 లక్షలు, యూరియా, విత్తనాల పంపిణీ రూ. 9.02 లక్షల మేర జరిగినట్లు చెప్పారు. సంఘంలో ప్రస్తుతం రూ. 51 లక్షల ఫిక్స్ డిపాజిట్లు ఉన్నాయని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా సంఘ పరిధిలో గోదాముల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి దేవేందర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో బీహార్ వాసి మృతి

**ఓదెల,ప్రభాతవార్త:**



బీహార్ రాష్ట్రము ఖైమూరు బాబువ జిల్లా ఆసన్ గ్రామ నివాసి అయిన ఆఫరోజ్ అన్సారీ వయసు 21 సంవత్సరాలు సూర్యాపేటలో కూలీ పనిచేయడానికి తన ఇద్దరు తమ్ముళ్లు ఫిరోజ్ అన్సారీ, ఫర్హాన్ అన్సారీ, స్నేహితుడు ముహఫుజ్ అన్సారీలతో కలిసి సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్ లో దీన్ దయాల్ ఉపాధ్యాయ రైల్వే స్టేషన్ నుండి ఖమ్మం కి ప్రయాణం చేయుచుండగా నిన్న రాత్రి పొత్కపల్లి రైల్వే గేట్ వద్ద ప్రమాదవశత్తు ట్రైన్ నుండి కింద పడడంతో తల పగిలి మరణించాడు శవాన్ని పెద్దపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి శవపరీక్ష జరిపించి అంత్య క్రియల కొరకు వారి స్వగ్రామం తీసుక వెళ్ళుటకు గాను శవాన్ని మృతిని తమ్ముడు అయిన ఫర్హాన్ అన్సారీ కి అప్పగించారు ఈ కేసు ను రామగుండం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## కవ్వంపెల్లి సతీష్‌కు ఘన సన్మానం



**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన దళితరత్న కవ్వంపెల్లి సతీష్‌కు జనగామ గ్రామంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ శ్యామణి రమేష్, గ్రామ అంబేద్కర్ సంఘ నాయకులతో కలిసి సతీష్‌ను శాలువాతో సత్కరించి స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు అభినందనలు తెలిపారు. సతీష్ మాట్లాడుతూ కమిటీ సభ్యుడిగా బాధ్యతలు మరింత పెరిగాయని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో జనగామ రాయలింగు, జువ్వాడి రామారావు, నడిపెల్లి గోపాలరావు, పంజా అశోక్, జనగామ శివ, ఆర్కే నేత, బొద్దు మహేందర్, డాక్టర్ చక్రపాణి, శివకుమార్, సిద్దు, తిరుపతి, బీమాసాగర్, జనగామ సంతోష్, పారి పెల్లి భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యువ పార్లమెంట్‌లో విద్యార్థికి ఐదో స్థానం





**గోదావరిఖని, ప్రభాతవార్త:**

స్థానిక యూనివర్సిటీ కళాశాలకు చెందిన ఎంబీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి అలుగువెల్లి ఉభయ రెడ్డి రాష్ట్రస్థాయి యువ పార్లమెంట్ పోటీలో ప్రతిభ చాటారు. వికసిత భారత్ యూత్ పార్లమెంట్-2026 కార్యక్రమంలో ఐదో స్థానాన్ని సాధించి కళాశాలకు కీర్తి తెచ్చారు. ఈ నెల 28, 29 తేదీలలో హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో నిర్వహించిన ఉపన్యాస పోటీలో పాల్గొన్న ఉభయ రెడ్డి ఆకట్టుకున్నారు. "యూనియన్ బడ్జెట్-2026: వికసిత భారత్-2047 దిశగా భారత యువత పాత్ర" అనే అంశంపై జరిగిన వక్తృత్వ పోటీలో తెలంగాణ వ్యాప్తంగా సుమారు 150 మంది పోటీపడగా, ఉభయ రెడ్డి ఐదో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, మాజీ పార్లమెంట్ సభ్యుడు మధుయాష్కి గౌడ్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందుకున్నారు. ఉభయ రెడ్డి సాధించిన విజయంపై కళాశాల వర్గాలు ఆనందం వ్యక్తం చేశాయి. విద్యార్థిని కళాశాల ప్రధానాచార్యుడు డాక్టర్ ఈ మనోహర్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాధికారి డాక్టర్ వై ప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ రవి, డాక్టర్ అంబిక, డాక్టర్ రఘుపతి, డాక్టర్ సుధ, అనిల్ కుమార్, రవీందర్, రమ్య శ్రీ, శ్యాం ప్రసాద్, జ్యోతి తదితరులు అభినందించారు. విద్యార్థులు కూడా హర్షం వ్యక్తం చేశారు.

## ప్రత్యేక సర్వే సన్నాహక శిక్షణ





**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రాబోయే నెలలో నిర్వహించనున్న ప్రత్యేక సమగ్ర సర్వేకు సంబంధించి అధికారులకు శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. రామగుండం నియోజకవర్గ పరిధిలోని సహాయ ఎన్నికల నమోదు అధికారులు, బూత్ స్థాయి పర్యవేక్షకులు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు. పట్టణంలోని కాకతీయ కల్యాణమండపం, పీటీఎస్‌లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్యక్రమం కొనసాగింది. ఎన్నికల నమోదు అధికారి, సహాయ కలెక్టర్ ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహించారు. సర్వే నిర్వహణ విధానం, ఓటరు వివరాల సవరణ, కొత్త నమోదు, తొలగింపులు, పునర్విమర్శ ప్రక్రియపై అధికారులకు మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రతి బూత్ స్థాయిలో ఖచ్చితత్వంతో పనులు నిర్వహించాలని సూచించారు. నిర్దిష్ట గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అంతర్గాం, పాలకుర్తి, రామగుండం మండలాల తహసీల్దార్లు, బాలల అభివృద్ధి ప్రాజెక్టు అధికారి, ప్రధాన శిక్షకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు సందేహాలను నివృత్తి చేసుకుని, సర్వే పనులపై అవగాహన పెంపొందించుకున్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవీందర్.



**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలను సోమవారం నిర్వహించారు. హోరాహోరీగా జరిగిన ఎన్నికలలో 46 మంది న్యాయవాదులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. అధ్యక్ష స్థానానికి మేకల తిరుపతి రెడ్డి, వొడ్నాల రవీందర్ లు , ఉపాధ్యక్ష పదవికి ఆవుల శివకృష్ణ, మల్యాల కరుణాకర్ పోటీపడ్డారు. అధ్యక్షుడు గా వొడ్నాల రవీందర్ కి 24 ఓట్లతో విజయం సాధించారు. ఉపాధ్యక్షుడు గా ఆవుల శివకృష్ణ కు 24 ఓట్లతో విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా ఆవునూరి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా గుర్ల వెంకటేష్, కోశాధికారిగా చీకటి సంతోష్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శిగా వడ్లకొండ రవి కిరణ్, లైబ్రరీ కార్యదర్శిగా బొబ్బిలి శ్యాం, మహిళా ప్రతినిధి గా పి. సంధ్యారాణి, సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా గూడూరి దివాకర్ రావు, ఆవుల లక్ష్మీ రాజం, మాదూరి ఆంజనేయులు, డి. భూసారపు బాలకిషన్ ప్రసాద్, పదాల శ్రీరాములు, ఆకారపు సరోత్తం రెడ్డి ,, జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సామల రాజేంద్ర ప్రసాద్, ఆరెల్లి రాములు, వేముల స్నేహ, మాదూరి పృథ్వీ, పూజ, ఆకారపు రామకృష్ణారెడ్డి లను ఎన్నుకున్నారు. పదాల అంజయ్య, రుద్రారపు నర్సయ్య లు ఎన్నికల అధికారుల పర్యవేక్షణ లో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఒడ్నాల రవీందర్ మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, సుల్తానాబాద్ కు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా గెలిచిన నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంఘం నేషనల్ కో ఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రజావాణిలో రెవిన్యూ అదనపు కలెక్టర్ దాసరి వేణుకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వివేక్ పటేల్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులు మొక్కజొన్న పంటను విస్తారంగా పండించారని, కొనుగోలు కేంద్రాలు లేక మార్కెట్లో దళారీల చేతిలో మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లా పరిధిలో ఈ సీజన్లో 95,900 ఎకరాల్లో సాగు జరిగిందని, సుమారు 3 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కేవలం చొప్పదండిలో మాత్రమే కేంద్రం ఏర్పాటు చేయడం సరికాదన్నారు. పెద్దపల్లి జిల్లాలోని కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, ధర్మారం, జూలపల్లి మండలాల్లో తక్షణమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కోమటిపల్లి రాజేందర్ నేత, జాగిలపు నర్సింగం పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయిలో అగ్రగామిగా నిలిచిన పెద్దపల్లికి స్త్రీనిధి అవార్డులు

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త: రాష్ట్రస్థాయిలో అగ్రగామిగా నిలిచిన పెద్దపల్లి జిల్లాకు స్త్రీనిధి అవార్డులు దక్కాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో అవార్డు గ్రహీతలను ప్రత్యేకంగా అభినందించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన స్త్రీనిధి 13వ జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క, సెర్ప్ సీఈఓ, మెప్మా ఎండి దివ్య దేవరాజన్ చేతుల మీదుగా ఈ పురస్కారాలు ప్రదానం చేశారు. మున్సిపల్



పరిధిలో రుణాల పంపిణీ, వసూళ్లలో అగ్రస్థానంలో నిలిచినందుకు జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణశ్రీ ప్రతిభా పురస్కారం అందుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో స్త్రీనిధి కార్యక్రమాల విజయవంతమైన అమలుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి ఎం. కాళిందిని, విశేష ప్రతిభ కనబరిచిన అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి బి. రవీందర్, రీజినల్ మేనేజర్ ఆర్. దుర్గా ప్రసాద్ అత్యున్నత పురస్కారాలు పొందారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా జిల్లాను అగ్రగామిగా నిలపాలని అధికారులకు సూచించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్, మనోహర్, రమేష్ కలెక్టర్‌ను కలిసి సత్కరించారు.

# దుమ్ములేపిన ఎడ్లు.. అదిరిన పందెం

## పెద్దాపూర్ గడ్డపై ఎడ్లబండ్ల హోరు రాష్ట్రస్థాయి పోటీల్లో కర్ణమామిడి ఎడ్లదే పైచేయి

పెద్దపల్లి (జూలపల్లి), ప్రభాతవార్త: పెద్దాపూర్ శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో రాష్ట్రవ్యాప్త ఎడ్లబండ్ల పోటీలు అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో, జనసందోహం మధ్య అట్టహాసంగా జరిగాయి. సంకెళ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భారీ క్రీడా వేడుకలో రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 19 ఎడ్లబండ్లు పాల్గొని తమ ప్రతాపాన్ని ప్రదర్శించగా, క్రీడాకారుల కేరింతలు, ఎడ్ల గంతులతో పెద్దాపూర్ పరిసరాలు మారుమోగిపోయాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఈ పోటీలలో హాజీపూర్ మండలం కర్ణమామిడికి చెందిన గాజుల తిరుపతి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, తెలుకుంటకు చెందిన నాంపల్లి స్వామి రూ. 20,000 నగదు బహుమతిని అందజేశారు. ద్వితీయ బహుమతిని షేక్ బాష్మియా



సాధించగా, షకల్లా మాజీ సర్పంచ్ వెలగటూర్ రమేష్ రూ. 15,000 అందించారు. అలాగే తృతీయ బహుమతి గెలుచుకున్న నరేష్ గౌడ్ కు తెలుకుంట సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ రూ. 10,000 నగదు పురస్కారాన్ని అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తొగరు శ్రీనివాస్, స్థానిక సర్పంచులు దండే వెంకటేశ్వర్లు, నాంపల్లి సంపత్ కుమార్, ఉప సర్పంచులు జేకే యాదవ్, కత్తెర రాయమల్లు సహా వార్డు సభ్యులు తీగల అశోక్ గౌడ్, పెసర లచ్చయ్య, ఎల్లన్న పాల్గొన్నారు. ముదిరాజ్ సంఘం నాయకులు రమేష్, తోట వెంకన్న, బొజ్జ మల్లన్న వంటి ప్రముఖులతో పాటు పెద్దాపూర్, అబ్బాపూర్ గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎలిగేడు, జూలపల్లి ఎస్సైలు పకడ్బందీ బందోబస్తు నిర్వహించగా, అరకోలు నాగరాజు, ఓడెలు ఈ పోటీల పర్యవేక్షణలో కీలక పాత్ర పోషించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామీణ సంస్కృతికి, క్రీడా స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన ఈ ఎడ్లబండ్ల పోటీలు పెద్దాపూర్ గడ్డపై సరికొత్త చరిత్రను లిఖించాయి. నిర్వాహకులు సంకెళ్ల లక్ష్మణ్, గ్రామ పెద్దల సమష్టి కృషితో, రాష్ట్రవ్యాప్త క్రీడాకారులను ఏకతాటిపైకి తెచ్చి ఈ వేడుకను అప్రతిహతంగా నిర్వహించడం అభినందనీయం. విజేతల జయకేతనం, ప్రజల ఉత్సాహం ఈ ప్రాంతపు పౌరుషాన్ని, ఐక్యతను చాటిచెప్పాయి. ఆధ్యాత్మికత, సాహసోపేత క్రీడల కలయికగా సాగిన ఈ మహోత్సవం, తరతరాల వారసత్వాన్ని భావితరాలకు అందించడంలో ఘన విజయం సాధించింది. శాంతిభద్రతల నడుమ అత్యంత క్రమశిక్షణతో ముగిసిన ఈ కార్యక్రమం జిల్లాలోనే ఒక ప్రత్యేక మైలురాయిగా నిలిచిపోయింది.

# ప్రజావాణి అర్జీలను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజావాణిలో వచ్చే అర్జీలను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రంగాపూర్ గ్రామానికి చెందిన గండు రాజయ్య తన పొలంలో విస్సి (బ్రిక్స్) వల్ల పంట నష్టం జరుగుతోందని ఫిర్యాదు చేయగా, తహసీల్దార్ కు





ఆదేశాలు ఇచ్చారు. హనుమాన్ నగర్ కు చెందిన ఎర్రం వరలక్ష్మి తన పిల్లలు తనను చూసుకోవడం లేదని వృద్ధుల పోషణ చట్టం ప్రకారం చర్యలు కోరగా, ఆర్డీఓకు బాధ్యతలు అప్పగించారు. ఇందిరమ్మ ఇల్లు కావాలని కోరిన కుమారస్వామి దరఖాస్తును హౌసింగ్ విభాగం జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ కు, నీరుకుల గ్రామంలో కాలువ మట్టి తీయాలని కోరిన రాజేశ్వరరావు విన్నపాన్ని నీటి పారుదల శాఖ అధికారికి బదిలీ చేశారు. గృహ జ్యోతి పథకం అమలుపై విటల్ ఇచ్చిన దరఖాస్తును పరిశీలించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ప్రతి దరఖాస్తుకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు.

# యువతకు నెలకు 9 వేల రూపాయల ఆర్థిక సాయంతో ఇంటర్న్‌షిప్ అవకాశాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: యువతకు నెలకు 9 వేల రూపాయల ఆర్థిక సాయంతో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి ఎ. కీర్తి కాంత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలిపారు. జిల్లా పరిశ్రమల కేంద్రం పరిధిలోని అర్హత కలిగిన యువత ప్రైమ్ మినిస్టర్ ఇంటర్న్‌షిప్ స్కీమ్ మూడవ రౌండ్ కింద దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశంలోని ప్రముఖ కంపెనీలలో ఈ శిక్షణ ఉంటుందని వివరించారు. ఎంపికైన అభ్యర్థులకు చేరిక సమయంలో ఒకసారి 6,000 రూపాయల గ్రాంట్ తో పాటు, ప్రతి నెల 9,000 రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని పేర్కొన్నారు. 6 లేదా 9 నెలల పాటు సాగే ఈ ఇంటర్న్‌షిప్ ద్వారా పరిశ్రమల అనుభవం, నైపుణ్యాభివృద్ధి పొందే అవకాశం ఉంటుందన్నారు. అభ్యర్థుల వయస్సు 18 నుండి 25 సంవత్సరాల మధ్య ఉండాలని, ఎటువంటి పూర్తికాల ఉద్యోగంలో ఉండకూడదని స్పష్టం చేశారు. ఆసక్తి కలిగిన వారు సంబంధిత వెబ్‌సైట్‌లో పేరు నమోదు చేసుకోవాలని, ఇతర సమాచారం కోసం ఉచిత ఫోన్ నంబర్ 1800 116 090 ద్వారా సంప్రదించాలని సూచించారు.

## ఉచిత కంటివైద్యశిబిరం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జనగామలో పోలీసులు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో శ్రీ సరోజిని కంటి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో పోలీసులు ఆటోడ్రైవర్లకు ఉచిత కంటివైద్యశిబిరం నిర్వహించారు. డీసీపీ బి.రాజమహేంద్రనాయక్ ఏసీపీ పండరి చేతన్ నితిన్ దత్ తో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు.

# డిమాండ్లు నెరవేర్చకుంటే ఏప్రిల్ 8 నుండి నిరవధిక సమ్మె



పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: డిమాండ్లు నెరవేర్చకుంటే ఏప్రిల్ 8 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని ఆర్టిజన్ జిల్లా చైర్మన్ మల్ల కిషన్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం పెద్దపల్లిలో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి) పిలుపు మేరకు విద్యుత్ కార్మికులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టిజన్లు, ఆన్ మ్యాన్, మీటర్ రీడర్ల సమస్యల పట్ల యాజమాన్యం ఉదాసీనంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. మార్చి 26న నిర్వహించిన ధర్నాకు స్పందన రాకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 2న అన్ని సర్కిల్ కార్యాలయాల ముందు వంటావార్పు నిర్వహిస్తామని, అప్పటికీ పరిష్కారం లభించకుంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సేవలు నిలిపివేసి సమ్మెకు దిగుతామని అల్టిమేటం జారీ చేశారు. ఆర్టిజన్ల స్టాండింగ్ ఆర్డర్‌ను రద్దు చేసి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, ఆన్ మ్యాన్ కార్మికులను విద్యుత్ సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆన్ మ్యాన్ జిల్లా అధ్యక్షుడు ఐరుగురాల రమేష్, స్పాట్ బిల్లర్లు, పీస్ రేటు కార్మికులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# హోరాహోరీగా వారసంత వేలం

## 33,100రూకు దక్కించుకున్న బొట్ల సత్య

పెద్దపల్లి (జూలపల్లి), ప్రభాతవార్త: సోమవారం తెలుకుంట మార్కెట్ ప్రాంగణంలో వారసంత నిర్వహణ కోసం బహిరంగ వేలం పాటను అత్యంత పారదర్శకంగా నిర్వహించారు అధికారులు. ఈ వేలం ప్రక్రియలో పరిసర గ్రామాల నుండి అనేకమంది ఉత్సాహవంతులు పాల్గొన్నప్పటికీ, పోటీ పోటాపోటీగా సాగింది. చివరకు బొట్ల సత్తయ్య అత్యధికంగా 33,100 రూపాయల భారీ ధరను పాడుతూ అందరికంటే ముందు నిలిచారు. ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనల మేరకు అధికారులు ఈ వేలం పాటను పర్యవేక్షించగా, సత్తయ్య దక్కించుకున్న ఈ వేలం మొత్తాన్ని మార్కెట్ అభివృద్ధికి, పంచాయతీ ఆదాయ వనరుగా వినియోగించనున్నారు. వేలం ముగిసిన వెంటనే సంబంధిత పత్రాలపై అధికారులు సంతకాలు తీసుకుని, ఈ ఏడాదికి గాను వారసంత నిర్వహణ బాధ్యతలను ఆయనకే అప్పగిస్తూ అధికారికంగా ప్రకటించారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి వేలం పాటలో మంచి ఆదాయం లభించిందని అధికారులు హర్షం వ్యక్తం చేశారు. సంతకు వచ్చే వ్యాపారులు, వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన వసతులు కల్పించాలని ఈ సందర్భంగా విజేతకు సూచించారు. సత్తయ్య ఈ వేలం దక్కించుకోవడం పట్ల ఆయన అనుచరులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సతీష్, గ్రామ పాలకవర్గం, స్థానిక నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేలం ప్రక్రియను వీక్షించారు.

# ప్రభుత్వ భూమిని కాపాడి గ్రామ నర్సరీగా మార్చాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: పెద్దపల్లి మండలం సబ్బితం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిని ఆక్రమణదారుల నుండి కాపాడి గ్రామ నర్సరీగా మార్చాలని సబ్బితం ఉప సర్పంచ్ ఈర్ల మహేందర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ సబ్బితం రెవెన్యూ శివారులోని సర్వే నంబర్ 116 లో గల 1.20 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేశారని వివరించారు. గతంలో సర్వేయర్ ద్వారా కొలతలు వేసి హద్దులు నిర్ణయించి ఈ భూమిని గ్రామ పంచాయతీ అవసరాలకు కేటాయించినట్లు తెలిపారు. గత పాలకవర్గాల నిర్లక్ష్యం వల్ల ఈ భూమి ఆక్రమార్కుల పాలు కావడంతో గ్రామానికి నర్సరీ ఏర్పాటులో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ భూమిపై విచారణ జరిపి కబ్జాదారుల నుండి రక్షించి గ్రామ నర్సరీకి కేటాయించాలని గ్రామస్తుల తరపున కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కందుల వేణు, ఉప్పరి సందీప్, కస్తూరి సంతోష్, నూనె కృష్ణ, మహమ్మద్ రహీం, ఎన్. కిష్టయ్య పాల్గొన్నారు.

# పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో క్లిష్టమైన గర్భాశయ శస్త్రచికిత్స విజయవంతం

## ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్

<u>పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:</u>

పెద్దపల్లి మాతా శిశు ఆసుపత్రిలో క్లిష్టమైన గర్భాశయ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ తెలిపారు. బ్రాహ్మణపల్లి




గ్రామానికి చెందిన 45 సంవత్సరాల మహిళ తీవ్ర కడుపు నొప్పి, అధిక రక్తస్రావంతో



ఆసుపత్రికి రాగా, పరీక్షల్లో గర్భాశయంలో పెద్ద గడ్డ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఆధునిక వైద్య పద్ధతిలో హిస్టరెక్టమీ శస్త్రచికిత్స నిర్వహించి ఆ గడ్డను పూర్తిగా తొలగించారు. ఈ సర్జరీలో గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, అనెస్తేషియా డాక్టర్ రామం పాల్గొనగా, వారిని సూపరింటెండెంట్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాత శిశు కేంద్రం, 2డి ఎకో, లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, యూరాలజీ, రూట్ కెనాల్ వంటి ఆధునిక సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో సేవలు పొందే సమయంలో సానిటేషన్, వాష్ రూమ్ శుభ్రత కోసం ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే నర్సింగ్ సూపరింటెండెంట్ లేదా ఆరఎంఓను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు ఉచితమని,



ఎవరికీ లంచం ఇవ్వవద్దని స్పష్టం చేశారు.

# జనగణన హౌస్ లిస్టింగ్ బ్లాక్‌ల వివరాలు పోర్టల్‌లో నమోదు చేయాలి

<u>పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:</u>

జనగణన 2027కు సంబంధించి గృహ సముదాయాల బ్లాక్‌లను గుర్తించి సెన్సస్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (సిఎంఎంఎస్) పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతీ హోలికేరి జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 11 నుండి ప్రారంభం కానున్న జనగణన పనుల కోసం జిల్లాలో



అవసరానికి మించి 10 శాతం అధికంగా ఎన్యుమేటర్లు, సూపర్వైజర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రతి హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లో 700 నుండి 850 వరకు జనాభా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యటించి ఇళ్ల వివరాలను పక్కాగా సేకరించాలని అధికారులకు



సూచించారు. గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లను రూపొందించి నిబంధనల ప్రకారం పనులను పకడ్బందీగా పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ కుమారస్వామి, ఈడిఎం కవిత పాల్గొన్నారు.

# విద్యార్థులకు నైపుణ్యాలే భవిష్యత్ బలం...

<u>సుల్తానాబాద్, ప్రభాతవార్త:</u>

సుల్తానాబాద్ మండలం నర్సయ్యపల్లి సమీపంలోని విజయ ఏసీ ఫంక్షన్ హాల్‌లో శ్రీవాణి డిగ్రీ, పీజీ కళాశాల వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు నైపుణ్యాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో మంచి అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కళాశాల డైరెక్టర్ రేకులపల్లి సుష్మ మాట్లాడుతూ విద్యార్థినులు అధిక సంఖ్యలో చదువుతున్న ఈ కళాశాలలో వారు తమ లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ వార్షిక నివేదికను సమర్పిస్తూ, విద్యార్థుల ప్రతిభ, ఈ విద్యా సంవత్సరంలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో




విజేతలైన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

<u>పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:</u>

కుష్టు వ్యాధి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారుల కార్యాలయంలో ఇంటింటి కుష్టు వ్యాధి నిర్ధారణ (ఎల్ సి డి సి) కార్యక్రమంపై రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ రాజుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 23 నుండి ఏప్రిల్ 5 వరకు జిల్లావ్యాప్తంగా ఇంటింటి సర్వే కొనసాగుతుందని తెలిపారు. శరీరంపై మొద్దుబారిన మచ్చలు లేదా రాగి రంగు మచ్చలు ఉన్నవారు వెంటనే ఆరోగ్య కార్యకర్తలకు



సమాచారం అందించాలని లేదా సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత చికిత్స పొందాలని సూచించారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా శాశ్వత అంగవైకల్యాన్ని నివారించవచ్చని పేర్కొన్నారు. 2027 మార్చి 31 నాటికి భారతదేశం నుండి కుష్టు వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని వివరించారు. అంతకు ముందు గర్రెపల్లి, రాఘవపూర్ కేంద్రాల పరిధిలోని సుగులాంపల్లి, పెద్దకల్వల గ్రామాల్లో జరుగుతున్న సర్వేను రాష్ట్ర పరిశీలకుల బృందం పరిశీలించి ఫీల్డ్ సిబ్బందికి సూచనలు చేసింది. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సుధాకర్ రెడ్డి, సకల రెడ్డి, వెంకటేశ్వర చారి, సురేందర్, డి పి ఎం ఓ లు బి. దేవి సింగ్, కె. రమేష్ పాల్గొన్నారు.

# వైద్య సేవల్లో జాప్యం వద్దు... రోగులకు సత్వర చికిత్స అందించాలి



<u>పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:</u>

రోగులకు ఆసుపత్రిలో సత్వర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్యశాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం పూట ఓపి రిజిస్ట్రేషన్ సమయం తక్కువగా ఉండటం వల్ల ఎక్కువ మందికి సేవలు అందడం లేదని, ప్రతి విభాగంలో నిర్దిష్ట సంఖ్యలో టోకెన్లు జారీ చేసి సేవలు అందించాలని సూచించారు. ఆర్థో, డెంటల్, జనరల్ మెడిసిన్, గైనిక్, చిన్నపిల్లల స్పెషలిస్ట్ వంటి విభాగాల్లో లభ్యతలో ఉన్న టోకెన్ల వివరాలను డిస్‌ప్లే బోర్డుల ద్వారా ప్రదర్శించాలని తెలిపారు. ల్యాబ్ పరీక్షల ఫలితాలు రోగులకు త్వరగా అందేలా చూడాలని, ఉదయం చేసే పరీక్షల నివేదికలను సాయంత్రం కల్లా అందజేయాలని ఆదేశించారు. ఆసుపత్రిలో ల్యాబ్, ఎక్స్‌రే రూమ్ వంటి విభాగాలకు దారి చూపేలా గుర్తులు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్స్‌రే యంత్రం, అవసరమైన సిబ్బంది నియామకం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. వైద్యులు పనివేళల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, డిసిహెచఓ డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.

# నిజాయితీకి నిదర్శనం

### డబుల్ బెడ్ రూమ్ గృహాన్ని ప్రభుత్వానికి అప్పగించిన దంపతులు



<u>పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:</u>

డబుల్ బెడ్ రూమ్ గృహాన్ని ప్రభుత్వానికి తిరిగి అప్పగించిన వరహగిరి శైలజ వెంకటరావు దంపతుల నిజాయితీ అభినందనీయం అని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రశంసించారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ లో శైలజ దంపతులు తమకు మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇంటిని స్వచ్ఛందంగా కలెక్టర్ కు అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ పిల్లలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో స్థిరపడటంతో తమకు ఈ ఇల్లు అవసరం లేదని, వేరే నిరుపేద కుటుంబానికి కేటాయించాలని కోరడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ ఆస్తిని బాధ్యతాయుతంగా తిరిగి ఇచ్చిన ఈ దంపతులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు అందేలా ప్రతి ఒక్కరూ ఇలాగే వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఊర చెరువు ట్యాంక్ బండ్‌గా మారనుంది

<u>సుల్తానాబాద్, ప్రభాతవార్త:</u>



పట్టణంలోని ఊర చెరువు కట్టను ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ తెలిపారు. ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో ఈ అభివృద్ధి కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం ఎమ్మెల్యే నిధుల నుండి రూ.8.50 కోట్లు, అమృత్ 2.0 యాక్షన్ ప్లాన్ కింద రూ.3 కోట్లు కేటాయించగా, మొత్తం రూ.11.50 కోట్లతో చెరువు కట్టను ఆధునిక ట్యాంక్ బండ్‌గా తీర్చిదిద్దనున్నారు. ఇందులో భాగంగా అమృత్ కాంట్రాక్టర్లు చెరువు కట్ట వద్ద ప్రాథమిక మెజర్‌మెంట్ పనులు చేపట్టారు. ఈ పనులను మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్, కౌన్సిలర్లు కలిసి పరిశీలించారు. పనులు పూర్తయ్యాక ట్యాంక్ బండ్ పట్టణ ప్రజలకు విహార కేంద్రంగా మారి, సుల్తానాబాద్ అందాన్ని మరింత పెంచనుందని చైర్మన్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# సింగరేణి విశ్రాంత కార్మికుల పెన్షన్ పెంచాలని ధర్నా

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి విశ్రాంత కార్మికుల పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం రామగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద, గోదావరిఖని ,ఎనిమిదవ కాలనీ, సెంటనరీకాలనీ కి చెందిన సింగరేణి విశ్రాంత కార్మికులు పెద్ద ఎత్తున హాజరై ధర్నా నిర్వహించారు. పింఛన్ పెంపు కోసం ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ధర్నాకు మద్దతుగా ఈ కార్యక్రమం చెప్పడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సింగరేణి విశ్రాంత కార్మికులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం ఎంతో కష్టాలను ఓర్చి దేశానికి వెలుగు నింపిన విశ్రాంత సింగరేణి కార్మికులు సమస్య అయినా పింఛన్ పెంపు కోసం ఎన్నో మార్లు కేంద్ర ప్రభుత్వానికి మరియు దాని సంబంధించిన అధికారులకు విన్నవించిన స్పందన లేదని వెంటనే తమ న్యాయమైన



డిమాండ్ పరిష్కరించాలని లేనియెడల మరింత ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ కార్మిక సంఘం నాయకులు అధ్యక్షులు గౌతమ్ శంకరయ్య మాజీ అధ్యక్షులు నూనె రాజేశం ,జనరల్ సెక్రెటరీ పట్నం సత్యనారాయణ, ఎండి రఫీ ఉపాధ్యక్షులు చేలకల జవహర్, వేగోలపు మల్లయ్య ,తోట మొండయ్య, కొండ సమ్మయ్య, పెద్దపెల్లి వెంకటస్వామి, సిహెచ్ గట్టయ్య, పి కనకయ్య, ఎస్.కె ఖలీమ్, మహేందర్, కే సుధాకర్ బి వెంకటయ్య జీడికే కట్కూర్ శంకరయ్య బి రఘుపతి గౌడ్ పుట్ట రాజన్న జీడికే సమ్మయ్య, ఎస్.కె అనిప్, ఎస్.కె ఖలీమ్, ఎన్ శంకర్ ,ఎల్ సత్తయ్య, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# సామ్రాజ్యవాద యుద్ధాలను ఖండిద్దాం

నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త

వీరులు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల స్ఫూర్తితో సామ్రాజ్యవాద యుద్ధాలను ఖండిద్దామని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు కొమ్ముక రవి డివిజన్ నాయకులు నవీన్ అన్నారు. సోమవారం 95వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో కమ్మపల్లి భారత మాతృదేశ ముద్దుబిడ్డలు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ దేవ్ ల 95 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లు దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన మహనీయులని కొనియాడారు. 1931 మార్చి 23న బ్రిటిష్ ప్రభుత్వం ఈ ముగ్గురు విప్లవకారులను ఉరితీయడం భారత ప్రజల స్వరాన్ని అణచివేయాలనే సామ్రాజ్యవాద కుట్రగా పేర్కొన్నారు. అయితే వారి త్యాగం ఆగిపోలేదని, అది కోట్లాది ప్రజల్లో తిరుగుబాటు జ్వాలను రగిలించిందని తెలిపారు.'ఇంక్విలాబ్ జిందాబాద్ సామ్రాజ్యవాదం నశించాలి వంటి నినాదాలు నేటికీ పోరాట పిలుపులుగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా ఆధ్వర్యంలోని సామ్రాజ్యవాద శక్తులు, ఇజ్రాయిల్ దాడులతో మధ్యప్రాచ్య దేశాల్లో జరుగుతున్న యుద్ధాలు మానవత్వాన్ని మట్టుబెడుతున్నాయని



తీవ్రంగా ఖండించారు. ముఖ్యంగా ఇరాన్, పాలస్తీనా దేశాలపై జరుగుతున్న దాడులు అమానుషమని, యుద్ధాల పేరుతో అమాయక ప్రజలపై జరుగుతున్న రక్తపాతం తక్షణమే ఆగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ నాయకుడు మెట్ల గడవల నవీన్ , రూపపాల్ చాహల్, అనీష్ ఏసు దీవక్ సామి, శ్రీ ఆచార్య లక్కీ సోనీ, అద్విత తదితరులు పాల్గొన్నారు.

# పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులు ముందుకు సాగాలి

నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త

విద్యార్థులు ప్రస్తుత సమాజంలో పోటీ ప్రపంచానికి అనుగుణంగా ప్రణాళిక సిద్ధం చేసుకొని విజయాన్ని సాధించాలని సుశ్రుత ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మాలోతు రవీందర్ చౌకీదార్ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నర్సంపేటలో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్ ప్రారంభోత్సవం రూ.50 వేల విలువైన పుస్తకాలను సుశ్రుత ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ మాలోతు రవీందర్ చౌకీదార్ అందించారు. అనంతరం విద్యార్థుల భవిష్యత్ పోటీ పరీక్షల సాధనకు తోడ్పడే ఉద్దేశంతో కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ బైరె సత్యనారాయణ అధ్యక్షత వహించగా, కాంపిటీటివ్ ఎగ్జామ్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. సోమయ్య ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగాలు, బ్యాంకింగ్, రైల్వే, గ్రూప్స్, సివిల్స్, స్టాఫ్




సెలక్షన్ కమిషన్, పోలీస్ తదితర పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే సమయపాలన, క్రమశిక్షణ, పటిష్టమైన పాఠ్య ప్రణాళిక, నిరంతర సాధన చాలా అవసరమని పేర్కొన్నారు. కళాశాల విద్యార్థులు గ్రామీణ నేపథ్యం నుంచే ఉన్నప్పటికీ, సరైన మార్గదర్శకత్వం, వనరులు లభిస్తే ఉన్నత స్థానాలను అధిరోహించగలరని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. తను కూడా ఇలాంటి నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని అందుకోసమే తన స్వచ్ఛంద సంస్థ ద్వారా విద్యా, వైద్యానికి తన వంతు సహాయంగా తోడ్పాటు అందిస్తూ ముందుకు సాగుతున్నానని తెలిపారు. విద్యార్థి జీవితంలో పోటీ పరీక్షలు ఒక మలుపు. వాటిలో విజయం సాధించాలంటే కేవలం చదవడం సరిపోదన్నారు. పట్టుదల, సమయపాలన, ఆత్మవిశ్వాసం, నిరంతర సాధన కూడా అవసరం.నాకు సాధ్యమైనంత మేరకు విద్యార్థుల భవిష్యత్ కోసం చేయూతనందించడం నా బాధ్యతగా భావిస్తున్నాను. ఈ పుస్తకాలు చదివే ప్రతి విద్యార్థి ఒక మంచి ఉద్యోగం సాధించి, కుటుంబానికి, సమాజానికి, దేశానికి సేవ చేయాలని నేను ఆశిస్తున్నాన్నామన్నారు. 50 వేల విలువైన పుస్తకాలను అందజేసి విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనందించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమంగా పశువులు తరలిస్తున్న వ్యాన్ పట్టివేత.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త

అధికారుల ఉత్తర్వుల మేరకు, సోమవారం ఉదయం జంగాలపల్లి పరిసర ప్రాంతాలలో వాహన తనిఖీలు నిర్వహించి నట్లు ములుగు ఎస్సై ఉపేందర్ ప్రకటనలో తెలిపారు.జంగాల పల్లి రహదారి సమీపంలో పశువుల అక్రమ రవాణా చేస్తుండగా టి ఎస్ 36 టి 5700 గల వాహనం లో మొత్తం ఆరు పశువులు ఒక ఆవు, 5ఎద్దులను నిర్బంధించి తరలిస్తుండగా జంగాలపల్లి క్రాస్ వద్ద పట్టుకోవడం జరిగిందన్నారు. వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి , ఆట్టి వాహనంలోని పశువులను గోశాలకు తరలించినట్లు తెలిపారు. అట్టి వాహనం యజమాని పై, పశువులను తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేకంగా పశువుల అక్రమ రవాణా చేసినట్లయితే చట్ట ప్రకారం ఆ వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన బార్ ప్రధాన కార్యదర్శి

మంథని ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను అమలు చేసే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేసిన రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబును మంథని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముస్కుల సహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం ఆయన హైదరాబాదులో మంత్రి ని కలిసి శాసన సభలో అదే విధంగా మండలిలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ప్రవేశపెట్టి ఆమోదింప చేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును అసెంబ్లీ ఆవరణ లో కలిసి మంథని బార్ అసోసియేషన్ తరుపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు 'అరైవ్ అలైవ్' కార్యక్రమం




రామగిరి ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం అరైవ్ అలైవ్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని కల్వచర్ల గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తాడవేని శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు ఇబ్బందుల పాలయ్యాయని అలాంటి పరిస్థితులు రావొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వం అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం కారణంగా అనేక మంది మృత్యువాత పడుతున్నారన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిపుల్ రైడింగ్, సీటిబెల్ట్ వాడకపోవడం, అతివేగం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం వంటి కారణాలతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వీటిపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఫోన్లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు. మైనర్ పిల్లలకు బైకులు ఇవ్వకూడదని ఒకవేళ మైనర్ పిల్లలు బైక్ నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆటోలలో పరిమితికి మించి వెళ్లకూడదన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని అన్నారు.

# అరుణోదయ మహాసభలను జయప్రదం చేయండి

నర్సంపేట, మార్చి 30, ప్రభాతవార్త

అరుణోదయ సాంస్కృతిక సమైక్యా హైదరాబాద్‌లో ఏప్రిల్ 10 11న నిర్వహించతలపెట్టిన మహాసభలను జయప్రదం చేయాలని అరుణోదయ సహాయ కార్యదర్శి చిరంజీవి, ఇదంపాక శ్రీశైలం అన్నారు. సోమవారం అరుణోదయ సాంస్కృతిక సమైక్యా ఉమ్మడి వరంగల్ జిల్లా 7వ మహాసభను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో అరుణోదయ మహాసభ నిర్వహించారు. ఈ సభకు ముందు ఇట్టబోయిన రవి అరుణోదయ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు.మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఏప్రిల్ 10 11న నిర్వహిస్తున్నామని, ఈ మహాసభ లను జయప్రదం చేయాలనీ కోరారు. దోపిడీ రాజ్యం పై ఎక్కుపెట్టిన గలమై, శ్రామిక వర్గాల వెన్నుతట్టే బలమై ఉదయించిన స్వర ప్రభాతమే అరుణోదయ సంస్క్ృతిక సమైక్య. తెలంగాణ రైతాంగా సాయుధ పోరాటంలో గర్జించిన బండి యాదగిరి వారసత్వాన్ని ఒడిసి పట్టుకున్నది అని, శ్రీకాకుళం జమిడికా మోత పాణిగ్రహి పాటల స్ఫూర్తితో, గోదావరిలోయ ప్రతిఘటన ప్రేరణ తో అరుణోదయ 1974 లొ ఆవిర్భావించిందన్నారు. 52 సంవత్సరాల ఈ సుధీర్ఘ ప్రయాణం లొ దోపిడీ, పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా డప్పుల దరువుల మోగుస్తు ఉప్పెన తీరుగా ఉరికోస్తున్న జానపదాలతో జైత్రయాత్ర సాగిస్తుంది. పల్లె ప్రజల జీవితం నుండి జాలువారిన ఒగ్గు కథ, బుర్ర కథ, హరికథ, నృత్యం లాంటి అనేక కళారూపాలతో ప్రజలని చైతన్య చేసిందన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

జమ్మికుంట లోని స్థానిక గాంధీ చౌరస్తాలో హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంల ఆదేశాల మేరకు స్థానిక గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో హుజరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం నిర్వహించారు. సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి కౌశిక్ రెడ్డిపై చట్టపరమైనటువంటి సెక్షన్ లతో అరెస్టు చేసి, అసెంబ్లీ నుంచి బర్త్ రఫ్ చేయాలని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సుంకరి రమేష్ మాట్లాడుతూ పాడి కౌశిక్ రెడ్డి అసెంబ్లీలో చేసిన వాక్యాలు దళితుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయన్నారు. సీనియర్ నాయకుడు కడియం శ్రీహరిపై అసభ్యంగా ప్రవర్తిస్తూ బెదిరింపులతో మాట్లాడడం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా శాసనసభలో ప్రజల విశ్వాసానికి ప్రత్యేకగా ఉండాల్సి న వేదికలో ఇలాంటి ప్రవర్తన అంగీకార యోగ్యం కాదని, వీడియో ఆధారాలను పరిశీలించి ఆయనపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ కు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయిని రవి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గూడపు సారంగపాణి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు కుతాడి తిరుపతి, మాచర్ల రాజు, పొనగంటి విష్ణు, ఒగ్గు రమేష్, నాయకులు దిడ్డి రామ్మోహన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివ, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు స్వప్న, పిడుగు భాగ్యలక్ష్మి  ్మి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎండి సలీం, లింగారావు, ముద్దమల్ల రవి, ఎండి సలీం, పాత ప్రసాద్, కోడుగుటి మొగిలి, పూరెల్ల రాకేష్, చిన్నింటి నాగేంద్ర, మొలుగూరి రమేష్, దొడ్డ శ్రీకాంత్, గుర్రపు ప్రవీణ్, రొమల రాజ్ కుమార్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ఆదివారం నిండు అసెంబ్లీలో దళిత అగ్రనేత మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరినీ తుపాకితో కాల్చి చంపుతానని అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా హుజరాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని పాత అంబేద్కర్ చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ దళిత కుటుంబంలో జన్మించిన కడియం శ్రీహరి నాలుగు పర్యాయాలు శాసనసభ్యులుగా తెలంగాణ, రాష్ట్ర రెండో ఉప ముఖ్యమంత్రిగా, వరంగల్ ఎంపీగా, ప్రస్తుత స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యునిగా ఎన్నో దశాబ్దాలుగా ప్రజాసేవకే అంకితమై దళిత గిరిజన అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాటాలు చేసిన ఘనత కడియం శ్రీహరికే దక్కిందని అలాంటి వ్యక్తిని పట్టుకొని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని ఈ సందర్భంగా అంబాల రాజు డిమాండ్ చేశారు. అదేవిధంగా కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి శాసనసభ శాశ్వత సభ్యత్వాన్ని రద్దు చేయాలని తెలంగాణ శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ను కోరారు. స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పై అనుచిత వ్యాఖ్యల విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లు చొరవ తీసుకోవాలని అలాగే స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి పై చేసిన వ్యాఖ్యలను వేషరతుగా వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పని యెడల హుజురాబాద్ నియోజకవర్గంలో హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డిని తిరగనియ్యమని దళితుల చేతిలో ఆగ్రహానికి గురికాక తప్పదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం మైనార్టీ సెల్ చైర్మన్ ఎండి సలీం పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెంచల శ్రీనివాస్, సిలివేరి రాజమొళి, గొట్టే ప్రభు దాస్, ఆకినపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఇంటి పై కోడిగుడ్లు, టమాటాలతో దాడి... దిష్టిబొమ్మ దగ్ధం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే ఇంటి పై సోమవారం యూత్ కాంగ్రెస్ నాయకులు కోడి గుడ్లు, టమాటాలు విసిరారు. కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదలు చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి పై అభ్యంతరకరంగా చేసిన చర్యలు సరికావన్నారు. తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు చల్లూరి రాహుల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్, టేకుల శ్రవణ్, బండ నవీన్, శనిగరపు తరుణ్, చిట్యాల రేవంత్, రాజ్ కుమార్, విష్ణు వర్ధన్, రాజు గౌడ్, ఎండి. సాధిక్, జన్ను ప్రసాద్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.



## నేలకొండపల్లి బౌద్ధ స్తూపం అభివృద్ధి పై కేంద్రం దృష్టి సారించాలి

నేలకొండపల్లి మార్చి 30 ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా లోని నేలకొండపల్లి నందు గల బౌద్ధ స్తూపాన్ని అభివృద్ధి చేసి, జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో చేర్చాలనిఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. సోమవారం లోక్‌సభలో 377 నిబంధన కింద ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డిఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఈ ప్రాచీన వారసత్వ కట్టడాన్ని సంరక్షి ం చేందుకు తక్షణ చర్యలు అవసరమని పేర్కొన్నారు. చారిత్రక ప్రాముఖ్యత గల నేలకొండపల్లి బౌద్ధ స్తూపం దక్షి ణ భారతదేశంలో ముఖ్యమైన బౌద్ధ వారసత్వవారసత్వ క్షేత్రంగా నిలిచిందని చెప్పారు. క్రీ.శ. 34 శతాబ్దాలలోశాతవాహన,రాజవంశాల కాలంలో ఇది వికాసం సాధించినట్లు పురావస్తు పరిశోధనలు తెలియజేస్తున్నాయన్నారు. తవ్వకాలలో మహాస్తూ పాలు, విహారాలు, ఇటుక నిర్మాణాలు, బుద్ధ విగ్రహాలు, రోమన్, భారతీయ నాణేలు వెలుగులోకి రావడం దీని ప్రాధాన్యతను మరింత స్పష్టంచేస్తోం దన్నారు. ఎంతో చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ఈ స్థూపం వద్ద మోలిక సదుపాయాలు కల్పించవలసిన అవసరం ఎంతో ఉందని చెప్పారు. ఇంత ప్రాముఖ్యత ఉన్నప్పటికీ ఈ స్థలం ఇప్పటికీ నిరక్ష్యాన్లికి గురవుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రహదారులు, సూచిక బోర్డులు, పారిశుధ్యం, భద్రత వంటి మోలిక సదుపాయాలు లేవని, సంరక్షణ లోపంతో నిర్మాణాలు దెబ్బతింటున్నాయని కూడా సూచించారు. జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చాలని ఆయన చెప్పారు. పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమగ్ర సంరక్షణ చేపట్టాలని, స్థలంలో మ్యూజియం, ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన కేంద్రాన్ని కోరారు. అలాగే జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చితే దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వారసత్వ కట్టడాన్ని పరిరక్షి స్తూ, తెలంగాణలో సాంస్కృతిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

## మండల తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన పి.రాంప్రసాద్

నేలకొండపల్లి, మార్చి 30 ప్రభాతవార్త:

నేలకొండపల్లి మండతహసీల్దార్ గా పి.రాంప్రసాద్ సోమవారం ఇక్కడి మండల తహసీల్దార్ కార్యాలయం నందు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ



మండల తహసీల్దారుగా పని చేస్తున్న ఒరుగంటి వెంకటేశ్వర్లు సింగరేణి మండల తహసీల్దార్ గా బదిలీ అయ్యారు. ఖమ్మం రూరల్ మండ తహసీ ల్దార్ గా పని చేస్తు పి.రాంప్రసాద్ బదిలీ పై ఇక్కడికి వచ్చారు. మండల తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన పి.రాంప్రసాద్ కుమండల డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావు, ఆర్ఐ లు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదన్ రావు, జిపిఓ లు, కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది స్వాగ తం పలుకుతూ శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

## మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలి

### మండల సిపిఎం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి డిమాండ్

### తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం శ్రేణులు ధర్నా ఆందోళ

నేలకొండపల్లి మార్చి 30 ప్రభాతవార్త:

మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కె.వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. మొక్కజొన్న, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు సోమవారం నేలకొండపల్లి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా ఆందోళన నిర్వహించారు. అనంతరం మండల డిప్యూటీ తహసీల్దార్ కనకం నరసింహారావుకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కె.వి రామిరెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో సుమారు 30 వేల ఎకరాలలో వరి సాగుచేసి, కోతలు ప్రారంభించారని ఇంతవరకు ఒక్క కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదని ఆయన విమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేనందున రైతులు తక్కువ ధరకే ప్రైవేటు వ్యాపారస్తులకి అమ్ముకోవాల్సి వస్తున్నదని వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలో సుమారు 5వేల ఎకరాలలో మొక్కజొన్న సాగుచేసారని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మార్క్ఫెడ్ ద్వారా ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇంత వరకు అమలుకు నోచుకోలేదని ఆయన విమర్శించారు. అలాగే, మొక్కజొన్న ఎకరానికి 25 కింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధన విరుద్ధమైనదని ఆ నిబంధనని వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ నెల చివర వరకు సాగర్ జలాలు కాలవ చివర పంట పొలాల వరకు సరఫరా చేయాలన్నారు. పొలాలు ఇప్పుడే పొట్ట దశకు ఉన్నాయని ఆ పంట పొలాలని రక్షి ంచాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకన్న, ఎడ్ల తిరుపతిరావు, దుగ్గి నరసిం హారావు, కాల్వ కోటేశ్వరరావు, పెరుమాళ్ళు, బలుసు ప్రమీల




పాల్గొన్నారు.

## వ్యవసాయయంత్రాలు సబ్సిడీ పైపంపిణీ.

వైరా రూరల్ మార్చి 30 ప్రభాత వార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పై అందిస్తున్న వ్యవసాయ యంత్రాలు ను వైరా ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్ సహకారం తో స్నానాల లక్షీ ్మపురం కు చెందిన లబ్దిదారులు అమ్మిక వెంకటేశ్వరరావు కోడూరి భేబి రాణి లకు రోటా పట్లర్ ల ను వైరా వ్యవసాయ కార్యాలయం నందు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ ఓ మంజుఖాన్ సర్పంచ్ నూతి వెంకటేశ్వరరావు వైరా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య మాజీ ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ కోడూరి సత్యనారాయణ వాసంశెట్టి ప్రసాద్ మర్రి రామారావు ఏ ఈ ఓ రాజేష్ పాల్గొన్నారు.

## కోరపల్లి శివాలయంపై వివాదం,

### ఎండోమెంట్స్ ఆధ్వర్యంలో పారదర్శక కమిటీ కోరుతూ దేవాదాయ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన రాకేష్...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలోని పురాతన శివాలయ నిర్వహణపై మరోసారి వివాదం చెలరేగింది. ఆలయాన్ని పూర్తిస్థాయిలో ఎండోమెంట్స్ శాఖ ఆధీనంలో కొనసాగిస్తూ, గ్రామ ప్రజల సమక్షంలో పారదర్శకంగా కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త పింగిళి రాకేష్ దేవాదాయ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గ్రామ శివాలయంలో జరుగుతున్న అక్రమాలు, నిరక్ష ్యల్లి, ధూపదీప నైవేద్యాల లోపాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ 2017 అక్టోబర్ నెలలో 26 రోజులపాటు నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు. ఆ దీక్షకు గ్రామస్థులు, భక్తులు, సామాజిక సంస్థలు పెద్దఎత్తున మద్దతు తెలిపినట్లు గుర్తుచేశారు. తన దీక్ష ఫలితంగా ప్రభుత్వం స్పందించి, సంబంధిత అధికారులతో చర్చలు జరిపి 01062022న దేవాదాయ శాఖ (ఎండోమెంట్స్) ఆధీనంలోకి శివాలయాన్ని తీసుకున్నట్లు వివరించారు. అప్పటి నుండి ఆలయానికి సంబంధించిన ధూపదీప నైవేద్యాలు క్రమబద్ధంగా నిర్వహించబడుతున్నాయని, అర్చకులకు ప్రభుత్వం ద్వారా జీతాలు కూడా అందుతున్నాయని తెలిపారు. అలాగే ఆలయానికి సంబంధించిన మాన్యం భూములు (సర్వే నంబర్లు 32, 19, 33, 37)పై ప్రభుత్వ పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అయితే ప్రస్తుతం పరిస్థితులు మళ్లీ పాత స్థితికి చేరుకుంటున్నాయనే ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ కందికట్ల మధు , పాలకవర్గం 27032026 న గ్రామ ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, ఎండోమెంట్స్ నిబంధనలు పాటించకుండా తమకు అనుకూలంగా ఉన్న వ్యక్తులతో ఆలయ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆరోపించారు. ఆ కమిటీలో గ్రామపంచాయితీ సభ్యులు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ముఖ్య పదవుల్లో ఉండటం వల్ల ఆలయ నిర్వహణలో రాజకీయ జోక్యం పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఇంకా ఇటీవల శ్రీరామనవమి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన శ్రీరామ కళ్యాణోత్సవంలో దేవాదాయ శాఖకు చెందిన అర్చకులను పక్కనపెట్టి, ఇతరులను తీసుకువచ్చి కార్యక్రమం నిర్వహించడం కూడా నిబంధనలకు విరుద్ధమని ఆయన విమర్శించారు. ఇది భక్తుల మనోభావాలను దెబ్బతీసే చర్యగా అభివర్ణించారు. అలాగే ఆలయానికి సంబంధించిన ఆదాయం, ఖర్చుల విషయంలో పారదర్శకత లేకపోవడం, మాన్యం భూముల వినియోగంపై సరైన సమాచారం ప్రజలకు ఇవ్వకపోవడం వంటి అంశాలపై రాకేష్ ప్రశ్నించారు. ఆలయ అభివృద్ధి పేరుతో కొందరు వ్యక్తులు స్వార్థ ప్రయోజనాలకు పాల్పడుతున్నారనే అనుమానం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వెంటనే ఎండోమెంట్స్ శాఖ అధికారులు జోక్యం చేసుకుని ప్రస్తుత కమిటీని రద్దు చేసి, గ్రామ ప్రజల సమక్షంలో నిబంధనలకు అనుగుణంగా కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆలయానికి సంబంధించిన అన్ని వ్యవహారాలు దేవాదాయ శాఖ పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. అలాగే గ్రామ సర్పంచ్ పాలకవర్గం తీసుకున్న నిర్ణయాలపై విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇదిలా ఉండగా గ్రామంలోని పలువురు భక్తులు కూడా ఆలయ నిర్వహణలో పారదర్శకత అవసరమని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా ఉండాల్సిందిపోయి వివాదాలకు కేంద్రంగా మారడం దురదృష్టకరమనిఅన్నారు. ఆలయ పవిత్రతను కాపాడుతూ, రాజకీయ జోక్యాన్ని దూరం చేసి, భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.




TELANGANA FISHERMAN CONGRESS

## జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో భూమి సుపోషణ సంరక్షణ వేడుకలు..

*.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట పట్టణంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం గ్రామ నవ నిర్మాణ సంస్థ సంస్థాపకులు పరిపాటి జనార్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా దేశ వ్యాప్త జన అభియాన్ లో భాగంగా భూమి సుపోషణ సంరక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామ నవ నిర్మాణ సంస్థ సంస్థాపకులు పరిపాటి జనార్ధన్ రెడ్డి మాజీ శాసన సభ సభ్యులుగా ఎనలేని కృషినీ కుష్టు వ్యాధి గ్రస్తులకు వారి సేవా అందించారని స్మరించుకోవడం జరిగింది. అలాగే కృషి విజ్ఞాన కేంద్రం స్థాపించి వ్యవసాయ అనుబంధ రంగంలో రైతులకు ఎన్నో సాంకేతిక విషయాలపై అవగాహన కలిగేలా పాటు పడ్డారని తెలిపారు. అదే విధంగా భూసుపోషణ సంరక్షణ దేశ వ్యాప్త జన అభియాన్ లో భాగంగా కేవికే లో గోమాత భూమాత భారత మాత నినాదంతో భూమి పూజ గోవు పూజ నిర్వహించుకొని ప్రస్తుతం రసాయన ఎరువుల వాడకం వల్ల నేల సారం దెబ్బతింటుందని రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా నేలను ప్రకృతిని పరిరక్షి ంచుకోవాలని తెలపడం జరిగింది. చివరగా ప్రకృతి నేల పరిరక్షణలో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధి. కారి భాగ్యలక్ష్మి కేవికే ప్రధాన కార్యదర్శి పరిపాటి విజయ్ గోపాల్ రెడ్డి, కేవికే సీనియర్ సైంటిస్టు హెడ్ డా ఎన్ వెంకటేశ్వర్ రావు, కేవికే శాస్త్రవేత్తలు సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ విద్యార్థిని విద్యార్థులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## జీరో టిలేజ్ మొక్కజొన్న సాగుపై శిక్షణ...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గల మడిపల్లి రైతు వేదికలో వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్, అఖిల భారత మొక్కజొన్న పరిశోధన కేంద్రం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు సంయుక్తంగా షెడ్యూల్ కులాల ఉపప్రణాళికలో భాగంగా సోమవారం జీరో టిల్లేజ్ మొక్కజొన్న సాగులో మెళకువలు, వ్యవసాయ ఉత్పాదకాల పంపిణి క్షేత్ర ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.రాంప్రసాద్ మాట్లాడుతూ జీరో టిల్లేజ్ మొక్కజొన్న సాగు విధానాన్ని మొక్కజొన్నలో సస్యరక్షణ పద్ధతుల గురించి రైతులకు తెలియచేశారు. అలాగే జిల్లా వ్యవసాయ అధికారి జె. భాగ్యలక్ష్మి ్మ వ్యవసాయ పరిశోధన స్థానం వారు రైతులకు అందిస్తున్న సేవలను అభినందిస్తూ మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు సాధించాలని కోరారు. పురుగు మందులు మితంగా వాడాలని సూచించారు. కెవికె శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంట వ్యర్థాలు కాల్చి వేయకూడదని మొక్క జొన్న లో వస్తున్న కొత్తకొత్త చీడ పీడల యొక్క సమగ్ర సస్యరక్షణ గురించి వివరించారు. అనంతరం సహాయ సహా సంచాలకులు సునీత మాట్లాడుతూ పంటల వైవిధ్యకరణ గురించి తెలియజేస్తూ పంట మార్పిడి యొక్క ఆవశ్యకత వివరించారు. వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ ఉషారాణి, డాక్టర్ ఉమారాణి యాసంగి మొక్కజొన్న రకాలు, విత్తనోత్పత్తి మొక్కజొన్నలో విలువ ఆధారిత ఉత్పత్తుల పైన అవగాహన కల్పించారు. ఈ నేపథ్యంలో 50 మంది షెడ్యూల్ కులాల రైతులకు, ఒక ఎకరాకు సరిపడా పురుగుమందులు కోరజెన్, కలుపు మందులు అట్రాజిన్, కాలరీస్ ఎక్స్ట్రా జింక్ ఈటిడిఎ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాకమల్ల తిరుమల వెంకటేష్, వ్యవసాయ పరిశోధన స్థాన ఏవో పద్మ, మడిపపల్లి వ్యవసాయ విస్తరణ అధికారులు రాంప్రసాద్, సంపత్ కరీంనగర్ 108 అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం శ్రావేత్తల బృందం మక్కజొన్న క్షేత్రలను సందర్శించారు.



## ఆంజనేయ స్వామి ఆశీస్సులతో జమ్మికుంట ప్రజలు సుభిక్షంగా ఉండాలి.....

### ఘనంగా ఆంజనేయ స్వామి కా ఆ భక్తుల శోభాయాత్ర.....

### మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*



ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)స్వామివారిని వేడుకున్నారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కుల గూడెం గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఉన్న ఉత్సవమూర్తులచే 21 రోజులు మాల ధారణ చేసిన హనుమాన్ స్వాముల ఆధ్వర్యంలోమోత్కులగూడెం చౌరస్తా నుండి భూలక్షి ్మ మహాలక్షి ్మ విగ్రహాల వరకు శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంతో మోత్కుల గూడెం గ్రామం మొత్తం భక్తి పారవశ్యంలో మునిగి ఆ స్వామి ఆశీస్సులు పొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కౌన్సిలర్లు మాజీ ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జమ్మికుంట పట్టణ ప్రజలు, గ్రామంలో ఉన్న ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు విద్య వైద్య వ్యాపార రాజకీయ రంగాలలో ఇంకా ఉన్నతమైన స్థానాలలో ఉండి పట్టణం అభివృద్ధి పథంలో నడిపేందుకు ఆ భగవంతున్ని కృప గ్రామ ప్రజలందరిపై ఉండాలని వేడుకు న్నారు. ఈ కార్యక్రమంలో కాన్సిలర్లు పోనగంటి రాము, కొలు గూరి సురేష్, పొనగంటి విష్ణు, తుర్పాటి శంకర్ పొనగంటి సంపత్, సతీష్, శ్రీ ఆంజనేయ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులు పశువ్యాధుల నిరోధక టీకాలను వినియోగించుకోవాలి.....

### కోరపల్లి సర్పంచ్ కందికట్ల మధుసూదన్...

*జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;*

పాడి రైతులు పశు వ్యాధుల నిరోధక టీకాలను వినియోగించుకోవాలని



కోరు పెల్లి గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్ అన్నారు. జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో జాతీయ పశు వ్యాధుల నివారణలో భాగంగా సోమవారం ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం కోరపల్లి గ్రామ సర్పంచ్ కందికట్ల మధుసూదన్, ఉప సర్పంచ్ బక్కతట్ల రాజు, వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి రాజ్ కుమార్ కోరపల్లి పశువైద్యాధికారి రాజు, పశు వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని పాడి రైతులు ఆవులు ఎద్దులు గేదెలు ఉన్న రైతులు వినియోగించుకోవాలని తద్వారా పాలిచ్చేటువంటి పశువులయితే పాల ఉత్పత్తి పెరుగుతుందని తెలిపారు. వ్యాధి సోకిన పశువుల పాలు త్రాగిన దూడలు మరణించే అవకాశం ఉంటుంది కనుక తప్పనిసరి టీకాలను ఇప్పించాలని తెలిపారు.

## ఉపాధి హామీ బిల్లులు వెంటనే చెల్లించాలి

### : నారీ ఐలయ్య డిమాండ్



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 30** నార్కట్‌పల్లి మండలంలోని లింగోటం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య, కార్మికుల సమస్యలను తెలుసుకుని ప్రభుత్వాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రెండు నెలలుగా ఉపాధి హామీ కూలీలకు వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమని, వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీ చట్టప్రకారం పనిచేసిన కూలీలకు వారానికి ఒకసారి చెల్లింపులు జరగాల్సి ఉన్నప్పటికీ, మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సకాలంలో బిల్లులు రావడం లేదని ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌లో అవసరమైన స్థాయిలో నిధులు కేటాయించకపోవడం వల్లే వేతనాలు పెండింగ్‌లో పడుతున్నాయని, దీని కారణంగా వ్యవసాయ కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పని చేసే చోట ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా ఫోటోలు తీయాల్సిన విధానం వల్ల నెట్ సమస్యల కారణంగా హాజరు నమోదు కాకపోవడం జరుగుతుందని, దీని వల్ల కూలీలు నష్టపోతున్నారని చెప్పారు. వెంటనే ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు ఇవ్వాలనే విధానాన్ని వ్యతిరేకిస్తూ, పేద రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపవద్దని అన్నారు. గతంలో ఉన్న విధంగా కేంద్రమే పూర్తి నిధులు ఇవ్వాలని కోరారు. పనిచేసే ప్రదేశాల్లో నీడ, తాగునీరు, మెడికల్ కిట్ వంటి కనీస సౌకర్యాలు కల్పించడం లేదని, వెంటనే ఇవి అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే విధంగా తీసుకొచ్చిన కొత్త బిల్లులను రద్దు చేయాలని, ఇందుకు కార్మికులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెరుకు పెద్దులు, మండల కార్యదర్శి దండు నాగరాజు, గ్రామ అధ్యక్షురాలు మంగ దొడ్ల పద్మమ్మ, ఉపాధ్యక్షురాలు కుంభగోని అండమ్మ, కార్యదర్శి డెంకెల పద్మ, సహాయ కార్యదర్శి సత్తయ్య, కోశాధికారి మేడబోయిన లింగయ్యతో పాటు గ్రామ నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వికసిత భారత్ యువ పార్లమెంట్ -2026లో రామావత్ మధు ప్రతిభ



**నార్కట్ పల్లి ప్రభాతవార్త మార్చి 30** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగానికి చెందిన ఎం.ఏ తెలుగు ద్వితీయ సంవత్సరం విద్యార్థి రామావత్ మధు, వికసిత భారత్ యువ పార్లమెంట్ -2026 రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ప్రతిభ కనబరిచి విశ్వవిద్యాలయానికి గర్వ కారణంగా నిలిచారు. కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న"మై భారత్" వేదికపై ఈ జాతీయ స్థాయి యువ నాయకత్వ కార్యక్రమం జరుగుతోంది. నాగార్జున డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన మధు, రాష్ట్ర స్థాయికి అర్హత సాధించి పార్లమెంటరీ చర్చల్లో విజయవంతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అంశంగా "యూనియన్ బడ్జెట్ 2026: వికసిత భారత్ 2047 దిశగా భారత యువత పథాన్ని బలోపేతం చేయడం"పై చర్చ జరిగింది. యువత అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, స్టార్టప్‌ల ప్రోత్సాహం, నైపుణ్యాభివృద్ధి, విద్యా బడ్జెట్, ఆవిష్కరణలకు కేటాయింపులు వంటి కీలక అంశాలపై విస్తృతంగా చర్చలు సాగాయి. మార్చి 28, 29 తేదీలలో హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లోని డాక్టర్ ఎం.సి.ఆర్ హెచ్‌ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణలో ఈ రాష్ట్ర స్థాయి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డా. మారాం వెంకటరమణారెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆనంద్, అధ్యాపకులు మరియు విద్యార్థులు మధును అభినందించారు. భవిష్యత్తులో ఇలానే ముందుకు సాగుతూ విశ్వవిద్యాలయానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## అక్రమ రోడ్డు నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

**చిట్యాల రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 201లోని సుమారు 102 ఎకరాల శ్రీతిరుమలనాథ స్వామి దేవాలయ, ప్రభుత్వ భూముల్లో అక్రమంగా తారు రోడ్డు నిర్మాణం చేపడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు నల్గొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఈ భూములు అన్యాక్రాంతమవుతోందని గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ, దేవాదాయ శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినట్లు పేర్కొన్నారు. గత నవంబరులో నల్గొండ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ద్వారా పూర్తి స్థాయి సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించినప్పటికీ, కంచె ఏర్పాటు విషయంలో నిర్లక్ష్యం వహించారని తెలిపారు. గత వారం రోజులుగా భారీ యంత్రాలతో గుట్టలను చదును చేస్తూ, రైతులు ఉపయోగించే మార్గాన్ని సుమారు 100 అడుగుల వెడల్పుతో విస్తరించి తారు రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని కలెక్టర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, రెండు రోజుల్లో పూర్తి నివేదిక



సమర్పించాలని ఆర్డీవోను ఆదేశించడంతో పాటు, అక్రమంగా పనిచేస్తున్న యంత్రాలు మరియు వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు వారు పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో ఏర్పుల దామోదర్, వార్డు సభ్యులు ఆవుల రాము యాదవ్, జిల్లా ప్రశాంత్, మర్రి హరీష్ రెడ్డి, మాచర్ల యాదగిరి తదితరులు ఉన్నారు.

## ఘనంగా ధర్మభిక్షం, సుంకరి లింగయ్య వర్ధంతి వేడుకలు

### వృద్ధులకు అన్నదానంతో పాటు బట్టలు, దుప్పట్లు పంచిన సుంకరి



**చిట్యాల రూరల్, మార్చి 30, ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, గీత పనివారల సంఘం వ్యవస్థాపకుడు, మాజీ ఎంపీ ధర్మభిక్షం వర్ధంతిని హైదరాబాద్‌లోని హయత్‌నగర్ లోని దయ వృద్ధాశ్రమంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ధర్మభిక్షం గౌడ్ చిత్రపటానికి సుంకరి ఫౌండేషన్ చైర్మన్ సుంకరి మల్లేశ్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర గీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ తో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లు సొసైటీలు ఏర్పాటు చేసి గీత కార్మికులకు టీఎఫ్‌టీ లైసెన్సులు, వృద్ధులకు పెన్షన్, మన పెంపకానికి



భూముల కోసం పోరాడిన మహనీయుడని, గీత వృత్తిదారుల కోసం తెలంగాణ గీత పని వారాల సంఘం స్థాపించిన నాయకుడు అని కొనియాడారు. తుది శ్వాస ఉన్నంత వరకు గీత కార్మిక కుటుంబాల సంక్షేమం కోసమే పోరాడిన మహానాయకుడు ధర్మపురిషం వారి ఆశయ సాధనకోసం కల్లుగీత కార్మికులు అందరూ కృషి చేయాలని కోరారు. ఆయన చూపిన పోరాట బాటలోని నడవాలని పిలుపునిచ్చారు. నిజాం సర్కారుకు వ్యతిరేకంగా ప్రజల మద్దతుతో పోరాడి హక్కుల సాధనకు చేసిన పోరాట పటిమను గుర్తుచేశారు. ఆయన సేవలు ప్రజల జీవితాల్లో చిరస్మరణీయంగా నిలిచాయన్నారు. అనంతరం ఉరుమడ్ల గ్రామానికి చెందిన సుంకరి లింగయ్య గౌడ్ వర్ధంతిని ఆయన కుమారుడు సుంకరి ఫౌండేషన్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేయడంతో పాటు బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు మానస, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సంఘబంధంలో అక్రమాలపై విచారణ చేయాలని సర్పంచ్, ఏపిఎం సిసిల నిర్బంధం

**కట్టంగూర్ మార్చి 30, ప్రభాతవార్త**



మండలంలోని చెరువు అనరం గ్రామంలోని సంఘ బంధంలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సంఘ బంధం సభ్యులు మండల ఏపిఎం రాములు సర్పంచ్ చిలుముల సైదులు వెలుగు సిసి ప్రసాద్ లను సోమవారం సాయంత్రం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్బంధించారు. ఈ సందర్భంగా సంఘబంధం 2 అధ్యక్షురాలు గద్దపాటి రేణుక మాట్లాడుతూ తాను అధ్యక్షురాలు అయి ఏడాది గడుస్తున్న తమ సంఘం వివికే చేగోని నాగమణి సంఘం యొక్క లెక్కలు చూపించకుండా దాటవేస్తుందని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణలో, సంఘం యొక్క డిపాజిట్లలో అవకతవకలకు పాల్పడిందని



ఆరోపించారు ఇదే విషయంపై కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించిన పై అధికారులు మొక్కుబడిగా వచ్చి విచారణ చేస్తున్నామని చెప్పి వాయిదాలు వేస్తున్నారన్నారు. గతంలో మూడు వాయిదాలు వేశారని రికార్డులు తేకపోవడంతో ఈరోజు వాయిదా వేసినట్లు ఆమె తెలిపారు. అధికారులు ఉదయం విచారణకు వస్తామని చెప్పి సాయంత్రం వరకు రాకపోవడంతో ఆగ్రహించిన మహిళలు విచారణకు వచ్చిన ఏపిఎం, సీసీల తో పాటు సర్పంచును గ్రామపంచాయతీలో మూడు గంటల పాటు నిర్బంధించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మహిళా సంఘాల సభ్యులకు సర్దిచెప్పి వారిని విడిపించారు. వారం రోజుల్లో విచారణ చేసి నివేదిక పై అధికారులకు ఇస్తామని హామీ ఇచ్చారు.

## నేడు మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల మున్సిపల్ ప్రత్యేక బడ్జెట్ సమావేశం ఈనెల 31న నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యా లయంలో ఉదయం 11 గంటలకు మధ్యాహ్నం 1 గంటల వరకు సమావేశం నిర్వహించడం జరుగుతుంది తెలిపారు.